
శనివారం 25 నవంబర్ 2023

https://www.telugudesam.org



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

దోచుకుని దాచుకోవడం తప్ప ఆదుకోవడం చేతకాని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మహిళా సాధికారత, మహిళ రక్షణ గురించి మాట్లాడే అర్హత లేదు. మహిళా సాధికారతకు అసలైన రూపం తెలుగుదేశం పార్టీనే. రాష్ట్ర జనాభాలో సగమున్న మహిళల సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసి, అసమర్థ చర్యలతో రాష్ట్రాన్ని అత్యాచారాంధ్రప్రదేశ్‌గా మార్చేసిన జగన్మోహన్‌రెడ్డి విధానాలపై పోరాటం చేస్తాం. అధికారంలోకి వచ్చాక మహిళలను అన్ని విధాలా ఆదుకుంటాం. – నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**దూళిపాళ్ల నరేంద్రకు ముందస్తు బెయిల్ మంజూరు**
2

**రుషికొండలో చేసిన ఖర్చుతో మరో ఫిషింగ్ హార్బర్ కట్టొచ్చు : పవన్**
4

**పింఛన్లు ఆపేస్తే... రోడ్లు వేయొచ్చు:**
వైకాపా ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు
3

# జగన్‌రెడ్డికి దెబ్బ మీద దెబ్బ



## బెయిల్ రద్దుపై సుప్రీంకోర్టు నోటీసులు ● జగన్‌తోపాటూ సీబీఐకీ నోటీసులు

### కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలన్న పిటీషన్‌పైనా విచారణ

ఢిల్లీ: ఏపీ సిఎం జగన్‌రెడ్డి పాపం పండిందా అన్నట్లుగా కోర్టుల్లో దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. రెండు రోజుల క్రితం జగన్‌రెడ్డి పాలనలో జరిగిన ఆర్థిక అవకతకవలపై నమోదైన పిటీషన్‌లో జగన్‌రెడ్డితోపాటు 41 మందికి నోటీసులు రాగా... తాజాగా బెయిల్ రద్దుపై సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. వేరే రాష్ట్రానికి జగన్ కేసును బదిలీ చేయాలన్న కేసుతో పాటు బెయిల్‌రద్దు పిటిషన్‌నూ విచారించాలని సుప్రీం ధర్మాసనం సూచించింది. అక్రమాస్తుల కేసులో జగన్ బెయిల్ రద్దు చేయాలని సుప్రీంలో ఎంపీ రఘురామ కృష్ణరాజు పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. గత పదేళ్లుగా జగన్ బెయిల్‌పై ఉన్నారని, అధికారంలోకి వచ్చాక సాక్ష్యాలు చెరిపేస్తున్నారని వెంటనే బెయిల్ రద్దు చేయాలని పిటిషన్‌లో రఘురామ కోరారు. దీనిపై జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ పంకజ్ మిట్టల్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ నిర్వహించింది. సాక్ష్యాలు చెరిపేస్తున్నారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా? అని ధర్మాసనం ప్రశ్నించింది. కేసు పూర్వాపరాలు, జరిగిన ఘటనలపై వివరాలు లిఖితపూర్వకంగా కోర్టుకు రఘురామ తరుపు న్యాయవాది బాలాజీ శ్రీనివాసన్ అందించారు. జగన్‌కు బెయిల్ మంజూరు చేసిన తర్వాత... దర్యాప్తు సంస్థలు ఉన్నత న్యాయస్థానంలో సవాలు చేయలేదని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇదే వ్యవహారంలో.. కేసు ట్రయల్‌ను హైదరాబాద్ నుంచి ఢిల్లీకి బదిలీ చేయాలని తాము దాఖలు చేసిన పిటిషన్ పెండింగ్ ఉందని,దానిలో ఇప్పటికే నోటీసులు ఇచ్చినట్లు కోర్టుకు న్యాయవాది బాలాజీ శ్రీనివాసన్ తెలిపారు. సీబీఐ కేసుల విచారణ తరువాతే ఈడీ కేసుల విచారణ చేయాలంటూ

- మిగతా 2లో..

#### మూడు నెలల ముచ్చట కోసం

## ప్రజా ధనం దుర్వినియోగం


అమరావతి, చైతన్యరథం: విశాఖకు ప్రభుత్వ కార్యాలయాల తరలించాలన్న జగన్‌రెడ్డి ప్రభుత్వ నిర్ణయంపై టీడీపీ జాతీ య ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మూడు నెలల ముచ్చట కోసం వేల కోట్లు తగలేస్తున్న జగన్‌రెడ్డిని సైకో అనే అనాలంటూ నారా లోకేష్ 'ఎక్స్' వేదికగా శుక్రవారం ట్వీట్ వేశారు. ఆ ట్వీట్‌లో "నిన్ను మేము సైకో అని ఊరికే అనలేదు జగన్! ప్రజారాజధాని అమరావతిలో సెక్రటేరియట్ టిడిపి ప్రభు త్వం కట్టింది. అందులో కూర్చుని ఇదేం రాజధాని అంటావు. విశాఖని రాజధాని చేస్తానంటావు. కోర్టుల ఆదేశాలున్నా వ్యవస్థల్ని బెదిరించి దొడ్డిదారిన ప్రభుత్వ కార్యాలయాల్ని తరలించేందుకు జీవోలిప్పి స్తావు. ఐటీ డెవలప్మెంట్ కోసం టిడిపి సర్కారు కట్టిన మిలీనియం టవర్స్‌ని ఖాళీ చేయిస్తావు. వేల కోట్ల ఆదాయం తెచ్చిపెట్టే కంపెనీలని పక్కరాష్ట్రాలకి తరిమేస్తావు. వేలాది మందికి ఉద్యోగాలు లేకుండా చేస్తావు. రుషికొండని ధ్వంసం చేశావు. కైలాసగిరిని నాశనం చేశావు. విశాఖని విధ్వంసం చేసి ఆ శిథిలాలపై కూర్చుని ఏం చేస్తావు సైకో జగన్! ఇంతా చేస్తే..నీ పాలన ఎక్స్పైరీ డేట్ 3 నెలలు. మూడు నెలల నీ ముచ్చట ప్రజల సొమ్ము వేలకోట్లు తగలేస్తున్నావంటే నిన్ను సైకో అనే అనాలి" అని లోకేష్ అన్నారు.

### జగన్‌రెడ్డిపై నారా లోకేష్ ధ్వజం



## చంద్రబాబుకు ఏపీ హైకోర్టులో స్వల్ప ఊరట

### ఇసుక, ఐఆర్‌ఆర్ కేసుల్లో తొందరపాటు చర్యలు వద్దని ఆదేశం



అమరావతి: టీడీపీ అధినేత చంద్ర బాబుకు ఏపీ హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఐఆర్‌ఆర్, ఇసుక కేసుల్లో తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు చంద్రబాబు విషయంలో ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ధర్మాసనం ఆదేశించింది. సీఐడీ తరపున అడ్వకేట్ జనరల్ వాదనల కోసం ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసును ఈనెల 29న, ఇసుక కేసును ఈనెల 30కి హైకోర్టు వాయిదా వేసింది.

- మిగతా 2లో..

## జగన్‌రెడ్డి జైలు కెళ్లడం ఖాయం

### జగన్ దుస్థితిని ఎత్తిచూపిన అచ్చెన్నాయుడు, ఎంఏ షరీఫ్, పర్సా రత్నం



అమరావతి, చైతన్యరథం: అనకొండ జగన్ రెడ్డి అవినీతి బాగోతం బహిర్గత మౌతోందం టూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తా రు. ఈమేరకు శుక్రవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఆ ప్రకటనలో "తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్ష కోట్లు వెనకేసుకున్న జగన్‌రెడ్డి అధి కారంలోకి వచ్చాక మరో రూ.2 లక్షల కోట్లు ప్రజాధనాన్ని కొల్లగొట్టాడు.

- మిగతా 3లో..

### చంద్రబాబును ఇబ్బందిపెట్టే అధికారులకు

## అవార్డులు.. రివార్డులు

- లేనివారికి బెదిరింపులు
- 'టార్గెట్ చంద్రబాబు' లక్ష్యంతో పనిచేస్తున్న జగన్‌రెడ్డి
- వర్లరామయ్య

4

## కీలకమైన జనగణనపై చిత్తశుద్ధి ఏది జగన్‌రెడ్డీ?

పదే పదే వాయిదాలు వేయడం ఎవరి ప్రయోజనాల కోసం?

ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

5

# దూళిపాళ్ల నరేంద్రకు ముందస్తు బెయిల్ మంజూరు

అమరావతి, చైతన్యరథం: హత్యాయత్నం కేసులో గుంటూరు జిల్లా పొన్నూరు మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర సహా ఇతరులకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఏలూరు జిల్లా లింగపాలెం మండలం రంగాపురానికి చెందిన కొందరు రైతులు అక్కడ సంగం డెయిరీ ఆధ్వర్యంలోని పాల కేంద్రానికి పాలు సరఫరా చేశారు. దాని బకాయిలు అడిగేందుకు వారు ఇటీవల చేబ్రోలు మండలం వడ్లమూడిలోని డెయిరీ వద్దకు రాగా ఘర్షణ జరిగిందని, బాధితుల్లో ఒకరైన రాము ఫిర్యాదు మేరకు 15మందిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని చేబ్రోలు సీఐ తెలిపారు. ఈ కేసులో 14వ నిందితుడిగా ధూళిపాళ్ల నరేంద్రకుమార్, 15వ నిందితుడిగా జానకిరామయ్య పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. విచారణ చేపట్టిన హైకోర్టు ధూళిపాళ్ల నరేంద్ర సహా ఇతరులకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

**సంగం డెయిరీ వద్ద పోలీసుల మోహరింపు... అడ్డుకున్న సిబ్బంది, కార్యకర్తలు**

వడ్లమూడిలోని సంగం డెయిరీ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్రపై హత్యయత్నం కేసులో అరెస్టుకు పోలీసులు యత్నించారు. అక్రమకేసులో ధూళిపాళ్లపై హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం విచారణ ఉండడంతో ముందుగానే చర్యలకు ప్రభుత్వం యత్నించింది. ఆ ప్రాంతంలో పోలీసులు ఆంక్షలు అమలు చేశారు. డెయిరీ లోపలకు వెళ్లేందుకు పోలీసులు యత్నించగా.. అనుమతి లేకుండా వెళ్లనీయబోమంటూ డెయిరీ సిబ్బంది పోలీసులను అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత నెల కొంది. ఈనెల 15న ఏలూరు జిల్లాకు చెం దిన రామ్మోహన్ అనే వ్యక్తి తనపై సంగం డెయిరీ సిబ్బంది దాడి చేశారం టూ చేబ్రోలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు 14 మందిపై హత్యాయత్నం కేసు నమో దు చేశారు. అందులో సంగం డెయిరీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పేరు చేర్చ డంతో రాజకీయ వివాదానికి దారితీసింది. అయితే పోలీసు లు తనపై తప్పుడు కేసు నమోదు చేశారంటూ ధూళి పాళ్ల ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ కోసం పిల్ దాఖలు చేశారు.






## జగన్ సైకోయిజానికి పరాకాష్ట: నారా లోకేష్



మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకు బెయిల్ రానున్న తరుణంలో ఆయన్ను అక్రమ అరెస్ట్‌కు ప్రయత్నించడం జగన్ సైకోయిజానికి పరాకాష్ట అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో "సంగం డెయిరీని కబ్జా చేయాలని చూశారు, సాధ్యం కాలేదు. సర్కారు కబ్జాలకు అడ్డుపడిన టిడిపి నేత ధూళిపాళ్ల నరేంద్రపై కక్ష కట్టాడు సైకో జగన్. తనపై తప్పుడు హత్యాయత్నం కేసు జగన్ నమోదు చేయించగా, హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు నరేంద్ర. బెయిల్ వచ్చేలోపే అక్రమ అరెస్టుకి యత్నించడం జగన్ సైకోయిజానికి పరాకాష్ట. నరేంద్రపై వైసీపీ పెడుతున్న తప్పుడు కేసులు, నిర్బంధాలు, దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాను" అని నారా లోకేష్ పేర్కొన్నారు.

## చంద్రబాబుకు ఏపీ హైకోర్టులో స్వల్ప ఊరట

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడిపై నమోదైన ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పు కేసు, ఇసుక కేసుకు సంబంధించి ముందస్తు బెయిల్ కావాలంటూ బాబు తరపు న్యాయవాదులు గురువారం సాయంత్రం వరకు వాదనలు వినిపించారు. ఈరోజు శుక్రవారం ఐఆర్ఆర్, ఇసుక కేసులో అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించాల్సి ఉంది. అయితే అడ్వకేట్ జనరల్ వేరే కోర్టులో ఉన్నారని సీఐడీ తరపున అడిషనల్ పీపీ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో అడ్వకేట్ జనరల్ వాదనల కోసం ఐఆర్ఆర్ కేసును ఈనెల 29న, ఇసుక కేసును ఈనెల 30కి వాయిదా వేసింది. ఈ రెండు కేసుల్లో కూడా తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు మద్యం కేసులో ఇప్పటికే చంద్రబాబు, ప్రభుత్వం వాదనలు పూర్తి అయ్యాయి. సోమవారం కోర్టు సమయం ముగిసే లోపు రిటర్న్ ఆర్గ్యుమెంట్స్ కోర్టుకు సమర్పించాల్సి ఉంటుంది. ఈ కేసుకు సంబంధించి కూడా వెంటనే తీర్పు వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## అనంతపురంలో సైబర్ కుంభకోణం.. రూ.35 కోట్లకు టోకరా

అనంతపురం: భారీ సైబర్ మోసాన్ని అనంతపురం పోలీసులు ఛేదించారు. ఆన్‌లైన్ ఉద్యోగాల పేరిట యువతకు సైబర్ నేరగాళ్లు రూ.35 కోట్లకు టోకరా వేశారు. ఈ కేసుకు సంబంధించి ఓ నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. రూ.2లక్షలు కోల్పోయిన ఓ మహిళ ఫిర్యాదుతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. గార్లదిన్నె పోలీసుస్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు చేసింది. వర్క్ ఫ్రమ్ హోమ్ పేరుతో లింక్ పంపి సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. కొంతకాలం బాధితుల ఖాతాలకు రూ.30 బదిలీ చేసి వారిని మోసగాళ్లు నమ్మించారు. ఎక్కువ పనిచేస్తే లక్షల్లో ఇస్తామని యువతకు గాలం వేశారు. అయితే... ముందుగా 10శాతం డిపాజిట్ చేయాలని నిందితులు ఒత్తిడి తీసుకువచ్చారు. దీంతో పలువురు... వారు చెప్పిన మొత్తాన్ని పంపించారు. ఆ తర్వాత తాము మోసపోయామని బాధితులు తెలుసుకున్నారు. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు... సైబర్ నేరగాళ్లు మొత్తం రూ.35 కోట్లు వసూలు చేశారని గుర్తించారు. నెల్లూరు కేంద్రంగా మోసగాళ్లు యువతను మోసగిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 11షెల్ కంపెనీలు ఏర్పాటు చేసి...118బ్యాంకు ఖాతాలకు సొమ్ము బదిలీ చేసినట్లు గుర్తించారు. ఆ బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నెల్లూరులోని ఓ బ్యాంక్ ఖాతాలో రూ.14 లక్షలు సీజ్ చేసి నిందితుడు సమద్‌ను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ప్రధాన నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

## స్వయం ప్రకటిత చక్రవర్తిలా జగన్‌రెడ్డి నియంత పోకడలు

- హైకోర్టు తీర్పుల్ని ధిక్కరిస్తూ ప్రభుత్వ కార్యాలయాల తరలింపు
- రూ.433 కోట్ల ప్రజల డబ్బుతో భారతీరెడ్డికి పుట్టిన రోజు కానుకా?
- కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి, చైతన్యరథం: దొడ్డిదారిన ప్రభుత్వ కార్యాలయాలను విశాఖకు తరలించాలన్న జగన్ రెడ్డి ప్రభుత్వ నిర్ణయంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఆ ప్రకటనలో "ఇక్కడే ఇల్లు కట్టుకున్నా, అమరావతినే రాజధానిగా కొనసాగిస్తానని చెప్పి జగన్‌రెడ్డి గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజల్ని నమ్మించి మోసం చేశారు. ఉత్తరాంధ్రకు మకాం మారుస్తున్నా.. ఉత్తరాంధ్ర ప్రజల జీవితాలు మార్చేస్తా అంటూ మరోమోసానికి సిద్ధమయ్యాడు. హైకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ తన నియంతృత్వ పోకడలను చాటుకుంటున్నాడు. గత ప్రభుత్వ హయాంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన మిలీనియం టవర్స్ బలవంతంగా ఖాళీ చేయించడం జగన్‌రెడ్డి పెత్తందారీ విధానాలకు నిదర్శనం. ఇక్కడి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు నాశనం చేసి ఇక్కడకు సీఎం వచ్చి ఏం సాధిస్తారు.? దాదాపు 40వేల కోట్ల విలువైన 70వేల ఎకరాల భూముల్ని ఉత్తరాంధ్రలో కబ్జా చేశారు.విశాఖలోని ప్రభుత్వ భూముల్ని తాకట్టు పెట్టి రూ.25వేల కోట్ల అప్పులు తెచ్చుకున్నారు. ఐటీ కంపెనీలను తరిమేశారు. లులూ, అదానీ డేటా సెంటర్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, కాండ్యుయెంట్ లాంటి ప్రఖ్యాత కంపెనీలు పెట్టుబడులు దూరం చేశారు. ఏం ఉద్దరిద్దామని విశాఖకు మకాం మారుస్తున్నారో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి. ఎన్నికల ముందు అమరావతే రాజధాని అని ప్రకటించి, అధికారంలోకి వచ్చాక భూములిచ్చిన రైతుల ఉసురుతీశారు. దాడులు చేసి,కేసులు పెట్టి, అరాచకం సృష్టించారు. ఇప్పుడు ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడానికే విశాఖకు మకాం మార్చానని చెప్పడం హాస్యాస్పదం. జగన్‌రెడ్డి ఎన్ని మాయ మాటలు చెప్పినా, ఎన్ని కబుర్లు చెప్పినా నమ్మేందుకు ఉత్తరాంధ్ర ప్రజలు సిద్ధంగా లేరని గుర్తుంచుకోవాలి" అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



# జగన్‌రెడ్డికి దెబ్బ మీద దెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు ఇచ్చిన తీర్పును ఈడీ కూడా ఇటీవల సుప్రీంకోర్టులో సవాలు చేసిన అంశాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. ఈడీ దాఖలు చేసిన పిటిషన్ కూడా జస్టిస్ అభయ్ ఓకా ధర్మాసనం ముందే పెండింగ్‌లో ఉందని కూడా బాలాజీ శ్రీనివాసన్ ప్రస్తావించారు. ఇప్పుడే బెయిల్ రద్దు చేయాలా? అని ప్రశ్నించింది. నోటీసులు ఇచ్చి తదుపరి ప్రక్రియ చేపట్టాలని రఘురామ న్యాయవాది బాలాజీ శ్రీనివాసన్ కోర్టును కోరారు. జగన్, సీబీఐ సహా ప్రతివాదులందరికీ సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. విచారణను హైదరాబాద్ నుంచి మార్చాలన్న పిటిషన్, ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌కు బెయిల్ రద్దు పిటిషన్‌ను జత చేయాలని రిజిస్ట్రీని ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే ఏడాది జనవరి తొలి వారానికి ధర్మాసనం వాయిదా వేసింది.

జగన్ బెయిల్ రద్దు చేయాలన్న రఘురామ పిటిషన్‌ను 2022 అక్టోబరు 28న తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరుగుతోందని పిటిషన్‌లో రఘురామ పేర్కొన్నారు. అక్రమాస్తుల కేసులో గత పదేళ్లుగా బెయిల్‌పై ఉన్న జగన్... ట్రయల్ కోర్టు ముందు హాజరుకాకుండా శాశ్వత మినహాయింపు పొందారని పిటిషన్‌లో రఘురామ పేర్కొన్నారు. కేసు దర్యాప్తు ప్రారంభం అయ్యి పదేళ్లయినా.. అభియోగాల నమోదు జరగకపోయినా.. దర్యాప్తు సంస్థ సంతోషంగా మౌనంగా ప్రేక్షక పాత్ర పోషిస్తోందని పిటిషన్‌లో ఆరోపించారు. ఇవే విషయాలను తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నప్పటికీ... పరిగణనలోకి తీసుకోకుండా కొట్టివేసిందని రఘురామ తెలిపారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాలను సీబీఐ ఇంత వరకూ సుప్రీంకోర్టులో సవాలు చేయలేదని రఘురామ వెల్లడించారు.

అక్రమాస్తుల కేసులో గత పదేళ్లుగా బెయిల్‌పై ఉంటూ వస్తున్నారు. జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ గతంలో తెలంగాణ హైకోర్టులో రఘురామ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ దాఖలు తరువాతే ఎంపీ రఘురామను అరెస్ట్ చేసి సీఐడీ కస్టోడియల్ టార్చర్ చేసింది. జగన్ బెయిల్ రద్దుపై సరైన విధంగా సీబీఐ స్పందించలేదు. సీబీఐ రిప్లైతో జగన్ బెయిల్ రద్దు పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. తెలంగాణ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రఘురామ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. నేర తీవ్రతను గుర్తించి జగన్మోహన్‌రెడ్డి బెయిల్ రద్దు చేయాలని సుప్రీంకోర్టును రఘురామ కోరారు. తదుపరి విచారణ జనవరి మొదటి వారానికి వాయిదా వేసింది.

## పింఛన్లు ఆపేస్తే...
# రోడ్లు వేయొచ్చు:

**వైకాపా ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు**



కదిరి, చైతన్యరథం: బోడిగుండుకు మోకాలికి ముడి మేసినట్లుంది శ్రీ సత్యసాయి జిల్లా కదిరి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి తీరు. అధ్వానంగా మారిన తమ గ్రామ రహదారిని బాగు చేయాలని తనకల్లు మండలం చిన్నరామన్న గారిపల్లి వాసులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పిన మాటలు విని గ్రామస్థులు విస్తుపోయారు. నియోజకవర్గంలో ప్రతినెల పింఛన్ల కోసం రూ.15 కోట్లు పంపిణీ చేస్తున్నామని వాటిని ఆపేస్తే రోడ్లన్నీ అద్దంలా చేయొచ్చన్నారు.

## నటి త్రిషకు మన్సూర్ అలీఖాన్ క్షమాపణ



చెన్నై: నటి త్రిషపై ఇటీవల అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన నటుడు మన్సూర్ అలీఖాన్... తాజాగా ఆమెకు క్షమాపణలు చెప్పాడు. త్రిషపై తనకుఎలాంటి చెడుద్దేశం లేదన్నాడు. తాను సరదాగా ఆ వ్యాఖ్యలు చేశానన్నాడు. ఆమె పెళ్లికి తాను మంగళసూత్రం ఇచ్చి ఆశీర్వదించాలనుకుంటున్నానని తెలిపాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. మన్సూర్ పోస్ట్‌పై త్రిష పరోక్షంగా స్పందించారు. "తప్పు చేయడం మానవ సహజం. క్షమాపణ అత్యున్నతమైనది" అని తాజాగా ఆమె ట్వీట్ చేశారు. గతంలో మన్సూర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ గతంలో తానుఎన్నో రేప్ సీన్లలో నటించానని... 'లియో'లో అవకాశం వచ్చినప్పుడు త్రిషతో కూడా అలాంటి సన్నివేశం ఉంటుందని అనుకున్నట్లు చెప్పాడు. ఆసన్నివేశం లేక పోవడంతో బాధగా అనిపించిందన్నాడు. సంబంధిత వీడియో త్రిషదృష్టికి వెళ్లగా ఆమె సోషల్‌మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటివారి వల్లే అందరికీ చెడ్డపేరు వస్తోందని పేర్కొన్నారు. 'లియో'దర్శకుడు లోకేశ్ కనగరాజ్, ప్రముఖ హీరో చిరంజీవి, నితిన్, రోజా, రాధిక గాయని చిన్మయి తదితరులు మన్సూర్ వ్యాఖ్యలను ఖండించారు. త్రిషకు తమమద్దతు ఉంటుందని తెలిపారు.మరోవైపు మన్సూర్ వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణించింది. ఈవిషయాన్ని సుమోటోగా స్వీకరించి..మన్సూర్‌పై కేసు నమోదుచేయాలని తమిళనాడు పోలీసులను ఆదేశించింది. ఈ క్రమంలోనే అతడిపై కేసునమోదు అయ్యింది. ఇదిలా ఉండగా, త్రిషకు తాను క్షమాపణలు చెప్పనని తొలుత మన్సూర్ ఓ ప్రెస్ మీట్‌లో తెలిపాడు.దీంతో అతడిపై విమర్శలువెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే అతడు వెనక్కితగ్గి తాజాగా క్షమాపణలు చెప్పాడు.

# జగన్‌రెడ్డి జైలు కెళ్లడం ఖాయం

## జగన్ దుస్థితిని ఎత్తిచూపిన అచ్చెన్నాయుడు, ఎంఏ షరీఫ్, పర్సా రత్నం

*(మొదటి పేజీ తరువాయి)*

తన అనుచరులు,తన సహ నిందితులకు లక్షల కోట్ల ప్రభుత్వ సొమ్ము దోచిపెడుతున్న విషయం ఒక్కొక్కటీ బట్టబయలవుతున్నాయి. కలుగులోంచి ఎలుకలు బయటకొచ్చినట్లు.. జగన్‌రెడ్డి అవినీతి కార్యక్రమాలు ఒక్కొక్కటీ నేడు కోర్టు ఆదేశాలతో బయటకొస్తోంది. మైకు దొరికితే చాలు నీతులు వల్లించే జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రామ కృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వాసుదేవ రెడ్డి సహా 41 మందికి కోర్టు నోటీసులివ్వడంపై ఏం సమాధానం చెబుతారు?ప్రభుత్వ ప్రకటనలన్నీ ఏక పక్షంగా జగన్‌రెడ్డికి చెందిన జగతి పబ్లికేషన్స్‌కు కట్టబెట్టారు. ప్రభుత్వ పనుల కోసం సిమెంటు సరఫరా కాంట్రాక్టుల్ని భారతి సిమెంట్స్, దాల్మియా సిమెంట్స్,పెన్నా సిమెంట్స్‌కు ఇచ్చారు. 104,108 అంబులెన్సుల నిర్వహణ బాధ్యతలు, రామాయపట్నం, కాకినాడ పోర్టుల్ని తన అవినీతి కేసుల్లోని అరబిందోకిచ్చారు. ఇలా జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి.. తీసుకున్న నిర్ణయాలన్నీ క్విడ్ ప్రోకో-2లో భాగమేనని హైకోర్టు నోటీసులతో బహిర్గతమైంది. శుభం పలికే బల్లి కుడితో పడి చచ్చినట్లు.. నోరు తెరిస్తే పచ్చి అబద్దాలు వల్లించే జగన్‌రెడ్డి ముఠా నేడు కోర్టు ఆదేశాలతో కుడితిలో పడ్డ ఎలుకలా తయారైంది. తన బినామీలకు, తన అవినీతి సహ నిందితులకు ప్రభుత్వ ఆస్తులు దారాదత్తం చేస్తూ అడ్డంగా దొరికిపోయాడు. జగన్‌రెడ్డి చేసిన పాపాలన్నీ ఇప్పటికే బట్టబయలయ్యాయి. త్వరలోనే మిగిలిన నిజాలన్నీ బయటకొచ్చి అటు నుంచి తీహార్ జైలుకు పోవడం తథ్యం" అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

**కుడితిలో పడ్డ ఎలుకలా జగన్‌రెడ్డి: ఎంఎ షరీఫ్**

జగన్మోహన్‌రెడ్డి పరిస్థితి కుడితిలో పడిన ఎలుకలా తయారైందని... ఒక వైపు ప్రజల ఛీత్కారాలు... మరోవైపు వెంటాడుతున్న తన అవినీతి కేసులతో ముఖ్యమంత్రి స్థానంలో ఉండీ, భయభయంగా నిద్రలేని రాత్రుళ్లతో నరకయాతన అనుభవిస్తున్నాడని.. ఆ కేసులకు సంబంధించి తాజాగా వచ్చిన కోర్టు నోటీసులతో జగన్‌రెడ్డి అండ్ కో బెంబేలెత్తుతు న్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు,



శాసనమండలి మాజీ ఛైర్మన్ మొహమ్మద్ షరీఫ్ ఎద్దేవాచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన, మాజీమంత్రి పరసారత్నంతో కలిసి విలేకరులతో మాట్లాడారు. "గతంలో తండ్రి అధికారంతో లక్షకోట్ల ప్రజల సొమ్ము కొల్లగొట్టిన జగన్‌రెడ్డి, సీబీఐ.. ఈడీ విభాగాల దర్యాప్తులో దోషిగా నిరూపించబడి, 16 నెలలు జైలు జీవితం గడిపి బెయిల్‌పై బయటకు వచ్చాడు. తన తప్పుల్ని..అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి తగుదనమ్మా అంటూ ప్రజల్లోకి వచ్చి, ఒక్క ఛాన్స్ అని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాడు. నాలుగున్నరేళ్ల పాలనలో తన సహచరులు.. గతంలో తనదోపిడీకి సహకరించినవారితో కలిసి దాదాపు రూ.2లక్షల కోట్లకు పైగా ప్రజల సొమ్ము కొల్లగొట్టాడు. వైసీపీ నేతలు మద్యం అమ్మకాలతో రూ.26 వేలకోట్లు గడించారని స్వయంగా కేంద్రంలో ఉన్న బీజేపీయే చెబుతోంది. ఈ విధంగా తాను... తన ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో సాగించిన దోపిడీపై జగన్‌రెడ్డి నోరువిప్పకుండా ప్రజల్ని మోసపు మాటలతో నమ్మించి మరోసారి అధికారంలోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నాడు. ప్రజలు వాస్త వాలు గ్రహించి.. వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డికి.. అతని పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పాలి." అని షరీఫ్ స్పష్టంచేశారు.

**కోర్టు నోటీసులపై జగన్‌రెడ్డి, అతని సహచరులు స్పందించాలి: పర్సా రత్నం**

టీడీపీ సీనియర్ నేత,మాజీ మంత్రి పర్సారత్నం మాట్లాడుతూ"జగన్‌రెడ్డి..అతని ప్రభుత్వం.. వైసీపీ నేతలు నిరాధార ఆరోపణలతో ప్రతిపక్షాలపై నిందలేయడానికి వేటకుక్కల్లా వెంపర్లాడుతున్నారు. తమ నాయకుడి అవినీతిపై మాత్రం తేలుకుట్టిన దొంగల్లా కామ్‌గా ఉంటున్నారు. జగన్‌రెడ్డి అధికారం చేతిలో పెట్టుకొని వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ, తనపై ఉన్న అవినీతి కేసుల విచారణకు హాజరు కాకుండా కుంటిసాకులు చెబుతూ న్యాయస్థానాల్ని మోసగిస్తున్నాడు.వైసీపీ ఎంపీ రఘురామరాజు వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంతో మరోసారి జగన్ అవినీతికేసుల అంశం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది. రఘురామ పిటిషన్‌పై స్పందించి హైకోర్టు తనకు పంపిన నోటీసులపై జగన్‌రెడ్డి.. విజయసాయిరెడ్డి తదితరులు ఎందుకు నోరు విప్పడం లేదు? కోర్టు నోటీసులకు సమాధానం ఇవ్వకుంటే జగన్‌రెడ్డి అతని అవినీతి సహచరులు కచ్చితంగా న్యాయస్థానం ఆగ్రహం చవిచూడక తప్పదు" అని హెచ్చరించారు.

# నాకు, నా కుటుంబానికి ప్రాణహాని

## విశాఖ ఫిషింగ్ హార్బర్ ప్రమాద కేసులో పోలీసులు వేధిస్తున్నారు: యూట్యూబర్ నాని

విశాఖ, చైతన్యరథం: విశాఖ ఫిషింగ్ హార్బర్ ప్రమాదం కేసులో తనను ఇరికించాలని పోలీసులు కుట్ర చేస్తున్నారని యూట్యూబర్ నాని ఆరోపణలు చేశారు.

తాను ఏ తప్పు చేయ లేదని, 19వ తేదీ రాత్రి ఫిషింగ్ హార్బర్‌లో పార్టీ చేసుకొని, ఇంటికి వెళ్లిపోయానని, ఆ తర్వాత అగ్ని ప్రమాదం జరిగిందని తెలుసుకొని అక్కడకు వెళ్లి వీడియో తీశానని చెప్పారు. అగ్ని ప్రమాద ఘటనను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలనే వీడియో తీశానని, తనకు దాని ద్వారా డబ్బులు సంపాదించుకోవాలనే ఆలోచనల లేదని చెప్పారు. కానీ పోలీసులు అగ్ని ప్రమాద ఘటనకు తానే కారణం అన్నట్లుగా అదుపులోకి తీసుకొని కొట్టారని, ఈ కేసులో తననకు ఇరికించాలని చూస్తున్నారని ఆరోపించారు. తాను హైకోర్టుకు ఆశ్రయించిన తర్వాత పోలీ సులు బెదిరిస్తున్నారని, తనకు, తన కుటుంబానికి ప్రాణ హాని ఉందని యూట్యూబర్ నాని ఆందోళన వ్యక్తం చేశారు.








# చంద్రబాబును ఇబ్బందిపెట్టే అధికారులకు అవార్డులు.. రివార్డులు

- **లేనివారికి బెదిరింపులు**
- **'టార్గెట్ చంద్రబాబు' లక్ష్యంతో పనిచేస్తున్న జగన్‌రెడ్డి**
- **వర్లరాయమ్మ**

అమరావతి,చైతన్యరథం: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి టార్గెట్ చంద్రబాబు అనే లక్ష్యంతో పని చేస్తున్నారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. చంద్రబాబు నాయుడిపై తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టాలనే టార్గెట్‌తో జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని, జగన్ మోహన్‌రెడ్డిలా ఫ్యాక్షనిస్టు మనస్తత్వంతో దేశంలో ఏముఖ్యమంత్రి పనిచేయడం లేదని వర్ల అన్నారు. మంగళగిరిలోని తెదేపా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ "చంద్రబాబు నాయుడిపై జగన్ మోహన్‌రెడ్డి పెడుతున్న కేసుల్లో ఒక్క ఆధారం కూడా చూపలేకపోయారు. టార్గెట్ చంద్రబాబు అనే నినాదంతో పనిచేసే అధికారులకు ప్రమోషన్లు ఇస్తున్నారు. చంద్రబాబు తప్పు చేసే వ్యక్తి కాదు. అలాంటప్పుడు ఆయనను జైల్లో ఎలా పెడుతారు. చంద్రబాబునాయుడు జైల్లో నుంచి బయటకు వస్తే వైసీపీ వారు ఒంటిమీద చలిచీమలు పాకినట్లు ఫీల్ అవుతున్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి చెంచాగిరి చేసే అధికారులు ఉండొచ్చు... కానీ, న్యాయస్థానాలను మాత్రం జగన్‌రెడ్డి మభ్యపెట్టలేరు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మొదటి మూడు వేల కోట్ల అవినీతి అన్నారు. తర్వాత 3వందల కోట్లు అన్నారు. చివరికి రూ.27 కోట్లు అని అభాసుపాలయ్యారు. ఒక్క రూపాయి ఖర్చు పెట్టని ఇన్నర్ రింగు రోడ్డు కేసులో అవినీతి అంటూ ప్రజలను తప్పుదారి పట్టించాలని చూస్తున్నారు. చంద్రబాబు నాయుడిపై జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెడుతున్న తప్పుడు కేసులకు ఏజీ సమర్ధించడం లేదు కాబట్టే ఆయనను ప్రక్కన పెట్టారు. వైకాపా ప్రభుత్వ దొంగకేసులను ఏజీ శ్రీరాం సమర్ధించడం లేదు. అందుకే అడిషినల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డితో కేసులు వాదిస్తున్నారు. పొన్నవోలు లీగల్ శాన్క్టిటీ లేని వ్యక్తి. టార్గెట్ చంద్రబాబు అన్న జగన్‌రెడ్డి విధానానికి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి తాబే దారులా పనిచేస్తున్నాడు. జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిజాయితీపరులైన అధికారులను బయపెడుతూ... జగన్ మోహన్‌రెడ్డి తప్పుడు కేసులను సమర్ధిస్తున్న అధికారులకు అవార్డులు, రివార్డులు ఇస్తోంది. సాధారణంగా ఆధారాలు లేకుండా పోలీసులు కేసులు పెట్టరు. జగన్ మోహన్ రెడ్డి బెదిరింపులకు బయపడి, ఆయన ఇస్తున్న తాయిలాలకు ఆశపడే అధికారులు చంద్రబాబు నాయుడిపై తప్పుడు కేసులు పెడుతున్నారు. చంద్రబాబునాయుడిపై జగన్‌మోహన్‌రెడ్డికి ఎందుకంత ద్వేషం? చంద్రబాబునాయుడిపై కక్షసాధించడం కోసం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృధా చేస్తూ న్యాయవ్యవస్థను జగన్‌మోహన్‌రెడ్డి తప్పుదోవ పట్టిస్తున్నారు.దీనికి జగన్ మోహన్‌రెడ్డి కూడా శిక్షార్హుడే. తప్పుడు కేసులు పెట్టి, తప్పుడు సాక్ష్యాలు సృష్టించి జగన్‌మోహన్‌రెడ్డి విధానమైన'టార్గెట్ చంద్రబాబు'కు వత్తాసు పలకొద్దని అధికారులను హెచ్చరిస్తున్నాం. జగన్‌మోహన్‌రెడ్డి తాబేదారుల్లా చట్టానికి వ్యతిరేకంగా పనిచేసే ప్రతీ అధికారి తగిన



మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని గుర్తించుకోవాలి" అని రామయ్య హెచ్చరించారు.

# బోధనాస్పత్రులనూ భ్రష్టుపట్టించిన జగన్‌రెడ్డి

**డాక్టర్లు, సిబ్బంది కొరతతో రోగుల అవస్థలు**

**బోధనాస్పత్రులు భేష్ అంటూ రోత పత్రిక సాక్షిలో తప్పుడు కథనాలు**




అమరావతి, చైతన్యరథం: గుమ్మడి కాయ దొంగెవరంటే భుజాలు తడుము కున్నట్టుంది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీరు. ప్రజారోగ్యమే పరమావధి, ఏపీ వైద్య విధానం దేశానికే ఆదర్శమని మాటల కోటలు దాటిస్తున్న ముఖ్యమంత్రిని రాష్ట్రంలోని బోధనాస్పత్రుల తీరుపై ప్రశ్నిస్తే మాత్రం సమాధానం లేదు. నాలుగున్నరేళ్లుగా వైద్య రంగంలో తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అవినీతి పత్రిక సాక్షిలో పచ్చి అబద్ధపు రాతలతో వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో కొత్తగా ఏర్పాటు చేసిన బోధనాస్పత్రుల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలు అంతంతమాత్రమే. జిల్లా ఆస్పత్రులనే బోధనాస్పత్రులుగా మార్చిన నేపథ్యంలో గతంతో పోలిస్తే ఓపీ సగానికి పడిపోయింది. సరిపడా వైద్యులు, సిబ్బంది లేక మందులు,పరికరాల కొరత కారణంగా రోగుల ప్రాణాలు పోతున్నాయి.కొన్ని చోట్ల స్వయంగా డాక్టర్లే రోగులను ఇతర ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారు. ఇంతలా వాస్తవ పరిస్థితులు కళ్లకు కడు తుంటే సీఎం జగన్‌రెడ్డి మాత్రం అంతా బాగున్నట్టు పచ్చి అబద్ధాలతో కలరింగ్ ఇవ్వడం ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడటం కాదా? ఈ నాలుగున్నరేళ్లలో వైద్య రంగాన్ని ఉద్ధరించామని, 53వేల వైద్య పోస్టులు భర్తీ చేశామని, ఆరోగ్యశ్రీ అద్భుతమని, గ్రామీణ వైద్యం తిరుగులేదని జగన్‌రెడ్డి కట్టు కథలు వినిపిస్తున్నారు. వాస్తవంలో జగన్‌రెడ్డి వైద్యరంగాన్ని భ్రష్ట పట్టించాడు. గ్రామీణ వైద్యానికి 15వ ఆర్థికసంఘం విడుదల చేసిన రూ.514 కోట్ల నిధులుదారి మళ్లించడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం కాదా? జగన్‌రెడ్డి ప్రచారపిచ్చితో కేంద్ర ప్రాయోజిత పథకాలపై కేంద్రం లోగో, ప్రధాని ఫోటో వేయకపోవడంతో వైద్య ఆరోగ్యశాఖకు రూ.1500కోట్లు గండి కొట్టడం ప్రజారోగ్యంపై మీ చిత్తశుద్ధికి నిదర్శనం కాదా? ముఖ్యమంత్రి చెబుతున్నట్టు ఆరోగ్యశాఖలో వేల నియామకాలు ఎక్కడ జరిగాయి? 2021-22కు సంబంధించి ముఖ్యమంత్రి తన స్వహస్తాలతో భారీ పత్రికా ప్రకటనతో విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఈ మూడేళ్లలో వైద్యరంగంలో ఇచ్చిన ఉద్యోగాల సంఖ్య కేవలం 13,987. ఇదేనా ఆరోగ్య విప్లవమంటే? ఇక ప్రభుత్వం గొప్పగా చెబుతున్న ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీగా మారింది. నెట్ వర్క్ ఆస్పత్రులకు రూ.1000 కోట్ల బకాయిలు పెట్టడంతో రోగులను ఆస్పత్రులు అడ్మిట్ చేసుకోవడంలేదు. ఫ్యామిలీ డాక్టర్ పత్తా లేదు.. హెల్త్ హబ్‌లు ఉత్తుత్తి హబ్‌లుగా మారాయి. పీహెచ్ సీలను నిర్వీర్యం చేసి గ్రామీణ ప్రజలకు ఉచిత మెరుగైన వైద్యాన్ని దూరం చేశారు.జగనన్న ఆరోగ్య సురక్ష పబ్లిసిటీ స్టంట్‌గా మారింది. నాడు-నేడు కింద రూ.16వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది కానీ వాస్తవంలో ప్రభుత్వాసుపత్రుల నిర్వహణ అధ్వానంగా ఉంది. కనీస మౌలిక సదుపాయాలు లేక రోగులు ఇబ్బంది పడుతుంటే చోద్యం చూస్తున్నారు. కొన్ని చోట్ల రోగం బాధ కంటే ఆస్పత్రుల్లో అరకొర వసతులు, చుట్టుపక్కల పరిసరాలే రోగులను ఎక్కువ పీడిస్తున్నాయి. కరెంటు కోతలతో సెల్ ఫోన్, టార్చ్ లైట్ల వెలుతురులో సర్జరీలు చేయాల్సి వస్తోంది. మందులు, సిరంజీల కొరత కారణంగా రోగులు బయట కొనుక్కుంటున్నారు. కాన్పు ల వార్డుల్లోనైతే ఒక్క బెడ్‌పై ఇద్దరేసి బాలింతలు చంటి పిల్లలతో సర్దుకోవాల్సిన దుస్థితి. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఆస్పత్రులు పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఇప్పటికైనా జగన్మోహన్‌రెడ్డి అబద్ధాలు,బూటకపు మాటలు కట్టిపెట్టి ప్రజారోగ్యంపై దృష్టి పెట్టాలి.

## రుషికొండలో చేసిన ఖర్చుతో మరో ఫిషింగ్ హార్బర్ కట్టొచ్చు

**విశాఖ బాధిత మత్స్యకారులకు పవన్ కళ్యాణ్ ఆర్థిక సహాయం**



విశాఖపట్నం: విశాఖలోని ఫిషింగ్ హార్బర్‌లో బోట్లు కాలిపోవడం వల్ల మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఇటీవల హార్బర్‌లో జరిగిన అగ్నిప్రమాదం లో మత్స్యకారుల పడవలు దగ్ధమైన విషయం తెలి సిందే. ఈ ఘటనతో జీవనోపాధి కోల్పోయిన 49 మంది బాధితులు ఒక్కొక్కరికి ఆయన రూ.50వేల చొప్పున పరిహారం అందించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... "దగ్ధమైన బోట్ల యజమానుల కు పరిహారం సరిగా అందడం లేదు. బోటు విలువ లో 80శాతం ఇస్తామన్నారు... ఇచ్చారా? మా ప్రభు త్వం వచ్చాక మత్స్యకారులకు న్యాయం చేస్తాం. ఉన్న ఇళ్లు సరిపోవని జగన్ రుషికొండలో మరో ప్యాలెస్ కట్టుకున్నారు. రుషికొండలో ఖర్చు చేసిన డబ్బుతో మరో ఫిషింగ్ హార్బర్ కట్టొచ్చు. మన రాష్ట్రంలో ఒక్క జెట్టీ కూడా సరిగా లేదు. జనసేన, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక గుజరాత్‌లో మాదిరిగా ఇక్కడ కూడా జెట్టీలు కట్టుకుందాం. మరో నాలుగు నెలల తర్వాత మంచి రోజులు వస్తాయి. నాకు మద్దతుగా నిలవండి... మీకు అన్ని విధాలా అండగా ఉంటాం" అని పవన్ హామీ ఇచ్చారు. విశాఖలోని ఫిషింగ్ హార్బర్‌లో ఈ నెల 19న రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. ఓ బోటులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ అగ్నిప్రమాదంలో 40కి పైగా బోట్లు కాలిపోయిన విషయం తెలిసిందే.



# కొందరు పోలీసుల బరితెగింపుకు కారణం జగన్‌రెడ్డినే

- **అధికారం కోల్పోయిన వెంటనే జైలుకు జగన్... పరిధి దాటిన పోలీసులూ వెళ్తారా?**
- **పిల్లి మాణిక్యాలరావు**

అమరావతి,చైతన్యరథం: టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టి, అక్రమఅరెస్టులకు పాల్పడుతూ, కొందరు పోలీస్ అధికారులు విచ్చలవిడిగా బరితెగిస్తున్నారని, అందుకు ప్రధాన కారణం జగన్ రెడ్డేనని, అతని తాయిలాలు.. బెదిరింపులకు భయపడి కొందరు పోలీసులు చట్టాలను తుంగలో తొక్కుతూ మితిమీరిన స్వామిభక్తితో ప్రవర్తిస్తూ.. సమస్యలు కొని తెచ్చుకుంటున్నారని టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

"పోలీస్ శాఖతో తెలుగుదేశానికి.. ఆపార్టీ నేతలకు ఎలాంటి రాజకీయ వైరుధ్యాలు లేవు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ.. దాని అనుబంధ విభాగాల్లోని కొందరు అధికారులు..కొద్దిమంది సిబ్బంది బరితెగించి ఎందుకు వ్యవహరిస్తున్నారన్నదే తమ ప్రశ్న. టీడీపీప్రభుత్వంలో రౌడీయిజం.. ఫ్యాక్షనిజం.. గూండాయిజం.. సంఘ విద్రోహ శక్తుల కట్టడిలో సమర్థవంతంగా వ్యవహరించి, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా రక్షణలో దేశస్థాయిలో ప్రశంసలు పొందిన ఏపీ పోలీస్‌శాఖ నేడు ఇలా దిగజారి పోవడానికి కారణం ముమ్మాటికీ జగన్‌రెడ్డే. తన స్వార్థంకోసం.. తన పనులు చక్కబెట్టుకోవడానికి జగన్‌రెడ్డి పోలీసుల్ని... ఇతర అధికారుల్ని బాగా వాడుకొని తరువాత విసిరి అవతల పడేస్తాడనే వాస్తవాన్ని.. ఇప్పుడు రెచ్చిపోయి పనిచేస్తున్న పోలీసులు గుర్తించాలి. గతంలో డీజీపీగా ఉన్న గౌతమ్ సవాంగ్‌ను.. చీఫ్ సెక్రటరీగా పనిచేసిన ఎల్.వీ.సుబ్రహ్మణ్యాన్ని.. గతంలో సీఐడీ బాస్‌గా వెలగబెట్టిన సునీల్‌కుమార్ల పరిస్థితి ఇప్పుడెలా ఉందో ఒక్కసారి ఆలోచించుకోవాలి. శాంతి భద్రతలు, ప్రజారక్షణలో విఫలమై.. ప్రతిపక్షనేతలు.. ప్రజలపై పెట్టిన తప్పుడు కేసులకు సమాధానం చెప్పుకోవడానికి కొందరు పోలీస్ అధికారులు చేతులు కట్టుకొని కోర్టుల్లో కూడా నిలబడ్డారు.

నరేంద్ర బెయిల్ విషయం న్యాయస్థానంలో విచారణలో ఉండగానే, పోలీసులు ఆయన అరెస్ట్‌కోసం వెంపర్లాడాల్సిన అవసరం ఏమొచ్చింది?

జగన్‌రెడ్డి పనులు చేయడానికి..అతనికి బానిసత్వం చేయడానికే తామున్నామనే విధంగా ఇప్పటికీ కొందరు పోలీస్ అధికారులు వ్యవహరిస్తున్నారు. చట్టాన్ని రక్షించి, న్యాయాన్ని కాపాడాల్సిన వారే బాధితుల్ని హింసిస్తూ.. తప్పుచేసిన వారికి వంతపాడటం పోలీస్ వ్యవస్థకే అవమానకరం. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అరెస్ట్ కోసమని పోలీసులు నేడు పరిధిదాటి వ్యవహరించారు. నరేంద్రను అరెస్ట్ చేయడానికి పోలీసులు ప్రొక్లెయిన్లు తీసుకొని మరీ సంగండెయిరీ ప్రధాన కార్యాలయం వద్ద వీరంగం వేయాల్సిన అవసరం ఏమొచ్చింది? నరేంద్ర ఏమైనా సంఘవిద్రోహశక్తా.. ఆయనపై గతంలో ఏమైనా కేసులున్నాయా? ఆయనపై ఒక వ్యక్తి మోపిన అరోపణపై, సెక్షన్ 307పోలీసులు నమోదు చేయగా.. దానికి సంబంధించిన బెయిల్‌పై న్యాయస్థానంలో విచారణ జరుగుతుండగానే..నరేంద్ర అరెస్ట్ కోసం పోలీసులు ఆత్రుతగా వెంపర్లాడాల్సిన అవసరం ఏమొచ్చింది? ఎవరి ఆదేశాలతో అలా వ్యవహరించారు?

రాము అనే వ్యక్తి పెట్టిన తప్పుడు కేసు ఆధారంగా నరేంద్రను అరెస్ట్ చేయడానికి పోలీసులు వెళ్లడం ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపుల్లో భాగం కాదా?

రాము అనే వ్యక్తి సంగం డెయిరీ నుంచి రావాల్సిన బోనస్ డబ్బుల విషయంలో ప్రశ్నించాడని..దానికి అతనిపై అక్కడి సిబ్బంది.. సెక్యూరిటీ గార్డ్స్ దాడిచేశారని... వారితో కలిసి ధూళిపాళ్ల నరేంద్ర తనను చంపడానికి ప్రయత్నించారని అతను తప్పుడు కేసుపెడితే.. అతని వాదనల్లో నిజానిజాలు ఏమిటో నిర్ధారించుకోకుండానే పోలీసులు నరేంద్ర అరెస్ట్ కోసం అంత రాద్ధాంతం చేయడం ఏమిటి? రాముపై నిజంగా సంగం డెయిరీ సిబ్బంది, నరేంద్ర దాడిచేశారో లేదో పరిశీలించరా? ఎవరైనా వ్యక్తితనకు గిట్టనివారిపై తప్పుడు కేసు పెడితే, పోలీసులు ఎలాంటి విచారణ చేయకుండానే నిందితుడిగా చెప్పబడే వ్యక్తిని అరెస్ట్ చేయడానికి వెళ్తారా? ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపుల్లో భాగంగానే నరేంద్రను ఉన్నపళంగా అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేయడం నిజం కాదా?

టీడీపీ అధినేత చంద్రబాబు సహా ప్రధాన నేతలందరిపై హత్యాయత్నం(307) కేసులు పెట్టడం వెనకున్న



ఆంతర్యం ఏమిటి? ప్రజానాయకుల్ని హంతకులుగా చిత్రీకరించే పోలీసుల ప్రయత్నాలు, నేరస్తుడైన జగన్ సిలబస్‌లో భాగమేగా?

జగన్‌రెడ్డి అండతో వెనకాముందూ ఆలోచించకుండా.. వాస్తవం అవాస్తవం గ్రహించకుండా టీడీపీనేతలపై తప్పుడు కేసులు పెడుతూ.. వారిని అరెస్ట్ చేయడానికి అత్యుత్సాహం చూపుతున్న పోలీసులంతా ఒక్కసారి తమ భవిష్యత్ ఏమిటో ఆలోచించుకోవాలి.టీడీపీ ప్రభుత్వం వచ్చాక తాముచేసే తప్పులకు ఎలాంటి పరిస్థితులు ఉత్పన్నమవుతాయో గుర్తెరిగి మసలుకోవాలి. తెలుగుదేశానికి.. పోలీస్‌శాఖతో ఎలాంటి వైషమ్యాలు, వైరుధ్యాలు, రాజకీయ విబేధాలులేవు. చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న కొందరు పోలీస్ అధికారులు... కిందిస్థాయి సిబ్బందినే టీడీపీ తప్పుపడుతోంది. చంద్రబాబు సహా, టీడీపీప్రధాన నేతలందరిపై హత్యాయత్నం(సెక్షన్–307) కేసులు పెట్టడం వెనకున్న ఆంతర్యం ఏమిటో కూడా పోలీసులు చెప్పాలి. చంద్రబాబు..లోకేశ్ సహా తెలుగుదేశం పార్టీలో కీలకంగా వ్యవహరించే నేతలందరిపై హత్యాయత్నం కేసులు పెట్టి..వారిని హంతకులుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం ముమ్మాటికీ జగన్ తనరాజకీయ ప్రయోజనాలకోసం తమను వాడుకుంటున్నాడని ఇప్పటికే ప్రజలు గ్రహించారు.. మేలుకోవాల్సింది పోలీసులే. ప్రజలకోసం పనిచేసిన నాయకుల్ని హంతకులుగా నమ్మించే ప్రయత్నం ఎంతకాలం చేస్తారని పోలీసుల్ని ప్రశ్నిస్తున్నాం.. చంద్రబాబు ఇంటిపై...టీడీపీ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడి వెనుక పోలీసుల ప్రోత్సాహం ఉండటం వాస్తవంకాదా? కడపలో పోలీసులు బీటెక్ రవి అరెస్ట్ చూపకుండానే..అతన్ని అదుపులోకి తీసుకొని చిత్రహింసలకు గురి చేసింది ఎవరు...చంపేస్తామని బెదిరించింది ఎవరు? అరెస్ట్ చేసిన వెంటనే అందుబాటులో ఉన్న పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లకుండా రాత్రంతా ఎక్కడెక్కడో తిప్పి.. చంపేస్తామని బెదిరించింది నిజమైనా పోలీసులా...లేక జగన్‌రెడ్డి పంపిన కిరాయి మనుషులా? బీటెక్ రవిని బెదిరించినవారు నిజంగా పోలీస్‌శాఖకు చెందినవారే అయితే, వారిపై స్థానిక జిల్లాఎస్పీ..డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఎలాంటి చర్యలు తీసుకుంటారో చెప్పాలి. బీటెక్ రవి అరెస్ట్‌కు ముందు టీడీపీనేత ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని కూడా అలానే అరెస్ట్‌చేశారు. ఇప్పుడు ధూళిపాళ్ల నరేంద్రను కూడా అదేవిధంగా అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు.

అధికారం కోల్పోయిన వెంటనే జగన్‌రెడ్డి జైలుకెళ్లడం ఖాయం..అతనితో పాటు పరిధిదాటి వ్యవహరిస్తున్న పోలీసులు కూడా వెళ్తారా?

జగన్‌రెడ్డి.. అధికారపార్టీ నేతల మెప్పుకోసం, వారి తాయిలాలు కోసం.. బెదిరింపులకు భయపడే కొందరు పోలీసులు విధినిర్వహణను విస్మరించి విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. సామాన్య ప్రజలు తమకు న్యాయం చేయండని పోలీసుల్ని అడగడానికే భయపడుతున్నారు. ఈ పరిస్థితి ఎందుకొచ్చిందని ఎన్నడైనా పోలీస్‌శాఖ ఆలోచించిందా? అధికారం కోల్పోయిన వెంటనే జగన్‌రెడ్డి జైలుకెళ్లడం ఖాయం. అతనిపై ఉన్న అవినీతి కేసులు. ఇతర కేసులపై ఇప్పటికే సొంతపార్టీ వారే న్యాయస్థానాల్ని ఆశ్రయించారు. జగన్‌రెడ్డి జైలుకు వెళ్తే.. అతనితోపాటు ఇప్పుడు తప్పులు చేస్తున్న పోలీసులు కూడా వెళ్తారా? జగన్ జమానాలో ఏపీ పోలీసుల్ని చూసి దేశమే సిగ్గుతో తలదించుకుంటోందని గుర్తుంచుకోండి. ఏపీ పోలీసుల్ని చూస్తుంటే రజాకార్లు గుర్తొస్తున్నారని చెప్పడానికి బాధపడుతున్నాం. జగన్ తొత్తులుగా పనిచేస్తున్న కొందరుపోలీసులు..లైసెన్స్ గూండాల్లా పనిచేస్తున్న పోలీసులు కచ్చితంగా భవిష్యత్లో కోర్టులద్వారా శిక్షింపబడటం ఖాయం." అని మాణిక్యరావు హెచ్చరించారు.

## ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై యువకుల దాడి

**కారకు దారివ్వలేదంటూ బస్సు నుంచి కిందకు దించి పిడిగుద్దులు గుద్దిన యువకులు**





వెదురుకుప్పం: ఆర్టీసీ బస్సు, కారు డ్రైవర్ మధ్య దారిచ్చే విషయంలో నెలకొన్న వివాదం పరస్పర దాడులకు దారితీసింది. కారు డ్రైవర్ తన బంధువులతో కలిసి ఆర్టీసీ బస్సు డ్రైవర్పై దాడికి పాల్పడిన ఘటన చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని వెదురుకుప్పం మండలంలో చోటు చేసుకుంది. తిరుపతి ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు ప్రయాణికులతో వెదురుకుప్పం మండలం పచ్చికాపల్లం మీదుగా కార్వేటి నగరం వైపు వెళ్తుంది. పచ్చికాపల్లం పెట్రోల్ బంక్ సమీపంలోకి రాగానే.. ఎదురుగా వస్తున్న కారుకు దారి ఇవ్వలేదంటూ కారు నడుపుతున్న వెదురుకుప్పం మండలం ధర్మాచెరువుకు చెందిన ఓ వ్యక్తి ఆర్టీసీ బస్సు డ్రైవర్ను నిందించాడు. దీంతో కోపోద్రిక్తుడైన ఆర్టీసీ బస్సు డ్రైవర్ బస్సు దిగొచ్చి కార్ డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం పెరిగి ఒకరిపై ఒకరు చేయి చేసుకోవడంతో మిగతా ప్రయాణికులు వారికి సర్ది చెప్పి పంపించేశారు. అకారణంగా తనపై ఆర్టీసీ డ్రైవర్ దాడికి పాల్పడినట్లు కార్ డ్రైవర్ తమ బంధువులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు కార్వేటి నగరం వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సును టీఆర్ పురం జగనన్న కాలనీ సమీపంలో ఆపి బస్సు డ్రైవర్‌పై దాడికి పాల్పడ్డారు. బస్సులో ఉన్న డ్రైవర్‌ను కిందకు దించి పిడిగుద్దులు గుద్దారు. స్థానికులు సర్ది చెప్పేందుకు ప్రయత్నించినా యువకులు లెక్కచేయకుండా దాడికి పాల్పడ్డారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై కారు యజమాని, వర్గీయులు దాడి చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.



## కీలకమైన జనగణనపై చిత్తశుద్ధి ఏది జగన్ రెడ్డీ?

**పదే పదే వాయిదాలు వేయడం ఎవరి ప్రయోజనాల కోసం?**

**పంచుమర్తి అనురాధ**

అమరావతి, చైతన్యరథం: బీసీ జనగణన విషయంలో జగన్‌రెడ్డి రాజకీయం చేయడం తప్ప కించిత్తు చిత్తశుద్ధి చూపడం లేదని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మండిపడ్డారు. ఈమేరకు ఆమె శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో "నాలుగున్నర సంవత్సరాలుగా జనగణన బిల్లును గాలికొదిలేసిన జగన్ రెడ్డి, ఇప్పుడు తానే చేయిస్తానంటూ ఎన్నికల ముందు హడావుడి చేయడం సిగ్గుచేటు. ఎన్నికలకు ఆరు నెలల ముందు శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు దుర్మార్గం అన్న జగన్‌రెడ్డి.. ఇప్పుడు జనగణన విషయంలో ఏం సమాధానం చెబుతారు? తొలుత నవంబరులో ప్రారంభమవుతుందని చెప్పిన జగన్ ముఠా ఇప్పటికే మూడు సార్లు వాయిదా వేసింది. ఇప్పుడు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇతర కార్యక్రమాల్లో ఉన్నందున వాయిదా వేస్తున్నామని ప్రకటించడం నీచ రాజకీయానికి నిదర్శనం. అసలు జనగణన చేసేందుకు వాలంటీర్లకు ఏం హక్కులున్నాయి? వాలంటీర్లు ప్రభుత్వ సిబ్బంది కాదు అని ముఖ్యమంత్రే స్వయంగా చెప్పినపుడు.. వారికి జనగణన బాధ్యతలు ఏ విధంగా అప్పగిస్తారు? వారు చేసే జనగణనకు ఏం చట్టబద్దత ఉంటుంది? జన గణనపై జగన్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి చట్టబద్ధంగా చేయాల్సిందే. అలా కాకుండా ఎన్ని రకాలుగా



మభ్యబెట్టే ప్రయత్నం చేసినా.. రాష్ట్రంలోని బీసీలు క్షమించరని గుర్తుంచుకో" అని అనురాధ పేర్కొన్నారు.

## ఏపీలో నెత్తురోడిన రోడ్లు...

**వేర్వేరు ప్రమాదాల్లో ఏడుగురు మృతి**

తిరుపతి:ఏపీలోని తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో రహదారులు నెత్తురోడాయి. వేర్వేరు చోట్ల జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయి.కారును ఢీకొన్న కళాశాల బస్సు...తిరుపతి జిల్లా నారాయణవనం బైపాస్ వద్ద కాలేజీ బస్సు, కారు ఢీకొన్న ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. కారులో ఉన్న మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి.మృతులు పుత్తూరు మండలం పరమేశ్వర మంగలముకు చెందిన రమేష్ నాయుడు, పుష్ప, భాను, వనజాక్షమ్మగా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన శివమ్మను మెరుగైన వైద్యంకోసం తిరుపతికి తరలించారు. పరమేశ్వరమంగలముకు చెందిన వీరంతా కారులో చెన్నైలోని 'పెరంబూరులో బంధువుల నిశ్చితార్థానికి వెళ్లి వస్తుండగా... పుత్తూరు శ్రీవిద్య కళాశాలకు చెందిన బస్సు ఢీకొంది. నెల్లూరు జిల్లా కావలి మండలం మడద్దూరుపాడు వద్ద జాతీయరహదారిపై ఆగివున్న లారీని కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా...మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.గాయపడిన వారికి కావలి ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. కారు తిరుపతి నుంచి విజయవాడకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. మృతుల్లో ఇద్దరు విజయవాడ భవానీపురం వాసులుగా గుర్తించారు. ప్రమాదంపై పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



# బీసీలను అణచి వేసేందుకు జగన్ కుట్రలు

- చిత్త శుద్ధి లేని జన గణన ఎవరి కోసం
- దాడులు చేసి, నిధులు లాక్కుని బీసీలను జగన్ రెడ్డి రోడ్డున పడేశాడు
- రాష్ట్రానికి జగన్ పీడ వదిలించెందుకు బీసీలంతా కలిసి నడుద్దాం
- విశాఖలో రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ నేతల పిలుపు



విశాఖపట్నం (చైతన్యరథం): బీసీల బతుకులతో చెలగాటం ఆడుతున్నారు జగన్ రెడ్డి అనే దుర్మార్గుడిని రాష్ట్రం నుండి తరిమెంత వరకు బీసీలంతా కలిసి పని చేద్దామని బీసీ నేతలు పేర్కొన్నారు. విశాఖపట్నం పార్లమెంటు పరిధిలో "బీసీలకు ప్రభుత్వ నమ్మక ద్రోహంపై ఐక్య పోరాటం" రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. శాసన మండలి సభ్యులు దువ్వారపు రామారావు అధ్యక్షతన, బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు హాజరయ్యారు. జగన్ రెడ్డి ఎన్నికల ముందు జనగణన పేరుతో బీసీలను వంచించెందుకు కుట్రలు చేస్తున్నాడు. ఎలాంటి చట్టబద్ధత లేకుండా వాలంటీర్లతో జనగణన చేయడం నమ్మక ద్రోహం కాక మరేంటి అన్నారు. జగన్ రెడ్డి చెప్పిన మాట ప్రకారం ఎన్నికలు 6నెలల ముందు ఏ కార్యక్రమం చేపట్టినా అది మోసమే అన్నపుడు.. నాలుగున్నర సంవత్సరాలుగా పట్టించుకోకుండా ఇప్పుడు జన గణన అనడం మోసం కాదా అని ప్రశ్నించారు. మరోవైపు విశాఖ రాజధానిగా చెప్తూ ఉత్తరాంధ్ర ప్రజల్ని కూడా మోసం చేస్తున్నాడు అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక చట్ట బద్ధంగా, ప్రభుత్వ సిబ్బందితో జన గణన చేయిస్తాం. బీసీలు అందరికీ కార్పొరేషన్లు పెట్టీ, నిధులిచ్చి, రుణాలు మంజూరు చేసి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. జగన్ రెడ్డి చేసిన కుట్రలు, దగా నుండి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు.

శాసన మండలి సభ్యులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ.. బీసీలకు చెందిన 75వేల కోట్లు దారి మళ్లించి, రిజర్వేషన్ కుదించి బీసీలను దగా చేయడమే జగన్ రెడ్డి చెప్పే బీసీ సంక్షేమమా? బీసీలకు ఈ నాలుగు న్నర సంవత్సరాల్లో జగన్ రెడ్డి చేసిన ద్రోహం వారిని దశాబ్దాల కాలం పాటు కొలుకొనేయకుందా చేసింది. జగన్ రెడ్డిని ఓడించి టీడీపీ అధికారంలోకి వచ్చినపుడు మాత్రమే బీసీలకు న్యాయం జరుగుతుంది అన్నారు.

బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్ అనే దుర్మార్గుడు బీసీల శవాలపై నుండి నడిచి సింహాసనం మీద కూర్చున్నాడు. ఆ రక్త దాహం ఇంకా తీరలేదు. 75 మంది బీసీ బిడ్డలని క్రూరంగా చంపాడు. వేల మందిపై దాడులు, దౌర్జన్యాలు చేసి పైసాచిక ఆనందం పొందుతున్నాడు. నిధులు, అధికారాలు లాక్కుని బీసీలను ఉద్ధరించా అంటూ తప్పుడు ప్రచారంతో బీసీలను మరో సారి ముంచెందుకు ప్రయత్నం చేస్తున్నాడు. ఇలాంటి దుర్మార్గుడు ఉన్నంత వరకు బీసీల బతుకులు మారబోవు. బీసీల జీవితంలో వెలుగులు రావాలంటే "నారా చంద్రుడు" అధికారంలోకి వచ్చేలా కష్టబడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని పిలుపునిచ్చారు.

కుమ్మర సంఘం నాయకులు మాట్లాడుతూ... వృత్తి చేసుకునే వారికి పరికరాలు, పనిముట్లు అందించాలి. మట్టి కోసం చెరువులపై హక్కులు కల్పించాలి. కామన్ వర్క్ షెడ్స్ నిర్మించాలి. స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ అందించి ఉపాధికి తోడ్పాటు ఇవ్వాలి.

సగర సంఘం నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో చేపట్టే మట్టి పనులు, క్వారీల్లో సగర వర్గీయులకు రిజర్వేషన్ కల్పించాలి. వడ్డేరలకు క్వారీలో రిజర్వేషన్ కల్పించాలి. రాళ్లు, గ్రానైట్ క్వారీల ఏర్పాటుకు ప్రభుత్వం నుండి ప్రోత్సాహం కల్పించాలి.

జర్నలిస్టు సంఘం నాయకులు మాట్లాడుతూ.. జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. అక్రిడేషన్ కేటాయింపులో జరుగుతున్న వివక్షను నిర్మూలించాలి. ప్రస్తుతం సాక్షి మీడియా వారికి మాత్రమే అక్రిడేషన్లు అందుతున్నాయి. ఇళ్ళ స్థలాల విషయంలో కూడా ద్రోహానికి పాల్పడుతున్నారు అని ధ్వజమెత్తారు.

జగన్ రెడ్డి పాలనలో దగాపడ్డ ప్రతి గొంతుక కూడా తిరుగుబాటు చేసేందుకు సిద్ధంగా ఉంది అని కుల సంఘాలు అఖిలపక్ష నాయకులు పేర్కొన్నారు. జగన్ రెడ్డి నాలుగున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల్ని అణచివేశారు. జీవితాలని బుగ్గి పాలు చేశారని మండిపడ్డారు.

సిపిఐ పార్టీ నుండి పైడ్రాజు మాట్లాడుతూ... 2005 సంవత్సరంలో 90 బీసీ కులాలే ఉన్నాయి కానీ నేడు 140 బీసీ కులాల అయ్యాయని బీసీల అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కానీ తెలుగుదేశం పార్టీలో పెట్టుబడిదారులకి ఎంపీ ఎమ్మెల్సీ పదవులు ఇచ్చి టిడిపి బలహీన పడిందని టిడిపి బిజెపి పొత్తు ఉంటే సిపిఐ పార్టీ టిడిపి గెలుపులో భాగస్వామ్యం అవదని అందరూ కలిసి ఈ జగన్ ని గద్దించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

లోక్ సత్తా పార్టీ బాబ్జి మాట్లాడుతూ... అందరూ ఐక్యమత్యంతో పోరాడి ఇదే ఐక్యమత్యాన్ని భవిష్యత్తులో కూడా కొనసాగించి రాజకీయ ఫలాలను అందుకోవాలన్నారు.

యాత సంగం అంగటి రాంబాబు మాట్లాడుతూ... రాష్ట్రంలో గీత కార్మికులకు వృత్తిపరంగా గుర్తింపు ఇవ్వాలని యాతకులాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అణగదొక్కుతున్నారని, యాతకులం ఆర్థికంగా చాలా బలహీన పడిపోయిందన్నారు. గత ప్రభుత్వంలో ఆదరణ సబ్సిడీ లోన్స్ ఇచ్చి గత ప్రభుత్వాలు ఆదుకున్నాయని, కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా విస్మరించి యాతల్ని అనేక విధాల ఇబ్బందులు గురిచేస్తుందని మండిపడ్డారు.

నగరాల సంఘం నుండి అప్పలరాజుగా మాట్లాడుతూ... నగరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంఖ్యాపరంగా అధికంగా ఉన్నప్పటికీ ఆర్థికంగా రాజకీయంగా ఫలాలు అందుకోవడంలో చాలా వెనకబడిపోయిందని నగరాలు కులాన్ని రాబోయే ఎన్నికల్లో రాజకీయ అవకాశాలు కల్పించాలని అన్నారు.

జర్నలిస్ట్ యూనియన్ నుండి వెంకట్ మాట్లాడుతూ.... జర్నలిస్టులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రస్తుత గవర్నమెంటులో జర్నలిస్టులకి అక్రిడేషన్స్ కూడా సరిగ్గా ఇవ్వట్లేదని జగన్మోహన్ రెడ్డి తన పత్రికలో తన చానల్లో పని చేసే వాళ్లకే స్థలాలు ఇచ్చారని చెప్పి వాపోయారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నేత రామచంద్రరావు, సగర సంఘం నేత తాతారావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సొంటి నాగరాజు, సంచార జాతుల సంఘం నేత చంద్రప్రసాద్, బట్రాజ్ సంఘం నేత అనసూయదేవి, మేదర సంఘం నేత పిల్లి అప్పారావు, నాయి బ్రాహ్మణ సంఘం నేత వెంకటరమణ, మత్స్యకార సంఘం నేత తాతాజీ, గవర శంకరరావు యాదవ్, డివి రమణ, విశ్వబ్రాహ్మణ శివకోటి వాసు, శాలివాహన కనకారావు, నాగవంశం నగేష్, తూర్పు కాపు శ్రీనివాస్, శిష్టకరణాలు శ్రీకాంత్, జంగం సత్య రామారావు, విశాఖ స్టీల్ ప్లాంట్ ఓ బి సి సంఘం నేత శ్రీనివాసరావు, ఆంధ్ర యూనివర్సిటీ ఉద్యోగుల నేత శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు గొల్లంగి ఆనందబాబు, విశాఖపట్నం బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిన విజయ్ కుమార్ , జోన్ వన్ కోఆర్డినేటర్ పుతీ కోటేశ్వరరావు, విశాఖపట్నం బిసి సెల్ కోఆర్డినేటర్ భీమరశెట్టి శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శి అనుసూరి మధు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే చేనేతకు చేయూత: పోలంరెడ్డి దినేష్ రెడ్డి



బుచ్చిరెడ్డిపాలెం చైతన్యరథం: రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఆయన వెంటనే చేనేతకు మంచి రోజులు వస్తాయని కోవూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతీ అడుగు ప్రజలకోసం 61వ రోజు బుచ్చిరెడ్డి పాలెం మునిసిపాలిటీ పరిధిలో 17వ వార్డ్‌లో శుక్రవారం నిర్వహించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో చేనేత వర్గాలు బ్రిటిష్ మహారాణికి చెరనేసి అగ్గిపెట్టెలో పెట్టీ ఇచ్చిన గొప్ప నైపుణ్యం మన చేనేత వర్గాల ప్రజలది నేడు బ్రతుకులు చింద్రమ్ అయిపోయాయి అని, కనీసం గత ప్రభుత్వంలో ఇచ్చిన పదకాలు కానీ ఆదరణ కానీ నేడు లేక పూర్తిగా మోసపోయారు అని అవమానపడుతున్నరని తెలిపారు. చేనేత హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులు, బీమా కార్డులు, క్లస్టర్లు, నూలు సబ్సిడీలు ఎటుపోయాయి అని ప్రశ్నించారు. చేనేత వర్గాల్లో ఉన్న ఉప కులాలను కూడా చేనేత కార్మికులుగా గుర్తించాలి అని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల చేయూత ఒక్క చంద్రబాబు ద్వారానే సాధ్యం అని తెలిపారు. బుచ్చిరెడ్డి పాలెంలో గతంలో 500 పైగా మగ్గాలు ఉంటే నేడు 50 కూడా లేవు అని అందుకు కారణం ఈ వైసీపీ ప్రభుత్వమే అని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బండ్ల కొండయ్య, తాళ్ల స్వామి, బిసి నాయకులు బత్తలహరికృష్ణ, చేముకుల కృష్ణ చైతన్య, మయూరి, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు రూరల్‌లో వైసీపీకి భారీ షాక్

- కోటంరెడ్డి సోదరుల సమక్షంలో టీడీపీలో చేరిన కీలక నేత చెవిరెడ్డి అశోక్ రెడ్డి, 23వ డివిజన్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ సందీప్
- వరుస చేరికలతో మరింత బలోపేతమవుతున్న తెలుగుదేశం పార్టీ: నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్ రెడ్డి





నెల్లూరు చైతన్యరథం : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. 24వ డివిజన్ పరిధిలోని కనుపర్తిపాడు గ్రామానికి చెందిన చెవిరెడ్డి అశోక్ రెడ్డి ఆయన అనుచరులు వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో చెవిరెడ్డి అశోక్ రెడ్డి, 23వ డివిజన్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ సందీప్‌లను కండువా వేసి కోటంరెడ్డి సోదరులు సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో పార్టీలో చేరిన చెవిరెడ్డి అశోక్ రెడ్డికి పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు మా కుటుంబ సభ్యులే.. వారందరికి అన్నిరకాలుగా నా ప్రోత్సహం ఎప్పుడూ ఉంటుంది అని కోటంరెడ్డి అన్నారు.

తెలుగుదేశం పార్టీలో గత 15 రోజులుగా వరుసగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున నూతనంగా పలువురు నేతలు, కార్యకర్తలు చేరుతున్నారని కష్టకాలంలో తనకు అండగా ఉన్న ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుంటానని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరేందుకు పెద్ద ఎత్తున వైసీపీ నేతలు సంసిద్ధంగా ఉన్నారని రాబోయే రోజుల్లో ముఖ్యమైన నేతలందరూ పార్టీలో చేరుతామని చెబుతున్నారని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా టీడీపీ జనసేన కూటమిని రాష్ట్రస్థాయిలో గెలిపించి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆరవ శ్రీనివాసులు, వేల్పుల అజయ్ కుమార్, హృదయ్ కుమార్, కలికి శేషారెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు, పులి హరికృష్ణ, ఉయ్యాల జగన్, సాయి ప్రసాద్, వడ్లమూడి సుమన్, దుగ్గిశెట్టి కోటేశ్వర రావు, చెందులూరు సుధాకర్, సొలమయ్యా, గుండాల మస్తాన్, చెక్కిరాల రాము, దేవరాల శశిధర్, మస్తాన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శ్రీనాధ్ రెడ్డి, ప్రసాద్, ఇనుమడుగు పెంచలయ్య, రమేష్, రవి, టి.రవి, సతీష్, ప్రభాస్, సుకుమార్, భాస్కర్, హరి కృష్ణ, శ్రీకాంత్, చైతన్య, రవి కుమార్, జ్యోతిష్, అశోక్, రవి కుమార్, మునీర్, రవిచంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ సాబీర్ ఖాన్, టీడీపీ నాయకులు మేకల మధు, నేలపూడి సుధాకర్, చిన్న మల్లికార్జున, బాపూజీ, సికార భాస్కర్, వెంకటేశ్వర్లు, రమణయ్య, ప్రసాద్, వెంకట రమణయ్య, జి. అశోక్, పి. ఉదయ్, డి. అశోక్, నరేష్, శ్రీనాథ్, చైతన్య, అసిఫ్, సాహుల్, బాబు, కరుణ, నవీన్, దేవేంద్ర, హన్సర్, అశోక్, మల్లికార్జున్, కోటి, మహేంద్ర, కిరణ్, సుబ్బరమ్, సన్నీ, ఇస్సాక్, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# న్యాయస్థానాల తీర్పును గౌరవించే సంస్కృతి లేదా జగన్ రెడ్డి?

తానూ కూర్చున్న నావ మునుగి పోతున్న దశలో ఎంతటి ధైర్యశాలికైనా గుండెలు జారిపోతుంటాయి. దిక్కుతోచని స్థితిలో పడిపోతాడు. తానూ పెద్ద నాయకుడినని గొప్పలు చెప్పుకునే జగన్ రెడ్డి పరిస్థితి ఇలాగే ఉంది.రానున్న ఎన్నికలకు ముందే జగన్ రెడ్డి తన ఓటమి అంగీకరిస్తున్నట్టు కనిపిస్తోంది.ఓటమి భయం వెంటాడుతున్న వేళ జగన్ ఆయన లో క్రూరత్వం బయటకు వచ్చింది. క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిణామాలు జగన్ రెడ్డిని భయకంపితుణ్ని చేస్తున్నట్టున్నాయి. లోకేశ్ యువగళం పేరిట చేపట్టిన పాదయాత్రకు అనూహ్య స్పందన రావడం, అదే సమయంలో చంద్రబాబు చేపట్టిన ప్రాజెక్టుల పరిశీలన, భవిష్యత్‌కు భరోసా కార్యక్రమానికి భారీగా ప్రజలు తరలి రావడంతో జగన్ శిభిరం కలవరపాటుకు గురిఅయింది. దీంతో దిక్కు తోచక చంద్రబాబు బయట ఉండి ప్రజల్లోకి వెళితే ప్రమాదం అని గుర్తించిన జగన్‌రెడ్డి ప్రభుత్వం సిఐడి పోలీసు వ్యవస్థను తన జేబు సంస్థగా మార్చుకొని చంద్రబాబుపై వాస్తవ, అవాస్తవాలతో సంబంధమే లేకుండా కేసులు మీద కేసులు పెడుతున్నది. ఆ ఆరోపణ పది నెలల క్రితం అయినా, పదేళ్లనాటిదా అన్నది విషయమే కాదు. కేసు అంటూ పెడితే బెయిల్ రాకూడదు. ఒక వేళ వచ్చినా కనీసం నెలకు పైగా జైలులో ఉండేలా చూడాలని తాడేపల్లి ప్యాలెస్ అరాజకీయ కుతంత్రాన్ని అమలు చేస్తున్నది. అధికార పక్షం తప్పులను ఎండగడుతున్న నాయకులు అయితే చాలు. క్షేత్ర స్థాయిలో ప్రతిపక్ష రాజకీయ ఉధ్యమ ఊసే ఉండకూడదు. ఇదే లక్ష్యంగా ప్రతిపక్ష నేతలను పోలీసస్టేషన్లు, కోర్టుల చుట్టూ తిప్పడమన్న కార్యాచరణను జగన్ ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తోంది.ఇక్కడే తాడేపల్లి ప్యాలెస్ తన ఫ్యాక్షన్ బుర్రకు పదునుపెట్టింది. ప్రత్యర్థులను భౌతికంగా హతమార్చడం. వీలుకాకుంటే శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా నిర్వీర్యం చేయడం అన్న సూత్రాన్ని సీఐడీ, కొద్దిమంది పోలీస్ అధికారుల సాయంతో అమలు చేస్తున్నారు. ప్రధానంగా టీడీపీ అధినేత చంద్రబాబునే లక్ష్యంగా చేసుకుంది. స్కిల్ కేసులో ఇరికించి జైలుకు పంపించడంతో ఊరుకోకుండా ఫైబర్‌నెట్, ఐఆర్‌ఆర్, మద్యం, ఇసుక పై కేసులు పెట్టారు. దీంతో చంద్రబాబు భవిష్యత్ భరోసా యాత్రతో పాటు యువగళం పాదయాత్ర ఆగిపోయింది. ఈ మొత్తం వ్యవహారంలో చంద్రబాబుకు అవినీతి మరక అంటడం మాట అటుంచి పాలకపక్షం కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తోందని ప్రజలు బలంగా నమదంతో ఒక అడుగు వెనక్కు వేసినట్లు కనిపించినా రెట్టించిన కేసులతో మరింత దూకుడుగా వ్యవహరించాలని తాడేపల్లి ప్యాలెస్ నిర్ణయించినట్లు వారు పెడుతున్న వరస కేసుల ద్వారా అర్థం అవుతుంది. రాష్ట్ర, జిల్లా, మండల, పంచాయతీ స్థాయి నేతలను వరుస కేసులతో ఉక్కిరిబిక్కిరి చేయాలన్న ఆలోచనతో పాత కేసుల చరిత్రను జల్లెడపడుతున్నారు. చంద్రబాబు ను అరెస్టు చేసి ఎన్నికల్లో పోటీ లేకుండా చేయడం ద్వారా మరోసారి అధికారాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా జగన్ రెడ్డి పావులు కదుపుతున్నట్లు అర్థం అవుతుంది. కాబట్టి తెలుగునేలపై ఈ అరాజకీయ సంస్కృతిని తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రజలపై వుంది.

జగన్ హయాంలో నాలుగున్నరేళ్లుగా జరుగుతున్న అరాచకాలు, అక్రమాలు, ఇసుక, మద్యం దోపిడీ, అస్మదీయ సంస్థలకు పనులు, భూముల పందేరంపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో దీని నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు అవినీతి మకిలిని చంద్రబాబుకు కూడా అంటించడం ద్వారా రాజకీయంగా లబ్ధిపొందే ఎత్తుతోనే తాజాగా ఇసుక, మద్యం కేసులను ఆయనపై పెట్టించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రబాబును అవినీతి ఆరోపణలపై జైలుకు పంపితే రాజకీయంగా తనకు ఎదురే ఉండదన్నది జగన్ వ్యూహంగా కనిపిస్తుంది. చంద్రబాబును స్కిల్ డెవల్‌మెంట్ కేసులో ఇరికించి రాజమండ్రి జైలుకు పంపారన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లోనే కాకుండా సామాన్యుల్లోనూ ఏర్పడిండటమే కాకుండా బెయిల్ మంజూరుచేస్తూ చంద్రబాబుపై ఆరోపణలే కానీ ఆధారాల్లేవని హైకోర్టు చేసిన వ్యాఖ్యలతో జగన్ రెడ్డికి దిక్కు తోచడం లేదు. చంద్రబాబును అసెంబ్లీ ఎన్నికల వరకు జైల్లోనే ఉంచాలని ఎడాపెడా కేసులు పెడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వ్యూహం రివర్స్ అయింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అనారోగ్య కారణాలపై చంద్రబాబుకు షరతులతో నాలుగు వారాలపాటు మధ్యంతర బెయిల్ ఇవ్వడాన్ని తట్టుకోలేక పోతున్నజగన్ అండ్ కో ఇప్పుడు హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడమే గాక ఆయన రాజకీయ కార్యకలాపాలపై ఆంక్షలు ఎత్తివేయడం వారికి మింగుడు పడక హైకోర్టు పై విషం కక్కుతున్నారు. స్కిల్ కేసులో చంద్రబాబు ప్రమేయం ఉందని నిరూపించే ఒక్క ఆధారం సీఐడీ చూపలేకపోవడం, సిఐడి దర్యాప్తునే తప్పు పట్టే విధంగా హైకోర్టు వ్యాఖ్యానించడంతో వారి కాళ్ళ కింద భూమి కంపించింది. చంద్రబాబుపై రాజకీయ కక్షతోనే తప్పుడు కేసులు పెడుతున్నారని ఇప్పటికే ప్రజల్లోకి బలంగా వెళ్లడంతో పాటు చంద్రబాబుకు బెయిల్ ఇస్తూ హైకోర్టు చేసిన వ్యాఖ్యలతో జగన్ గ్యాంగ్ కోర్టునే తప్పుబట్టేలా ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, అదనపు అడ్వకేట్ జనరల్ ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరింత ఇరకాటంలో పడేశాయి. అందుకే తీర్పు వెలువడిన వెంటనే సజ్జల మీడియా ముందుకొచ్చి చంద్రబాబుకు సాధారణ బెయిల్ మాత్రమే వచ్చిందని, నిర్దోషిగా మాత్రం బయటకు రాలేదని, ప్రజలు ఈ విషయంలో ప్రజలు మరో విధంగా అర్థం చేసుకోవద్దని వేడుకొన్నారు. చంద్రబాబు తప్పు చేయలేదని కోర్టు ప్రకటించినట్లుగా ప్రజలు అపోహ పడొద్దని కోరారు. హైకోర్టు వ్యాఖ్యలు జగన్ శిబిరాన్ని ఎంత ఆందోళనకు గురిచేశాయో సజ్జల మాటల్లో అర్థం అయింది. అందుకే వేంటనే బెయిల్ ఉత్తర్వులను రద్దుచేయాలని జగన్ ప్రభుత్వం ఆగమేఘాలపై బెయిల్ నిలుపుదల చెయ్యాలని సుప్రీం కోర్టుకు వెల్లింది. హైకోర్టు తన పరిధిన దాటింది అంటూ పిటిషన్‌లో ఆరోపించింది. పైకి ఇంతకాలం చంద్రబాబు జైల్లో ఉన్నా బయట ఉన్నా ఒక్కటేనని మేకపోతు గాంభీర్యం ప్రదర్శించిన జగన్ రెడ్డి ఆయన ముఠా చంద్రబాబు బెయిల్ రావడంతో ఒక్కసారిగా ఆర్తనాదాలు చేస్తున్నారు. చంద్రబాబుపై మోపిన తప్పుడు కేసులకు ఆధారాలు చూపించలేక తెల్ల మొహం వేసి హైకోర్టుతో చివాట్లు తిన్న వెదవలు న్యాయస్థానాలను, న్యాయ మూర్తులను తప్పుపడుతున్నారు. రాజకీయ కక్ష సాధింపుల కోసం జగన్ రెడ్డి తప్పుడు కేసులు పెట్టి ప్రతిపక్షాన్ని అణచి వెయ్యడానికి ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారు. జగన్ ముఠాకి న్యాయస్థానాల తీర్పును గౌరవించే సంస్కృతీ లేదు. జగన్ రెడ్డి,ఆయన గ్యాంగ్ ఎన్ని కుట్రలు చేసినా చివరికి న్యాయమే గెలిచింది.

## వైసీపీ పాలనలో బీసీల అభివృద్ధి శూన్యం

**- బీసీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం**

**- కలసికట్టుగా సంకీర్ణ ప్రభుత్వాన్ని సాధించుకుందాం**

**- రౌండ్ టేబుల్ సమావేశంలో టీడీపీ, జనసేన నేతల స్పష్టీకరణ**

మదనపల్లె (చైతన్యరథం): వైసీపీ పాలనలో బీసీల అభివృద్ధి శూన్యమంటూ టీడీపీ, జనసేన నేతలు ఆరోపించారు. మదనపల్లె పట్టణం బుగ్గకాలువలోని ఎన్వీఆర్ కళ్యాణ మండపంలో శుక్రవారం టీడీపీ బీసీ విభాగం ఆధ్వర్యంలో బీసీలకు ప్రభుత్వ నమ్మకద్రోహంపై కుల, ప్రజా సంఘాలు, అఖిలపక్షాలతో టీడీపీ, జనసేన నేతలు రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. కాగా తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాజంపేట పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో బీసీల అభివృద్ధి శూన్యమన్నారు. జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో పదవులు, రిజర్వేషన్లు, హక్కులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పైగా దాడులు, హత్యలు చేయించడంతో పాటు అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిందని వాపోయారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించి బీసీల అభివృద్ధికి దోహదపడిన ఏకైక వ్యక్తి చంద్రబాబు ఒక్కరేనని కొనియాడారు. టీడీపీతోనే బీసీల అభివృద్ధి సాధ్యమన్నారు. మాజీ ఎమ్మెల్యేలు దొమ్మలపాటి రమేష్, షాజహాన్ బాషాలు




మాట్లాడుతూ బీసీల అణచివేతలో జగన్ ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 76 మందిని హత్య చేయడంతో పాటు రూ.75 వేల కోట్లు సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారని విమర్శించారు. రాజంపేట పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. బీసీలు ఏకమై జగన్ ప్రభుత్వాన్ని ఓడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దొమ్మలపాటి రమేష్ , తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం చిన్నబాబు, షాజహాన్ బాషా, రమేష్ రెడ్డి, జనసేన నాయకులు రాందాస్ చౌదరి, పర్వీన్ తాజ్ , పార్లమెంట్ బీసీ అధ్యక్షులు సురేంద్ర యాదవ్, మొడెం సిద్ధప్ప, తులసీదర్, తదితర బీసీ నాయకులు, కులసంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలత్తూరు రోడ్డు గుంతలలో పేపర్ పడవులతో టీడీపీ విన్నూత్న నిరసన!



సత్యవేడు చైతన్యరథం: మండలంలోని ఆలత్తూరు గుంతల రోడ్డులో పేపర్ పడవలతో టీడీపీ నాయకులు శుక్రవారం విన్నుతన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు సుధాకర్ నాయుడు గ్రంథాలయ మాజీ చైర్మన్ కన్నయ్య నాయుడు మాట్లాడుతూ శ్రీకాళహస్తి తడ రోడ్డు నుంచి ఆలత్తూరు, పి వీ కండ్రిగ, పుత్తేరి పంచాయతీలు, 17 గ్రామాలకు ఈ రోడ్డు మార్గమే ఉపయోగంలో ఉందన్నారు, అయితే ఈ రోడ్డుపై రెండు నుంచి మూడు అడుగుల లోతు గుంతలు పడటంతో వాహనదారులు రాకపోకలు కొనసాగించాలంటే నరకయాతన పడుతున్నారని తెలిపారు. ఈ రోడ్డు గుంతలమయం అవడానికి కారణం ప్రతిరోజు 40 నుండి 60 టన్నుల బరువుతో మెటల్ ను టిప్పర్లు సుమారు రోజుకు100 టిప్పర్లు తిరగడంతో రోడ్డు గుంతల పడి అద్వానంగా తయారయింది అన్నారు, అధికారులు మెటల్ రాయల్టీ వసూలు మాత్రం చేస్తున్న కనీస మరమ్మత్తులు చేపట్టకపోవడం దారుణమన్నారు,



## వైసీపీ మాఫియా రాజ్యంలో ప్రజల భవిష్యత్తు నాశనం

**సోమిరెడ్డికి కృష్ణపట్నంలో బాబు ష్యూరిటీ కార్యక్రమానికి ఘనస్వాగతం పలికిన స్థానికులు**

సర్వేపల్లి (చైతన్యరథం): సహజ వనరులను, ప్రభుత్వ, ప్రజల ఆస్తులను దోచేస్తూ సైకో ప్రభుత్వం రాష్ట్ర ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని, వైసీపీ మాఫియా రాజ్యంలో మీ భవిష్యత్తు... మరీ ముఖ్యంగా మీ పిల్లల భవిష్యత్తు నాశనం అయ్యిందని, ఈ పరిస్థితుల్లో మళ్లీ నవ్యాంధ్రలో మీ అందరి సహకారంతో వెలుగులు నింపడానికి టీడీపీ తలపెట్టిన "బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో మీ భాగస్వామ్యం, సహకారం కావాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం ముత్తుకూరు మండలం కృష్ణపట్నం, ఆర్కాట్ పాలెం, రామ్ నగర్‌లో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహించారు. స్థానిక నాయకులు, మత్స్యకారులు సోమిరెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలకు పరిష్కారం చూపేందుకు.... మీ కష్టాలు, బాధలు, సమస్యలు దృష్టిలో పెట్టుకుని "భవిష్యత్తుకు గ్యారెంటీ" పేరుతో పథకాలను తెలుగుదేశం పార్టీ ప్రకటించిందన్నారు. రాష్ట్ర నిర్మాణంలో మహిళలు కీలక పాత్రను పోషిస్తున్నారని, అయినా ఆర్థిక స్వయం పరిపుష్టి లేక వారి శక్తి యుక్తులు పూర్తిస్థాయిలో వినియోగపడటం లేదన్నారు. మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడేటట్లు చేస్తూ.... వారి బిడ్డలను ప్రయోజకులుగా తీర్చిదిద్దడానికి వీలుగా ఈ పథకాన్ని రూపొందించాము. ఇందులో భాగంగా నాలుగు పథకాలు అందిస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం: ప్రతి బిడ్డను చదివించేందుకు ఒక్కొక్కరికి రూ 15,000 చొప్పున... ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఆర్థిక సహాయం అందిస్తాం. ఆడబిడ్డ నిధి: 18 పైబడి 60 సంవత్సరాల లోపు వయసున్న ప్రతి మహిళకు నెలకు రూ.1,500ల ఆర్థిక సహాయం అందజేస్తాం. ఉచిత బస్సు ప్రయాణం: ఉద్యోగ, ఉపాధి, ఇతర అవసరాల నిమిత్తం ప్రయాణించేందుకు ఆడపడుచులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తాం. వైసిపి ప్రభుత్వ అరాచకాలను వివరిస్తూ వీటన్నిటి నుంచి విముక్తి కలిగించేందుకు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అంటూ తమ ప్రభుత్వం చేపట్టనున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు ఆయన వివరించారు.

## రెట్టించిన ఉత్సాహంతో యువగళం...

# జగన్ రెడ్డి ఓటమి ఖాయం

- యువగళం పాదయాత్ర విజయవంతానికి నేతలంతా కృషి చేయాలి
- ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నేతలతో పత్తిపాటి పుల్లారావు సమావేశం



**పశ్చిమగోదావరి (చైతన్యరథం):** రెట్టించిన ఉత్సాహంతో పున:ప్రారంభం కాబోతున్న యువగళం సునామీలో వైసీపీ ప్రభుత్వం కొట్టుకుపోవడం, జగన్ ఓటమి పాలవడం ఖాయమని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఎలాంటి తప్పు చేయనీ తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అక్రమకేసులు పెట్టి అరెస్టు చేసిన రోజే జగన్ ఓటమి భయం బయట పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. 54 రోజులు జైల్లో పెట్టారు. తర్వాత కూడా హైకోర్టు ఆధారాలు ఎక్కడంటే బిక్కమొకం వేయడంతో కుట్రలన్నీ ప్రజలకు అర్థమయ్యాయి, తగిన శాస్తి చేసేందుకు వాళ్లంతా సిద్ధంగా ఉన్నారని జగన్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ జోన్–2 ఇన్‌ఛార్జిగా ఉన్న ప్రత్తిపాటి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పార్టీ సమావేశం సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. 3 జిల్లాల పార్టీ అధ్యక్షుల సమక్షంలో యువగళం పాదయాత్ర పునఃప్రారంభం, బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఇంకా బాగా ప్రజల్లోకి తీసుకెళ్లడంపై ప్రధానంగా చర్చించినట్లు తెలిపారు. ఇంటింటికీ వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలు వివరించడం, ఓటరు జాబితా రూపకల్పనలో అప్రమత్తంగా ఉండి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవడంపైనా చర్చించారు. అధికార పార్టీ ఓటర్ల చేర్పులు, తొలగింపుల్లో భారీగా దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆరోపించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో జగన్ ప్రభుత్వం నవ్వులపాలైందని.. ఆ పార్టీ నాయకులే జగన్ తప్పు చేశాడు.. తమ భవిష్యత్తు ఏంటని ఆందోళనలో ఉన్నట్లు తెలిపారు. జగన్ తన చేతగానితనంతో ఏపీ పేరు చెప్పుకోవడానికి కూడా సిగ్గుపడే పరిస్థితి తెచ్చారన్నారు. యువతకు భవిష్యత్తు కనిపించట్లేదన్నారు. రైతులను గాలికి వదిలేశారు. డ్వాక్రా డబ్బులు కూడా వాడేసుకుని మహిళల్ని అభద్రతలోకి నెట్టేశారని ఆరోపించారు. యువత, రైతులు, మహిళలు సహా ప్రతిఒక్కరూ తీవ్ర నైరాశ్యంలో ఉన్నారన్నారు. మీ బిడ్డనంటూ జగన్ చెప్పుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు కూడా జగన్‌రెడ్డిని నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ ప్రభుత్వం పట్ల అన్నివర్గాల్లో నిరాశ నిస్పృహలు నెలకొన్నాయని అన్నారు. ప్రభుత్వం ఎన్నికుట్రలు చేసి చంద్రబాబును అరెస్టు చేసినా, యువగళానికి అడ్డంకులు సృష్టించినా, దొంగ కేసులు పెట్టి టీడీపీ కార్యకర్తలను వేధించినా.. ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలు ఎన్నికలెప్పుడు వస్తాయా అని ఎదురుచూస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలు తరలింపు ముమ్మాటికీ కోర్టు ధిక్కరణే!

- ఉత్తరాంధ్ర భూముల్ని దోచుకోవడం కోసమే విశాఖ జపం
- మండిపడ్డ టీడీపీ నేత మన్నవ సుబ్బారావు



**గుంటూరు (చైతన్యరథం):** ప్రభుత్వ కార్యాలయాలు విశాఖకు తరలింపు ముమ్మాటికీ కోర్టు ధిక్కరణే అని మన్నవ సుబ్బారావు అన్నారు. బృందావన్ గార్డెన్స్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి విశాఖ రాజధాని పేరుతో దొడ్డిదారిన ప్రభుత్వ కార్యాలయాలను తరలించడం ప్రజలను వంచించడమే అవుతుందన్నారు. విశాఖలో ఉన్న విలువైన భూముల్ని కాజేయడానికే జగన్ రెడ్డి ఉత్తరాంధ్ర జపం చేస్తున్నారు తప్ప ఆయనకు ఉత్తరాంధ్రపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. ఇప్పటికే మూడు రాజధానుల ముసుగులో అమరావతిని నాశనం చేశారని, రాజధాని అంశంపై న్యాయస్థానాల్లో విచారణ జరుగుతున్నప్పుడు కార్యాలయాలను తరలించడం న్యాయస్థానాలను కించపరచడమే అవుతుందన్నారు.

రాజధానిని అమరావతిలోనే కొనసాగించాలని, ప్రభుత్వ కార్యాలయాలను తరలించవద్దని హైకోర్టు స్పష్టం చేసినప్పటికి జగన్ రెడ్డి మూర?ంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అమరావతి రాజధానిని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని ఆనాడు ప్రతిపక్ష నేత హెూదాలో జగన్ రెడ్డి చెప్పలేదా? ఇప్పుడు ప్రజల మధ్య వైషమ్యాలు పెంచి రాజకీయ లబ్ధి పొందడానికి కుట్ర పన్నారు. మూడు రాజధానుల ముసుగులో జగన్ రెడ్డి చేస్తున్న అరాచకాలకు ప్రజలు చరమగీతం పాడతారని మన్నవ సుబ్బారావు హెచ్చరించారు.

## రైతుల కష్టాలను తీర్చడం కోసం తుంగభద్ర డ్యామ్ అధికారులను కలసిన కోట్ల సుజాతమ్మ



**ఆలూరు (చైతన్యరథం):** రైతుల సాగునీరు, తాగునీరు కష్టాలను తీర్చడం కోసం తుంగభద్ర డ్యామ్ అధికారులను మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, రైతులు కలిసి వినతిపత్రం అందించడం జరిగిందని ఆమె తెలిపారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో.. ఆంధ్ర, కర్ణాటక రెండు రాష్ట్రాల ప్రజల జీవనాడి అయిన తుంగభద్ర డ్యాంలో నీరు రోజురోజుకు తగ్గిపోతున్న నేపత్యంలో ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో రైతులు పంటలు లేక ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఏర్పడకూడదన్నారు. అలాగే మన రాష్ట్రంలో తుంగభద్ర పరివాహక ప్రాంత ప్రజలకు, రైతులకు త్రాగు, సాగునీటి కోసం చాలా కష్టమవుతుందని. సుజాతమ్మ, రైతులతో కలిసి కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్‌ను సందర్శించి తుంగభద్ర డ్యామ్ అధికారులు సెక్రెటరీ, ఎస్ఈ, జేఈ లను కలసి ప్రజల సమస్యలను వివరించి మెమోరాండం ఇవ్వడం జరిగింది. సుజాతమ్మ అభ్యర్థన మేరకు అధికారులు కూడా సానుకూలంగా స్పందించి తప్పకుండా ప్రజలకు త్రాగు, రైతులకు ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు ఇబ్బంది లేకుండా నీటిని అందిస్తామని హామీ ఇవ్వడంతో అక్కడున్న రైతులందరూ చప్పట్లతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గ, తుంగభద్ర పరివాహక ప్రాంత ఆంధ్ర రైతులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు , ఆలూరు తాలూకా టీడీపీ వివిధ మండలాల సీనియర్ నాయకులు,కార్యకర్తలు ప్రస్తుత టీడీపీ,ఎంపీటీసీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు అలాగే ప్రస్తుతం వివిధ హెూదాలో ఉన్న టీడీపీ నాయకులు టీడీపీ అనుబంధ సంఘాలు నాయకులు, నందమూరి, నారా, కోట్ల అభిమానులు, యూత్ సంఘాల నాయకులు అందరూ పెద్దఎత్తున పాల్గొనడం జరిగింది..

## వైసీపీ పాలనలో కాపులకు తీవ్ర అన్యాయం!

- 5శాతం రిజర్వేషన్ తొలగించి తీరని ద్రోహం
- కాపు కార్పొరేషన్ నిర్వీర్యం
- వచ్చే ఎన్నికల్లో జగన్‌కు బుద్ధి చెప్పాలని కాపుదళం నాయకులు పిలుపు



**మంగళగిరి (చైతన్యరథం) :** కాపులకు ముఖ్యమంత్రి జగన్ తీవ్ర అన్యాయం చేస్తున్నారని మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కాపుదళం నాయకులు విమర్శించారు. శుక్రవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో కాపుదళం కన్వీనర్ రంగిశెట్టి నరేంద్ర (బాబి), రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, తాడేపల్లి పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు అన్నె కుసుమ విలేకరులతో మాట్లాడుతూ ఈ నాలుగున్నరేళ్ల జగన్ పాలనలో కాపులకు జరిగినంత అన్యాయం గత 40 ఏళ్లలో ఎప్పుడూ జరగలేదని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వం కాపులకు ఐదు శాతం రిజర్వేషన్లను కల్పించగా జగన్ వచ్చీ రావడంతోనే వాటిని రద్దుచేసి కాపులపట్ల తనకున్న ద్వేషాన్ని బహిరంగంగానే చాటుకున్నారని మండిపడ్డారు. అలాగే రాష్ట్రంలోనే పనిచేస్తున్న కాపు ఉద్యోగులకు ప్రధాన పోస్టులు దక్కనివ్వకుండా ఉద్దేశ్యపూర్వకంగా అణగ దొక్కుతూ తమ సామాజికవర్గం వారికే ప్రధాన పోస్టులను కేటా యిస్తున్నారని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో కాపులకు కల్పించిన ఐదు శాతం రిజర్వేషన్‌ని జగన్ నిలుపు చేయడంతో 14,343 మంది కాపు నిరుద్యోగులు సచివాలయాల్లో ఉద్యోగాలు కోల్పోయారన్నారు. కాపు కార్పొరేషన్‌కు చెందిన రూ.3,100 కోట్లను వైసీపీ ప్రభుత్వం మళ్లించి కాపులకు అన్యాయం చేసిందన్నారు. కాపు నేస్తాన్ని సగానికి తగ్గించి 1.2 లక్షల మందికి మాత్రమే అందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ కాపులను ఓటు బ్యాంకుగా వాడుకుని వదిలేసిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం ద్వారా 4,528 మంది కాపు విద్యార్థులకు లబ్ధి కలిగిందన్నారు. ఎన్టీఆర్ ఉన్నత విద్యా పథకం ద్వారా రూ.28.26 కోట్లతో 1,413 మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. ప్రతి జిల్లాలో రూ.5 కోట్ల వ్యయంతో కాపు భవన్స్ నిర్మాణం చేస్తే జగన్ రెడ్డి వాటిని నిలిపేశారన్నారు. కాపులకు ఇంత అన్యాయం జరుగుతుంటే ప్రభుత్వంలో ఉన్న కాపు నాయకులు తమ పదవులను కాపాడుకునే ప్రయత్నంలో ఉంటూ అన్యాయాలను ప్రశ్నించకపోవడం శోచనీయమన్నారు. కాపులకు అన్యాయం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి కాపులు నిర్ణయించుకున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం మూల్యాన్ని చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో తాడేపల్లి మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు బొర్రా కృష్ణవందన, తోట సాంబశివరావు, ఆకుల ఉమా మహేశ్వరరావు, గాదె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో టీడీపీ నాయకులతో సమావేశం,అన్నాక్యాంటీన్ ప్రారంభోత్సవం



**పి గన్నవరం (చైతన్యరథం):** బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజవర్గం పి గన్నవరం మండలం పి గన్నవరం డొక్కా నాథ్ బాబు తోటలో టీడీపీ క్లస్టర్, జనసేన పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరము వాడ్రెవు పల్లి గ్రామంలో అన్నా క్యాంటీన్‌ను ప్రారం భించిన బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షురాలు టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు , రెడ్డి సుబ్ర హ్మణ్యం, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, ఈ గన్నవరం నియోజకవర్గం టు మెన్ కమిటీ నామన రాంబాబు, డొక్కా నాదు బాబు, జనసేన నాయకులు మద్ద చంటిబాబు, సరిగనీడి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 46వ వార్డులో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

- నగర అధ్యక్షులు పి నాగరాజ్ యాదవ్



**కర్నూల్ (చైతన్యరథం):** భవిష్యత్తు గ్యారంటీ "కార్యక్రమంలో 46వ వార్డు పర్యటనలో కర్నూల్ తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు పి నాగరాజ్ యాదవ్ వార్డు ఇన్చార్జులు కార్పొరేటర్లు ,భూత్ ఇన్చార్జిలు, ఇతర సీనియర్ నాయకుల,మహిళా నాయకులు పాల్గొన్నారు. నాగరాజు మాట్లాడుతూ.. నగరంలో 18వ రోజు కార్యక్రమంలో ఈ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీలోని సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూరీ సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లని, 18 ఏళ్ల నిండిన మహిళలకు నెలకు 1500 రూపాయలు నగదని, నిరుద్యోగులకు యువగళం నిధి కింద 3000 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని ఇటువంటి ఇంకా ఎన్నో మంచి పథకాలు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని చేసుకుంటే మన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని మీరే ఆలోచించుకొని మంచి నాయకులకు ఓటేసి గెలిపించాలని మన టీజీ భరత్‌ని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే మన నగరం అభివృద్ధి అవుతుందని తెలియజేశారు.

# జగన్ పాలనలో నాలుగున్నరేళ్లగా దళిత విద్రోహ చర్యలు

- శ్రీకాకుళంలో ఎమ్.ఎస్.రాజు ఆధ్వర్యంలో దళిత శంఖారావం
- రాజకీయ లబ్దికోసం దళితుల్ని బలిపెడుతున్నాడని మండిపాటు



**శ్రీకాకుళం (చైతన్యరథం):** రాష్ట్రంలో నిత్యం దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు, హత్యాచారాలు ధమనకాండలకు దళిత వ్యతిరేఖ నిర్ణయాలకు నిరసనగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ అధ్యక్షులు ఎమ్.ఎస్ రాజు ఆధ్వర్యంలో తలపెట్టిన దళిత శంఖారావం శ్రీకాకుళం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో దళితశంఖారావం సమావేశం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్ఎస్ రాజు, మాజీమంత్రి కొంద్రు మురళి, మాజీ స్పీకర్ జాతీయ పార్టీ ఉపాధ్యక్షురాలు ప్రతిభ భారతి, శ్రీకాకుళం పార్లమెంట్ అధ్యక్షులు కూన రవి కుమార్, నరసన్నపేట మాజీ శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి, మాజీ శాసన సభ్యులు గుండ లక్ష్మి దేవి, ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు మట్ట పురుషోత్తం, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోర సురేష్, వివిధ విభాగాలలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ అధ్యక్షులు ఎమ్.ఎస్ రాజు మాట్లాడుతూ... నాలుగున్నరేళ్లలో జగన్‌రెడ్డి అనేక దళిత విద్రోహ చర్యలకు పాల్పడ్డారని, దానిపై దళితుల్లో తీవ్రమైన వ్యతిరేకత పెరిగిందన్నారు. తన రాజకీయ లబ్దికోసం దళితులను బలిపెట్టడానికి కూడా జగన్ రెడ్డి సిద్దమయ్యాడు. అంబేద్కర్ విదేశీ విద్యపై లోకేష్ అనని మాటలను వక్రీకరించి దుష్ప్రచారం చేయాలని కుట్రపన్నారు. లోకేష్ బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసరడంతో జగన్ అండ్ కో తోకముడిచి పరారయ్యారని అన్నారు.

**దళితులకు నమ్మక ద్రోహం**

4 లక్షల మంది దళిత సోదరులకు టీడీపీ హయాంలో ఉపాధి కల్పించిన ఎస్సీ కార్పొరేషన్‌ను వైసీపీ నిర్వీర్యం చేసిందన్నారు. దళిత బిడ్డలు విదేశాల్లో విద్యనభ్యసించే ందుకు తీసుకొచ్చిన అంబేద్కర్ విదేశీ విద్యాపథకాన్ని నాలుగేళ్లుపాటు అటకెక్కించి, అంబేద్కర్ పేరు తొలగించి.. జగన్‌రెడ్డి విదేశీ విద్యగా మార్చి అంబేద్కర్ ను అవమానించారని అన్నారు. నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఎస్సీలకు ఇచ్చే రుణాలపై తెలుగుదేశం పార్టీ మొదటి ఏడాది నుంచే సబ్సిడీ అమలు చేస్తే జగన్ రెడ్డి మొదటి రెండేళ్లు తొలగించి మూడవ ఏట నుంచి అమలయ్యేలా మార్చి వారి సాధికారతపై దెబ్బకొట్టారని అన్నారు. వ్యవసాయ భూమి ఉండటం భవిష్యత్తుకు ఒక భరోసా. సొంత భూమి ఆత్మగౌరవాన్ని పెంచుతుంది. దళితులు ఆత్మ గౌరవంతో సగర్వంగా బ్రతికేందుకు తెలుగుదేశం ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం (ల్యాండ్ పర్చేజింగ్ స్కీము) తీసుకొస్తే జగన్ రెడ్డి దాన్ని రద్దు చేసి దళితుల్ని మోసం చేశారని అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖాల్లో ఖాళీగా ఉన్న 50 వేల బ్యాక్‌లాగ్ పోస్టుల ను భర్తీ చేయలేదని, దళిత బిడ్డలు సైతం కార్పొరేట్ విద్య అభ్యసించేందుకు చంద్రబాబు నాయుడు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ తీసుకొస్తే జగన్‌రెడ్డి దాన్ని రద్దు చేశాడని ఎమ్.ఎస్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**జగన్ సలహాదారులుగా దళితులు పనికిరాలేదా?**

"7748 మంది దళిత యువకులు ప్రయోజనం పొందిన ఇన్నోవా కార్ల పథకం రద్దు చేసిన దళిత ద్రోహి జగన్ రెడ్డి అని, ఎస్సీ, ఎస్టీ చెల్లిమ్మల వివాహానికి 'వైఎస్ఆర్ పెళ్లికానుక' రూ. లక్ష ఇస్తానని మ్యానిఫెస్టోలో చెప్పి ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. 15 దళిత నియోజకవర్గాల మధ్యనున్న అమరావతిలో దళిత రాజధానిని నీరుగార్చి రైతులను నిలువనా మోసం చేశారు. కోడికత్తి డ్రామాలో దళిత బిడ్డ శ్రీనివాస్ ను, ఆయేషా మీరా కేసులో దళిత బిడ్డ సత్యంబాబును ఏళ్ల తరబడి జైలుపాలు చేశారు. జంగారెడ్డిగూడెంలో జరిగిన కల్తీ మద్యం మృతుల్లో 12 మంది దళితులే. ప్రభుత్వ సలహాదారులు, రాజ్యసభ సభ్యుల నియామకంలో దళితులకు అన్యాయం. సలహాదారులుగా దళితులకు తగిన అర్హతలు లేదంటూ అసెంబ్లీ సాక్షిగా అవమానించారు."అని ఎమ్.ఎస్.రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నిన్నటి వరకూ గ్రావెల్... ఇప్పుడు ఇసుక..

- దోచుకోవటమే ప్రధాన లక్ష్యం
- సంకీర్ణ ప్రభుత్వం రాగానే తిన్నది మొత్తం కక్కిస్తాం
- అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరవాలి... లేదంటే కటకటాలే!

**మండపేట (చైతన్యరథం):** రామచంద్రాపురం నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు దోపిడీని తట్టుకోలేక ఆ నియోజకవర్గం నుండి తన్ని తరిమేస్తే రామచంద్రాపురం నుండి మండపేట నియోజకవర్గం వచ్చి పడ్డారని ఇక్కడా అదే దందాను కొనసాగిస్తున్నారని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు మండి పడ్డారు. స్థానిక రథం సెంటర్ నందు ఉన్న తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేశవరం నుండి రోజూ వేలాది లారీల అక్రమ గ్రావెల్ ను తవ్వుకుని బయట మార్కెట్ అమ్ముకుని కోట్లాది రూపాయల ప్రజాధనం ఏ రకంగా దోచేస్తున్నారో అందరికీ తెలుసున న్నారు. ఇవాల్టికి కూడా కేశవరంలో అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు జరుగుతున్నాయన్నారు. ఇదిలాఉండగా ఇవాల్టికి మూడు రోజుల నుండి కపిలేశ్వరపురం నుండి ఇసుక దోపిడి మొదలుపెట్టారన్నారు.

తోట త్రిమూర్తులు దోపిడీని భరించలేక రామచంద్రాపురం నియోజకవర్గం ప్రజలు అక్కడ నుండి తరిమేస్తే అధికార పార్టీలోకి చేరాలని ఆవేళ రామచంద్రాపురంలో ప్రోగ్రాం పెట్టుకున్నప్పుడు మా పార్టీలోకి రావద్దని లోకల్ వైకాపా నాయకులు చెప్పుతో కొట్టి బయటకు పంపితే ఆయన అధికార పార్టీకి కప్పం కట్టి మండపేట నియోజకవర్గం రావటం జరిగిందన్నారు. కపిలేశ్వరపురంలో గత మూడు రోజుల నుండి రాత్రింబవళ్ళు రోజుకి సుమారు 700 లారీలకు పైగా ఇసుక దోపిడి చేస్తున్నారన్నారు. ఇసుక తవ్వకాలకు పర్మిషన్ ఉందా? లేదా? ఉంటే పర్మిషన్ చూపించాలని అధికారులను అడిగితే జిల్లా కలెక్టర్ దగ్గర నుండి కపిలేశ్వరపురం తహశ్శిల్దార్ వరకు ఎవ్వరూ సమాధానం చెప్పటం లేదన్నారు. గ్రావెల్, ఇసుక నుండి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఈ దోపిడి దారుడు ఏ రకంగా దోపిడి చేస్తున్నారో అందరికీ తెలుసునన్నారు.




గ్రావెల్, ఇసుకను దోపిడి చేసి కొట్లాది రూపాయలు సంపాదించటానికికే తోట త్రిమూర్తులు మండపేట నియోజకవర్గం వచ్చారు తప్ప నియోజకవర్గ ప్రజలకు ఏమైనా చేద్దాం అన్న ఆలోచనే లేకుండా దోపిడియే ప్రధాన లక్షంగా పెట్టుకున్నారన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డం పెట్టుకుని ఏ రకంగా దోపిడి చేస్తున్నారో ఒక్కసారి అందరూ గమనించాలన్నారు. కేశవరం గ్రామంలో గడపగడపకు కార్యక్రమం మొదలుపెట్టి గ్రావెల్ దోపిడి చేశారని, అదే రకంగా కపిలేశ్వరపురం గ్రామంలో గడపగడపకు కార్యక్రమం మొదలుపెట్టి ఇసుక దోపిడి చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దోపిడి దారు దగ్గర నుండి దోచు కున్న మొత్తాన్ని ఆర్.ఆర్ యాక్టు క్రింద రికవరీ చేయటమే కాకుండా ఈ దోపిడీకి సహకరిస్తున్న అధికారులు అందరినీ కటకటాల వెనక్కి పంపుతామని ఎమ్మెల్యే హెచ్చరిం చారు. ఒకవేళ కపిలేశ్వరపురం గ్రామం నుండి తరలిస్తున్న ఇసుకకి మీకు ఎటువంటి సంబంధం లేకపోతే దానికి సంబంధించిన పర్మిషన్ లు ప్రెస్ వారికి చూపించాలని ఎమ్మెల్యే అన్నారు. ఇప్పటికైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అధికార యంత్రాంగం కళ్లు తెరచి ఇక్కడ జరుగుతున్న దోపిడీని ఆపుచేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వల్లూరి నారాయణమూర్తి, మందపల్లి దొరబాబు, చింతపల్లి రామకృష్ణ, సిద్దిరెడ్డి రామన్న, తదితర్లు పాల్గొన్నారు.

# టీడ్కో లబ్ధిదారులను నిండా ముంచిన జగన్ సర్కార్



- మౌలిక సదుపాయాలు కల్పనపై పెట్టని దృష్టి
- అసాంఘిక కార్యకలపాలకు అడ్డాగా టీడ్కో గృహాలు
- కడపలో టీడ్కో గృహాలను పరిశీలించిన టీడీపీ- జనసేన నేతలు

**కడప (చైతన్యరథం):** టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకుండా వైసీపీ సర్కారు నిలువునా ముంచేసిందని, తాగునీరు, రోడ్లు, కరెంటు, వీధి లైట్లు వంటి కనీస సదుపాయాలు కూడా కల్పించలేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ .శ్రీనివాసరెడ్డి, కడప ఇన్‌ఛార్జ్ ఆర్ మాధవి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ-జనసేన పార్టీల ఉమ్మడి కార్యాచరణలో కడప నగర శివారులో ఇప్పటికీ నిరుపయోగంగా ఉన్న టీడ్కో ఇళ్లను పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ... కడప నగరంలో టీడీపీ ప్రభుత్వం నిర్మించిన టీడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. నగరంలో ఉన్న టోడ్కో ఇళ్లు పూర్తిస్థాయిలో సిద్ధం కాలేదని, పలు చోట్ల ఇంటి నిర్మాణ సామగ్రిని దొంగలు ఎత్తుకెళ్తున్నారు. ఇళ్ల మధ్యలో పిచ్చి మొక్కలు పడి కాలనీలు అడవిని తలపిస్తున్నాయి. చాలా చోట్ల ఇళ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. మద్యం తాగడం, జూదం ఆడటంతో పాటు అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. జగన్ సర్కారు నిర్లక్ష్యం కారణంగా టిడ్కో ఇళ్లు నిరుపయోగంగా మారిపోయాయి. పలుచోట్ల గృహ ప్రవేశాలు చేయకనే నిర్మాణాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. అక్కడక్కడా ఇళ్లు అందుకున్న లబ్ధిదారులు కూడా నివాసం ఉండలేని పరిస్థితి. సరైన రోడ్లు, వీధి లైట్లు కూడా లేకపోవడంతో చీకటి పడిందంటే భయపడే పరిస్థితి. ఉందని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడ్కో ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని లేదంటే పెద్దఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యకు ముందుండి పరిష్కార మార్గం చూపిస్తా..!

- టీడీపీ-జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోతో ప్రజల్లోకి నల్లారి

**పీలేరు (చైతన్యరథం):** ప్రతి సమస్యకు ముందుండి పరిష్కార మార్గం చూపించి గ్రామానికి అభివృద్ధి పథంలో నడిపిస్తానని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఇంఛార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఆయన కలికిరి మండలం గజ్జెల వారి పల్లెలో గ్రామస్థులతో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. టీడీపీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలోని సంక్షేమాలు వివరించారు. టీడీపీ-జనసేన మరో ఉమ్మడి మ్యానిఫెస్టోతో ప్రజల్లోకి తెలుగుదేశంపార్టీ రానుందని అదికూడా ప్రజల్లోకి పెద్దఎత్తున ప్రచారం చేపడుతామని అన్నారు.



నల్లారి కుటుంబంపై మీరు చూపించే అభిమానం మరువలేనివని అన్నారు. వచ్చేఎన్నికల్లో ఓటువేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామానికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తూఅందరిని ఆదుకొంటానని భరోసా కల్పించారు.

## మాచాపురంలో బాబు ష్యూరిటీ కార్యక్రమం : డా బివి జయనాగేశ్వరెడ్డి

**ఎమ్మిగనూరు (చైతన్యరథం):** నందవరం మండలంలోని మాచాపురం గ్రామంలో పర్యటించి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ నాయకులతో కలిసి ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డా బివి జయనాగేశ్వరెడ్డి పాల్గొన్నారు. మాచాపురం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ..రాబోవు రోజులలో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ 6 పథకాల తో ప్రజలకు కలిగే మేలు గురించి అవగాహన కల్పించి, ఒక్కో ఇంటికి ఎంత మొత్తం లబ్ది చేకూర నుందో క్షుణ్ణంగా ప్రజలకు ఆయన వివరించారు.



# మహీధర్ రెడ్డిపై ఫైరైన ఇంటూరి

- మంత్రిగా ఉండి కందుకూరుకు ఏం చేశారు ?
- పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తానన్న మీ హామీ ఏమైంది...
- కొద్దిపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయం
- డంపింగ్ యార్డ్ సమస్యను ఇంకెప్పుడు పరిష్కరిస్తారు ?

**కందుకూరు (చైతన్యరథం):** పట్టణంలోని రోడ్ల దుస్థితి, మౌలిక వసతులు సరిగాలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయంపై తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే పై మండ పడ్డారు. పురపాలక శాఖ మంత్రిగా పనిచేసి కూడా, కందుకూరు పట్టణ అభివృద్ధి గురించి కూడా సరిగా పట్టించుకోలేదని మహీధర్ రెడ్డిని ఉద్దేశించి విమర్శలు చేశారు. బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని కందు కూరు పట్టణంలోని 25 వ వార్డు డి.వి.నగర్, గుర్రంవారిపాలెం ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం నిర్వహించారు. మినీ మేనిఫెస్టో పథకాలను వివరిస్తూ, ఇంటింటికి తిరిగి షూరిటీ బాండ్లను నాగేశ్వరరావు అందజేశారు. ఆయాచోట్ల సిమెంటు రోడ్లు లేకపోవడం, మట్టి రోడ్లపై గుంతలు ఏర్పడి నీళ్లు నిలిచి ఉండడం, అనేక చోట్ల సైడ్ కాలువలు లేకపోవడంపై ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు నాగేశ్వరరావుకి తెలిపారు. మహీధర్ రెడ్డి 2019 లో ఎమ్మెల్యేగా గెలిచాక తమ ప్రాంతానికి ఒక్కసారి కూడా రాలేదని, వైసీపీ ప్రభుత్వంలో తమ సమస్యలు పట్టించుకున్న వారే లేరని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. కొద్దిపాటి వర్షం కురిసినా, రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నయని తెలిపారు. వర్షాకాలంలో రోడ్లపై కనీసం నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందన్నారు. ముఖ్యంగా డంపింగ్ యార్డ్ కారణంగా తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్నామని స్థానికులు చెప్పారు. విపరీతంగా పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, కరెంటు చార్జీలతో బతుకు భారంగా మారిందని పలువురు మహిళలు నాగేశ్వరరావు గారితో చెప్పారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వంలో వేసిన సిమెంటు రోడ్లు తప్ప, వైసీపీ ప్రభుత్వంలో కొత్తగా చేసిందేమీ లేదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రిగా పనిచేసిన సమయంలో ఇతర వ్యవహారాలు చక్కబెట్టుకోవడం తప్ప కందుకూరు అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని విమర్శించారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని ఎన్నికలకు ముందు మహీధర్ రెడ్డి హామీ ఇచ్చిన సంగతిని



నాగేశ్వరరావు గుర్తు చేస్తూ, ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ఇంటింటికి తిరిగి అనేక మాయ మాటలు చెప్పిన ఎమ్మెల్యే, గడిచిన నాలుగున్నర ఏళ్లలో కనీసం వార్డుల్లో పర్యటించకుండా ముఖం చాటేసారని విమర్శించారు. డంపింగ్ యార్డ్ అంశాన్ని పరిష్కరించలేకపోవడం ఆయన వైఫల్యమే అన్నారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మిగిలిన రోడ్లన్నీ సీసీ రోడ్లుగా మారుస్తామని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈసారి ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. కందుకూరు నియోజకవర్గంలో ఈసారి అధికార పార్టీకి పరాభవం తప్పదని, అత్యధిక మెజారిటీతో గెలిచి చరిత్ర సృష్టిస్తామని నాగేశ్వరావు ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు గుర్రం మాల్యాద్రి, నాయకులు గుర్రం మల్లికార్జున, మురకొండ రామారావు, పెంట్రాల సుబ్బారావు, తొట్టెంపూడి వెంకటేశ్వర్లు, మాదాల మాలకొండయ్య, గొంది హరికృష్ణ, పొడపాటి సురేష్, పెంట్రాల అన్వేష్, నవులూరి మాలకొండయ్య, చిట్టాబత్తిన మాలకొండయ్య, కోమ్మి వెంకటేశ్వర్లు దివి హరినారాయణ, చల్లా శీను, ఉన్నం కొండలరావు పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, వడ్డేళ్ల రవిచంద్ర, షేక్ మున్నా, పొడపాటి మహేష్, చుండూరి శీను, ముచ్చు వేణు, చవిడిబోయిన వెంకటకృష్ణ, షేక్ సలాం, పులి నాగరాజు, షేక్ కరిముల్లా, పాజిల్, షేక్ ఫిరోజ్, పిడికిటి రఘు, చేకూరి వీరాస్వామి, కాకుమాని మాల్యాద్రి, ముప్పవరపు వేణు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## ఇంటింటికి మంచినీటి కుళాయి పథకానికి మంగళం పాడిన ఘనత మంత్రిదే !

**- మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి**

**కళ్యాణదుర్గం (చైతన్యరథం):** టీడీపీ హయాంలో ఇంటింటికి మంచినీరు అందించాలనే లక్ష్యంతో తీసుకువచ్చిన పథకానికి వైసీపీ ప్రభుత్వంలో ఈ పథకానికి మంగళం పాడారని, ఆ ఘనత స్థానిక మంత్రికే దక్కుతుందని మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి దుయ్యబట్టారు.. అనంతపురం జిల్లా శెట్టూరు మండల పరిధిలోని బొచ్చుపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, టీడీపీ యువనేత ఉన్నం మారుతి చౌదరి పాల్గొన్నారు. వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక ఎమ్మెల్యే, ప్రస్తుతం మంత్రిగా కొనసాగుతున్నారు. అయితే పేరు గొప్ప ఊరు దిబ్బఅన్న చందంగా సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పుకుని ఉన్న పథకాలను ముందుకు తీసుకెళ్లకుండా వాటిని గాలికి వదిలేశారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి మంచినీటిని అందిస్తామన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ ఆలోచించి తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవడం కోసం పాటుపడాలని కోరారు. అనంతరం గ్రామాల్లో వీధుల గుండా, ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ తెలుగుదేశం పార్టీ ఏర్పడిన వెంటనే వారి కుటుంబాలకు "సూపర్ సిక్స్ పథకాలు" ద్వారా ప్రయోజనాలను బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ బాండ్లలో వారికి వచ్చే ఆర్థిక ప్రయోజనాలు నమోదు చేసి ఆ బాండ్ ను కుటుంబ పెద్దకి అందజేయడం జరిగింది.



### ప్రజలను భయపెట్టి పాలిద్దామనుకున్న

## ఎందరో నియంతలు కాలగర్భంలో కలిసిపోయారు

**- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్**



**విజయవాడ (చైతన్యరథం):** ప్రజలను భయపెట్టి పాలిద్దామనుకున్న జగన్ రెడ్డి లాంటి ఎందరో పెత్తందారులు, నియంతలు కాలగర్భంలో కలిసిపోయా రని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా) పేర్కొన్నారు. అక్రమ కేసులో మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అరెస్టు కోసం వందలాది మంది పోలీసులను సంగం డైరీ వద్ద మొహరించి యుద్ధ వాతావరణాన్ని సృష్టించారు. న్యాయస్థానాలంటే లెక్కలే కుండా చేసిన ప్రయత్నంలో కోర్టు తీర్పు జగన్ రెడ్డికి మరో చెంప పెట్టు లాంటిదన్నారు. రాష్ట్రంలో ఉన్న రైతు సహకార కేంద్రాలైన పాల డెయిరీ లను అమూల్ కు కట్టబెట్టడం కోసం సంగం డెయిరీని నిర్వీర్యం చేయటం కోసం ధూళి పాళ్లను అరెస్టు చేసి వేధింపులకు గురిచేసాడు అధికారం వచ్చిన నాటి నుండి అక్రమార్జన, రాజకీయ కక్ష సాధింపులు తప్ప పాలన తెలియని జగన్ మోహన్ రెడ్డి రాజకీయ లక్ష్యాల కోసం తన అధికారంతో వ్యవస్థల ద్వారా ప్రతిపక్షాలపై దాడి చేస్తూ ఉన్నాడు. అక్రమ కేసులు, చట్ట విరుద్ధ నిర్ణయాల పై న్యాయస్థానాల్లో అనేక సార్లు మొట్టికాయలు పడ్డినా తీరు మారక పోగా, తనకు అనుకూలంగా రాని న్యాయస్థానాల నిర్ణయాల పై తన మీడియాతో దాడి చేస్తున్నాడు. రాష్ట్ర వ్యాప్తంగా ఓట్లు తొలగింపులో జరుగుతున్న అవకతవకల పై దృష్టి మరల్చేందుకే ధూళిపాళ్లపై మరోసారి కేసులు నమోదు చేశాడు. రోజురోజుకు తన పాలనపై పెరుగుతున్న ప్రజాగ్రహాన్ని గ్రహించిన జగన్ రెడ్డి , తన అధికారంతో ప్రశ్నించి పోరాడుతున్న ప్రతి వారిపై కేసులు నమోదు చేసి అణిచి వేయాలనే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణయ దారులైన ప్రజాస్వామ్యంలో, ప్రజల్ని భయపెడదాం అనుకున్న జగన్ మోహన్ రెడ్డికి చరిత్రలో కనివిని ఎరుగని తీర్పునివ్వటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు.

## భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే బాబు రావాలి

**- నియోజకవర్గ ఇంచార్జి కాగిత కృష్ణప్రసాద్**



**పెడన (చైతన్యరథం) :** భావితరాల భవిష్యత్తు, ఈ రాష్ట్ర భవిష్యత్తుబాగుండాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని కాగిత అన్నారు. పెడన నియోజకవర్గం రూరల్ మండలం నందమూరు గ్రామంలో పెడన నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్, పరిశీలకు సాథర బోయిన ఏడుకొండలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాగిత మాట్లాడుతూ.. ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దింపిందని కాగిత అన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణం ,దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని కాగిత అన్నారు. భవిష్యత్ గ్యారెంటీ బాండ్లో ఉన్నటువంటి అంశాలను ఇంటింటికి వెళ్లి వారికి వివరించడం జరిగింది...నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో జనసేన పార్టీ మేనిఫెస్టో తప్పక అమలు పరుస్తారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం తధ్యమని కాగిత అన్నారు...ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి నిత్యవసర రేట్లు పెంచి పేదల నడ్డి విరిచిందని అలాగే విద్యుత్ ఛార్జీలు పెంచి ఆక్వా రంగాన్ని పూర్తిగా నాశనం చేసిందని కాగిత అన్నారు...ఈ కార్యక్రమంలో నందమూరు గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎలక్ట్రిసిటీ బిల్లు 2020ని ఉపసంహరించాలి

- వ్యవసాయ పంపు సెట్లకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు వద్దే వద్దు
- ఈ నెల 27,28 తేదీలలో విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి
- గన్నవరంలో జరిగిన సన్నాహక సమావేశంలో వెల్లడించిన రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి నేత "ఆళ్ళ"



**విజయవాడ (చైతన్యరథం):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ... జాతీయస్థాయిలో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు ఈనెల 27,28 తేదీలలో విజయవాడ జింఖానా గ్రౌండ్లో జరిగే మహా ధర్నాకు రైతులు, కార్మికులను సమాయత్తం చేసే నిమిత్తం శుక్రవారం ఉదయం గన్నవరంలోని సి.పి.ఐ కార్యాలయంలో రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి గన్నవరం శాఖ కార్యవర్గ సమావేశం జిల్లా రైతు సంఘ అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ రైతు సంఘాల, ప్రజా సంఘాల, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి కార్యవర్గ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రాల అంశాలైన వ్యవసాయాన్ని,విద్యుత్ శక్తిని తమ ఆధీనంలోకి తీసుకొని వ్యవసాయ మోటార్లకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను బిగించటానికి వీలుగా విద్యుత్ బిల్లు 2020ని తీసుకువచ్చిందని దీనికి అనుగుణంగా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కేంద్రానికి సాగిలపడి ఉమ్మడి 13 జిల్లాల్లో మొత్తం 20 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మెంటల్ బిగించడానికి టెండర్లు పిలవటం చాలా దారుణమని ఈ విధానాన్ని కొనసాగిస్తే,గొట్టపు బావుల క్రింద రైతులు వ్యవసాయం చేసుకోలేక, విద్యుత్ బిల్లులు కట్టలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని, ఈ విధానాన్ని రద్దుచేసి పాత ఉచిత విద్యుత్ విధానాన్నే కొనసాగించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధత వలన కేంద్రం తీసుకువచ్చిన కృష్ణా జలాల పునఃపంపిణీ గజెట్ అమలయితే శ్రీశైలం ఎగువ భాగాన తెలంగాణ ప్రభుత్వం 255 టీఎంసీలుతో అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులు సక్రమ ప్రాజెక్టులుగా మారితే, శ్రీశైలం దిగువ భాగాన నాగార్జునసాగర్, కృష్ణా డెల్టా,ఎస్.ఆర్.బీ.సీ కింద ఉన్న మొత్తం 30 లక్షల ఎకరాలకు చుక్క నీరు రాక బీడుగా మారిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తీవ్ర పరిస్థితుల దృష్ట్యా కేంద్రం తేచ్చిన ఈ గజెట్ ను రద్దు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశం అనంతరం మహా ధర్నా ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల సి.పి.ఐ నాయకులు బండారు లక్ష్మయ్య, కటేవరపు మోహనరావు, ఎన్. రామ్మోహనరావు, వెంగళ రంగారావు,చాగంటి పాటి వెంకటేశ్వరరావు,వెంగళ శివయ్య,మండల టి.డి.పి నాయకులు బోడపాటి రవికుమార్, జాస్తి మురళి, ఆరుమళ్ళ కృష్ణారెడ్డి,మండల సిపిఎం నాయకులు సూరగాని సాంబశివరావు, మిరపా నాగేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# చివరకు న్యాయమే గెలిచింది!

- మీరు తప్పుడు కేసులు నమ్ముకున్నారు
- మా నాయకుడు ప్రజల్ని, న్యాయాన్ని నమ్ముకున్నారు
- ధూళిపాళ్లకు బెయిల్ రావడంపై హర్షం వ్యక్తం చేసిన కార్యకర్తలు



**పొన్నూరు (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వం టీడీపీ నేతలు, కార్యకర్తలపై ఎన్ని తప్పుడు, అక్రమ కేసులు పెట్టినా అంతిమంగా చివరకు న్యాయమే గెలిచి తీరుతుందని పొన్నూరు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ధూళిపాళ్ళపై పెట్టిన అక్రమ కేసుల నుంచి బెయిల్ రావడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. తప్పుడు కేసులను నమ్ముకుని మా నాయకుడిని ప్రజలకు దూరం చేయాలనుకుంటే మేము న్యాయ స్థానాలను నమ్ముకున్నాం. చివరకు న్యాయమే గెలిచింది. అని వ్యాఖ్యానించారు. పొన్నూరు పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంల ఆయన మాట్లాడుతూ... నిత్యం ప్రజలలో ఉంటూ ప్రభుత్వ అరాచకాలను, తప్పిదాలను ప్రశ్నిస్తున్నారనే అక్కసుతోనే కిలారి రోశయ్య ప్రోద్భలంతో ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌పై మోపిన అక్రమ కేసులకు కోర్టులో లభించిన ఉరటే చెప్పుదెబ్బ అన్నారు. సంబంధం లేని కేసులో నరేంద్ర కుమార్ పేరు చేర్చి ఆయనను అరెస్ట్ చేయడానికి చేసిన ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు.

ఈ తప్పుడు కేసులపై పెట్టే శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధి పై పెట్టాలని కిలారి రోశయ్య కు హితవు పలికారు. హైకోర్టులో బెయిల్ మంజూరైన సందర్భంగా నరేంద్రకి మిగిలిన 14 మందికి అండగా ఉన్న రైతుల కు, సంగం డెయిరి సిబ్బందికి, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలియజేస్తూ పొన్నూరు పట్టణంలోని ఐలాండ్ సెంటర్ వద్ద బాణాసంచా కాల్చి , తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల లు వేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, గుంటూరు జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, మాజీ కౌన్సిలర్లు తానికొండ లక్ష్మీనారాయణ చౌదరి, శిలార్ బాషా, నాయకులు తోటకూర నరేష్, తమనం రవి, సముద్రాల ఆశీర్వాదం, అరె వర ప్రసాద్, బాబ్జి, కరీముల్లా బాజీ, ఇస్మాయిల్, రాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

# వైసీపీ నాయకులు ఇంటి దారి పట్టాల్సిందే..!

- ఈ నెల 29 నుంచి ప్రజాక్షేత్రంలోకి చంద్రబాబు వస్తున్నారు
- ఇప్పుడు చేస్తున్న ప్రతిదానికి మీరు సమాధానం చెప్పాల్సి ఉంటుంది
-అభివృద్ధి లేదు.. సంక్షేమం లేదు.. దోపిడీ ఒక్కటే ఉంది
- భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత



**రాప్తాడు (చైతన్యరథం) :** ఈనెల 29నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజాక్షేత్రంలోకి వస్తున్నారని.. ఇక వైసీపీ నాయకులు ఇంటి దారి పట్టాల్సిందేనని మాజీ మంత్రి పరిటాలసునీత అన్నారు. అనంతపురం రూరల్ పరిధిలోని పాపంపేటలో ఆమె బాబు షూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యారణ్యానగర్, తారా మసీదు తదితర ప్రాంతాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటా టీడీపీ-జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేశారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం వస్తే మేము ఇచ్చిన పది హామీల్లో ప్రతి ఒక్కటి నెరవేరుస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక కోతలు పెట్టే పద్ధతి వైసీపీదని.. తాము ఏం చేస్తామనేది లెక్కలతో సహా మీకు ముందే చెబుతున్నామని సునీత వివరించారు. ఏ ఇంట ఎంత మంది ఉన్నారు.. ఎవరెవరు ఏ పథకానికి లబ్ధిదారులు.. వారికి ఐదేళ్లలో కలిగే లబ్ధిని వివరిస్తూ ముందుకు సాగారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలు సునీత దృష్టికి తీసుకొచ్చారు. ఈ నాలుగున్నరేళ్లలో ఏఏ పనులు జరిగాయని ఆరా తీశారు. చాలా మంది టీడీపీ హయాంలో జరిగిన పనులు తప్ప.. ఈ నాలుగేళ్లలో ఏమీ లేదని చెప్పారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ వైసీపీ హయాంలో అభివృద్ధి లేదు, సంక్షేమం లేదని.. ఉన్నదంతా దోపిడీనేనని విమర్శించారు. ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. టీడీపీ జనసేన ప్రభుత్వం వచ్చాక కాలనీల్లో ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అక్రమ కేసులు పెట్టి చంద్రబాబుని ఇన్ని రోజులు నిర్భందించారని.. ఈనెల 29 నుంచి ఆయన్ని ఎవరూ ఆపలేరని సునీత అన్నారు..

# బీసీల హక్కులకై ఉద్యమించాలి



- గుంటూరులో 28న అఖిలపక్ష బీసీ రౌండ్ టెబుల్ సమావేశం
- శుక్రవారం జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో సన్నహాక సమావేశం

**గుంటూరు (చైతన్యరథం):** వైసీపీ పాలనలో బీసీలపై కక్ష సాధింపులు, దాడులు, హత్యలు ఎక్కువయ్యాయని, టీడీపీ మద్దతుదారులుగా ఉన్నారన్న కారణంతో అనేకమంది బీసీలపై వైసిపి నాయకులు దాడులకు పాల్పడుతున్నారని గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ వ్యాఖ్యానించారు. వైసిపి పాలనలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించేందుకు, బీసీల డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 28న గుంటూరులో నిర్వహించే అఖిలపక్ష బీసీ రౌండ్ టెబుల్ సమావేశంలో మాజీమంత్రులు, కొల్లు రవీంద్ర తదితర నేతలు పాల్గొంటారని అన్నారు. ఈ మేరకు శుక్రవారం గుంటూరు పార్టీ కార్యాలయంలో సన్నహాక సమావేశం నిర్వహించారు. అఖిల పక్ష బీసీ నాయకులు, కుల సంఘ ప్రతినిధులు హాజరై రౌండ్ టేబుల్ సమావేశంలో వారి వారి సామజిక వర్గాల సమస్యలు చర్చించి... రాబోయే రోజుల్లో వైసీపీ ప్రభుత్వం ఒత్తిడి తీసుకొచ్చి జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించనున్నారని తెనాలి శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా బిసి విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈనెల 28వ తేదీన అఖిలపక్ష బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రధానంగా బిసి షబ్ ప్లాన్ నిధులు దారి మళ్లింపు, స్వయం ఉపాధి రుణాలు, సంక్షేమ పథకాలు రద్దు, స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్ కోత, బిసి కార్పొరేషన్లు నిర్వీర్యం, విదేశీ విద్య, స్కిల్ డెవలప్మెంట్, స్టడీ సర్కిల్ వంటి విద్యా పథకాలు దూరం, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతో కేంద్ర సబ్సిడీలు దూరం, నామినేటెడ్ పదవులు పనుల్లో బిసిలకు అన్యాయం, బీసీలపై దాడులు, తప్పుడు కేసులు, హత్యలు, బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం తదితర అంశాలపై చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శేషయ్య, సింహాద్రి కనకాచారి, మద్దిరాల గంగాధర్, మల్లెల ఈశ్వరరావు, దేవేళ్ళ మల్లిఖార్జునరావు, ధూళిపాళ్ళ ఏసుబాబు, కావేటి వేణుగోపాల్, వంగర ఏడుకొండలు, మాదాల చిన కొండలరావు, గట్టి శ్రీనివాసరావు, తుమ్మేటి మురళి, నీలాల కృష్ణారావు, కారంపూడి అంకమ్మరావు, మారాసు మురళీకృష్ణ, చంద్రగిరి బాబు, నల్లబోయిన నాగేశ్వరరావు, గొడుగు శంకర్, జంపని నాగేశ్వరరావు, షాహిద్ బాబు, సోమయ్య, బాలు, తమటం రామకృష్ణ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# జగన్ అక్రమార్జనకు యువత బలి

- కోవెలమూడి రవీంద్ర, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్



గుంటూరు (చైతన్యరథం): జగన్మోహన్‌రెడ్డి అక్రమ సంపాదన కోసం ఆంధ్రప్రదేశ్ యువతను మాదక ద్రవ్యాల మత్తులో ముంచి జీవితాలను వైసీపీ ప్రభుత్వం చిదిమేస్తుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం 20వ డివిజన్ లోని సంపత్ నగర్ లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర, జనసేన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సమన్వయ కర్త బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో 20వ డివిజన్ అధ్యక్షుడు తన్నీరు కృష్ణ నేతృత్వంలో నిర్వహించారు. ఇంటింటికి తిరిగి భవిష్యత్తుకు గ్యారెంటీ పత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి అనే మాట వినపడకుండా, అవినీతి, అక్రమార్జనలే లక్ష్యంగా ముఖ్యమంత్రి దగ్గర నుండి ఎమ్మెల్యేల వరకు మునిగితేలుతున్నారని, ఈ అక్రమార్జనతో ఎన్నికల్లో మళ్ళి గెలవాలని చూస్తున్నారని కోవెలమూడి రవీంద్ర మండిపడ్డారు. ప్రజలకు ప్రాణం పోసే డాక్టర్ విద్యను అభ్యసించే విద్యార్థులు ఒంగోలు, కర్నూలులో గంజాయి మత్తులో ఒకరిపై ఒకరు విచక్షణ రహితంగా దాడి చేసుకుంటుంటే ఈ ముఖ్యమంత్రి కళ్ళకు గంతులు కట్టుకున్నట్లు స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాడని, కనీసం సంబంధిత మంత్రులు విద్యాలయాలలోకి ఈ మాదకద్రవ్యాలు వస్తుంటే సంబందిత అధికారుల మీద చర్యలు తీసుకోలేదని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ సంబంధిత శాఖ మంత్రులు వెంటనే రాజీనామా చేయాలని కోవలమూడి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు సింహాద్రి కనకాచారి, తన్నీరు కృష్ణ, ముత్తినేని రాజేష్,రబ్బానీ, మొహమ్మద్ రఫీ, చెన్నం సాంబశివ రావు, ఈగ వీరయ్య, షేక్ హుస్సేన్, చాపల నాగరాజు, పాలిశెట్టి రఘు, నీలం ప్రసాద్, జనసేన డివిజన్ అధ్యక్షులు కొలసాని బాలకృష్ణ,నారదాసు ప్రసాద్, ఆళ్ళహరి, ఆసియా, బాలు, సాధిక్, ఉదయ్, సింగంశెట్టి హరి తదితరులు పాల్గొన్నారు.



మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో 3వ రోజు ఎస్సీ కాలనీలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లో శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పాల్గొన్నారు. గత టీడీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధి, నేటి వైసిపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు.

# నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ అంటూ
# జగన్ రెడ్డి నయవంచన

- సామాజిక న్యాయానికి గొంతు కోసి సామాజిక బస్సు యాత్రా?
- తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట (చైతన్యరథం):** నా ఎస్సీ, నా ఎస్టి, నా బిసి అంటూ జగన్ రెడ్డి నయవంచన తో సామాజిక న్యాయానికి గొంతు కోసి మళ్ళీ సామాజిక బస్సు యాత్రా అంటూ ప్రజలను వంచించడానికి కుట్ర చేశాడని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మండిపడ్డారు. పట్టణం శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆఫీస్ నందు ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ..

**దళిత ద్రోహి జగన్**

1. అంబేద్కర్ విదేశీ విద్యలో అంబేద్కర్ పేరు తొలగించి జగన్ విదేశీ విద్యగా మార్చి దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశాడు.
2. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబును పార్టీ నుండి బహిష్కరించకుండా అతనితో జగన్ ఊరేగుతున్నారు, 25 మంది దళితుల్ని హత్య చేశారు.
3. నాడు అయేషా మీరు కేసులో సత్యంబాబు నేడు కోడి కత్తి కేసులో శీను అనే ఇద్దరు దళిత యువకులనీ ఏళ్ళ తరబడి జైల్లో మగ్గపెట్టి వారి జీవితాలు నాశనం చేశారు.
4. రాష్ట్ర సెక్రటేరియట్లో ప్రమోషన్లో రిజర్వేషన్ తీసేసి కుట్ర చేస్తున్నారు.

**ఎస్టీలను నాశనం చేస్తున్న జగన్**

1. జీవో నెంబర్ 3 ను కాపాడుకున్న నమ్మకద్రోహం చేస్తున్నాడు.
2. బయుడిక లోద్ది తదితర ఏజెన్సీ ప్రాంతాల్లో బాక్సైడ్ కొల్లగొడుతున్నారు.
3. కాఫీ తోటల పెంపకం చేయాల్సిన ఏజెన్సీని గంజాయి వనంగా చేశారు.

**బీసీల వెన్ను విరుస్తున్న జగన్**

1. 10% రిజర్వేషన్ కోత కోసి 16,800 రాజ్యాంగ పద్ధ పదవులు రాకుండా చేశారు.
2. సీనియార్టీలో ఐదవ స్థానంలో ఉన్న ద్వారక తిరుమల రావు గారిని పక్కనపెట్టి 14వ స్థానంలో ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డిని డిజిపి చేశారు.
3. 56 కార్పొరేషన్లకు నిధులు కేటాయించలేదు.
4. జీవో నెంబర్ 217 ద్వారా మత్య వృత్తిని నాశనం చేశాడు.

**మైనారిటీల దోఖా**

1. రంజాన్ తోఫా రద్దు
2. దుల్హన్ పథకాన్ని నీరుగార్చారు
3. షాదీ కానాల నిర్మాణాలను నిలిపివేశారు
4. ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు హామీపై మాట తప్పారు
5. హజ్ హౌస్ ల నిర్మాణాలు ఆపేశారు.

**నవ మోసాలు**

1. కరెంటు చార్జీలు మద్యం చార్జీలు పన్నులు రేషన్ సరుకులు వగైరా ధరలు పెంచి 53 నెలల జగన్ రెడ్డి పాలెం లో పేద కుటుంబాల నుండి 2,79,136 కోట్లు కొట్టేశారు.
2. నాసిరకం మద్యం పోసి 35 లక్షల మంది పేదల ఆరోగ్యాలను నాశనం చేశారు ఇందులో 30000 మంది ప్రాణాలు పోయి వారి భార్యల మంగళసూత్రాలు మంట కలిపారు, 2 లక్షల కోట్ల నాసిరకం మద్యం అమ్మి పేదల సంపాదన కొల్లగొట్టారు.
3. చంద్రన్న బీమా నీరు కార్చి ఒక కోటి 30 లక్షల మంది అసంఘటితుల కార్మికుల భద్రతను దెబ్బతీశారు ఇసుక, భారతి సిమెంట్ ధరలు పెంచి 30 లక్షల మంది భవన కార్మికుల ఉపాధి పోగొట్టారు, అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదల కడుపు కొట్టారు.
4. ఎస్టి ఎస్సి బిసి మైనార్టీ యువతకు పెద్ద ఉద్యోగాలు కల్పించే 42 స్కిల్ శిక్షణ కేంద్రాలను నీరుగార్చారు ,డిఎస్సీ నిర్వహించలేదు, సివిల్స్ కోచింగ్ స్టడీ సర్కిల్స్ నీరుగార్చారు.
5. అమరావతిలో అంబేద్కర్ స్మృతి మనం జగజ్జీవన్ రామ్ శృతి వనాలను ధ్వంసం చేశారు.
6. కొత్త మెడికల్ కళాశాలలో 35% రిజర్వేషన్ సీట్లు ఓపెన్ క్యాటగిరి చేసి అమ్ముకుంటున్నారు.
7. ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, మంత్రి విశ్వరూపులను కింద కూర్చోబెట్టి ఆత్మ అభిమానాన్ని దెబ్బతీశారు.
8. బీసీ మంత్రి వేణుగోపాలకృష్ణను వైవి సుబ్బారెడ్డి ముందు మోకాలి దండ వేయించారు.
9. ఉత్తరాంధ్ర బీసీలను పుంగనూరులో చొక్కాలు విప్పి కొట్టారు.

అదేవిధముగా డ్వాక్రా గ్రూపు వారిని బెదిరించి కచ్చితంగా మీటింగ్ కు రావాలని లేనియెడల లోన్లు రావని, ఇంకా పలు రకములుగా బెదిరించడం , ఇరుకైన ప్రదేశంలో మీటింగ్ పెట్టి అత్యధిక జనాలు వచ్చినట్టు చూపించడం, వ్యాపారస్తులను అందరిని కూడా ముందే ఖాళీ చేయించడం,వారి షాపులకు అడ్డముగా ఫ్లెక్సీలు కట్టడం ,నందమూరి తారక రామారావు గారి విగ్రహం కనబడకుండా పెద్ద ఫ్లెక్సీలు కట్టే ఆయన అవమానించడం వంటి చర్యలు చేయడం జరిగింది. ఇకనైనా ఇటువంటి చర్యలు మానుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు,కర్రీ శేషగిరిరావు(చిన్నా),షేక్ సత్తార్,మారేపల్లి సౌరి, ఇర్రి నరసింహారావు, షేక్ మదార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలి

- చంద్రన్న పాలన బీసీలకు స్వర్ణ యుగం
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు

**విజయవాడ (చైతన్యరథం):** టీడీపీ ప్రభుత్వం బీసీలకు స్వర్ణ యుగమని చేతివృత్తల నుంచి కులవృత్తుల వరకు అనే అవకాశాలు కల్పించిన ఘనత టీడీపీ సొంతమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక చైతన్య సంస్థ కార్యాలయంలో నియోజకవర్గ రజక చైతన్య సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ... ఎన్నికలు నాలుగు నెలల దూరంలో ఉన్నాయని, టీడీపీ బీసీలకు అందజేసిన సంక్షేమ పథకాలను రజకులకు అందజేసిన పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. వైసీపీ ప్రభుత్వం బీసీలకు చేస్తున్న ద్రోహాన్ని ప్రజలకు వివరించి తెలుగుదేశంపార్టీని పటిష్టం చేయాలని సూచించారు. టీడీపీ హయాంలో బీసీలకు స్వర్ణ యుగమని చేతివృత్తుల వరకు కులవృత్తుల వరకు అనేక అవకాశాలు కల్పించినటువంటి ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా వాషర్‌మెన్ ఫెడరేషన్ లోన్లు ఇప్పించి రజక సోదరులను ఆర్థికంగా స్థితిమంతులను చేశామన్నారు. కేశినేని శివనాథ్ (చిన్ని) కేశినేని ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని, అన్నా క్యాంటీన్ల ద్వారా కొన్ని లక్షల మంది నిరుపేదలకు ఆహారం పంపిణీ చేస్తున్నారని అన్నారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నా సరే సెంట్రల్ నియోజకవర్గానికి చెందిన 200 మంది పేద రజకులకు 2వ సారి అత్యంత నాణ్యమైన ఇస్త్రీ



పెట్టెలు, బండ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సేవా కార్యక్రమాలు ప్రభుత్వంలో ఉన్న లేకపోయినా అందచేసే పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీయేనన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ప్రతి ఒక్కరి భవిష్యత్తుకు నమ్మకమైన గ్యారెంటీ ఉంటుందని, టిడిపి అధికారంలోకి వచ్చాక అమలు చేయబోయే సంక్షేమ పథకాలు మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికీ నీరు, పూర్ టు రిచ్, బీసీ రక్షణ చట్టం గురించి వివరించారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని,రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఫ్లోర్ లీడర్ నేలిబండ్ల బాలస్వామి, రజక చైతన్య సంస్థ రాష్ట్ర అధ్యక్షులు దువారపు రామారావు, భవిరి సింహాచలం, కొండపల్లి రూప్ కుమార్, సత్తివాడ రాము, నాగయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల వాడల్లో పారిశుద్ధ్యం కరువు

- గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మొహమ్మద్ నసీర్



**గుంటూరు (చైతన్యరథం):** బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో పాత 9వ కొత్త 5వ డివిజన్ రామిరెడ్డి తోట, ప్రకాష్ నగర్ ప్రాంతలలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకాల మ్యానిఫెస్టోను స్థానిక టిడిపి నాయకులు జనసేన నాయకులుతో కలిసి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పారిశుద్ధ్యం కరువైందని, డ్రైనేజీ మురుగు నీరు ఇళ్లలోకి వస్తుందని, పేదల ఎక్కువగా ఉండే వీధుల్లో ఎక్కడ చెత్త అక్కడే పేరుకు పోతుందని పబ్లిసిటీ కోసం గొప్పలు చెప్పుకునే వైసీపీ ప్రభుత్వ నాయకులు స్థానిక ఎమ్మెల్యే, నగర మేయర్ దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వంలో లేని విధంగా చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమేనన్నారు. పారిశుధ్యం పట్ల పూర్తిగా అధికారులు నిర్లక్ష్యం వహించడం దారుణమన్నారు. ముఖ్యంగా పేదలు ఉండే ప్రాంతాలలో ఇలాంటి పరిస్థితులు ఏర్పడటం వల్ల అనారోగ్యం భారీనపడి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వదిలి తూర్పు నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న ప్రాంతాలపై దృష్టి సారించి పరిసరాలను శుభ్రం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిలక వెంకటేశ్వరావు , జాగార్లమూడి శ్రీనివాస్ రావు, ఉమా, పాసం కృష్ణ, కార్పొరేటర్ భారతి, శరత్, బాబురావు బషీర్, శివకోటి, ప్రేమ్ కుమార్,అశోక్ ,రాగిణి,యోసోబు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలపై వైసీపీ వరుస దాడులు : మండిపడ్డ కాలవ

**రాయదుర్గం (చైతన్యరథం):** నియోజకవర్గంలో వైసిపి నాయకుల ఆకృత్యాలు, దౌర్జన్యాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. శుక్రవారం సాయంత్రం ఆయన రాయదుర్గం నివాసంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాయదుర్గంలో వైసిపి నాయకుల దౌర్జన్యాలకు బిసిలకు బలవుతున్నారన్నారు. కనేకల్లు మండలంలో గరుడచేడు గ్రామంలో మాజీ ఎంపిపి రాజగోపాల్ రెడ్డి అదే గ్రామానికి చెందిన కురుబ సామాజికవర్గానికి చెందిన సురేష్ భూమిని తన అనుచరుడికి కట్టబెట్టాలని ప్రయత్నించాడన్నారు. రాజగోపాల్ రెడ్డిని ఎదురించాననే కక్షతోనే తన భూమిని కబ్జా చేస్తున్నాడని, తనకు న్యాయం చేయాలని ఎంపీ గోరంట్ల మాధవ్, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆడియో ద్వారా సురేష్



వేడుకున్నాడన్నారు. తన భూమి విషయంలో తనకు న్యాయం జరగకపోతే ఆత్మహత్యకు పాల్పడుతానని సురేష్ మాట్లాడిన ఆడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం జరిగిందన్నారు.

శుక్రవారం జక్కలవడీకి వైసిపి సర్పంచ్ భర్త హనుమంత రెడ్డి కురుబ సామాజిక వర్గానికి చెందిన కుటుంబంపై విచక్షణరహితంగా దాడి చేయడం అన్యాయమన్నారు. మహిళపై అసభ్యకరంగా దాడి చేయడం అమానుషమన్నారు. కర్ణాటక నుండి పెద్ద ఎత్తున అక్రమ మద్యాన్ని రాయదుర్గంలో ఏరులై పారిస్తున్న హనుమంత రెడ్డి దౌర్జన్యాలకు కనేకల్లు హెడ్ కానిస్టేబుల్ రఘునాథ రెడ్డి వత్తాసు పలకడం విడ్డూరమన్నారు. గతంలో కూడా హెడ్ కానిస్టేబుల్ రఘునాథ రెడ్డి అండతో టిడిపి కార్యకర్తలపై హనుమంత రెడ్డి దాడి చేశాడన్నారు. హనుమంతరెడ్డి దౌర్జన్యం చేసిన బాధిత కుటుంబాన్ని కానిస్టేబుల్ రఘునాథ రెడ్డి బెదిరించడం, తిరిగి టిడిపి కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం పరిపాటిగా మారిందన్నారు. వైసిపి నాయకుల అక్రమ మద్యం వ్యాపారంలో రఘునాథ రెడ్డికి అందుతున్న వాటాల గురించి, అతను చేస్తున్న దౌర్జన్యాల గురించి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని కాలవ హెచ్చరించారు.

# నిరుద్యోగుల, మహిళల కష్టాలు తొలగాలంటే కాంగ్రెస్ గెలవాలి: ప్రియాంకా గాంధీ

పాలకుర్తి: తెలంగాణలో యువశక్తి, నారీశక్తిని చూస్తే... గర్వంగా అనిపిస్తోందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆమె పాల్గొని ప్రసంగించారు. పాలకుర్తిలో ఒక కుటుంబం ప్రజలకు ఎంతో సేవ చేస్తే... మరో కుటుంబం ప్రజల భూములు లాక్కుందని ఆరోపించారు. “తెలంగాణ రాష్ట్రం ప్రజల త్యాగాల వల్ల ఏర్పడింది. త్యాగాల మీద ఏర్పాటైన రాష్ట్రం అభివృద్ధి చెందాలని భావించాం. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో అందరి ఆకాంక్షలు నెరవేరాలి. ప్రాణత్యాగం చేసిన అమరుల ఆకాంక్షలు నెరవేరాయో... లేదో... ప్రజలు ఆలోచించాలి. యువత సాధించుకున్న ఈ తెలంగాణలో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయి? ఈ పదేళ్లలో ప్రభుత్వం ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చింది? నిరుద్యోగంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉంది.

ఈ ప్రభుత్వం నిర్వహించిన ఉద్యోగ పరీక్షల్లో ఎంతో అవినీతి జరిగింది. ఉద్యోగ పరీక్షల పేపర్లు లీక్ కావడంతో యువత నిరాశకు గురయ్యారు. కొందరు ఆత్మహత్య చేసుకున్నారు. ఒక యువతి ఆత్మహత్య చేసుకుంటే ఆమె చావు గురించి ఈ ప్రభుత్వం వ్యంగ్యంగా మాట్లాడింది. ఆ యువతి పరీక్షకు దరఖాస్తు చేసుకోలేదని మాట్లాడారు. కాంగ్రెస్ గెలిస్తే... నిరుద్యోగుల కష్టాలు తొలగిపోతాయి. అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ అమలు చేస్తాం. పేపర్ లీకేజీలను అరికడతాం. ఇంటిని



నడిపించే గృహిణికి ఎన్నో కష్టాలు ఉంటాయి. అనారోగ్యంతో ఉన్న పిల్లలను ఆసుపత్రికి తీసుకెళ్లమంటే చేతిలో డబ్బు ఉండదు. పిల్లలకు స్కూల్ ఫీజు చెల్లించేందుకు ఒక్కోసారి డబ్బులు ఉండవు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళల కష్టాలు తొలగిపోతాయి. ప్రతి మహిళ ఖాతాలో నెలకు రూ.2,500 వేస్తాం. రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తాం. కేంద్రం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరల వల్ల అన్ని వస్తువుల ధరలు పెరిగాయి. జీఎస్టీ వల్ల నిత్యావసరాల ధరలు పెరిగాయి. వస్తువుల ధరలు తగ్గాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి. మార్పు రావాలి... కాంగ్రెస్ రావాలి. అన్ని వర్గాలకు అన్యాయం చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి ఎక్స్‌పైరీ డేట్ దగ్గరపడింది” అని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు.

## పొత్తు ధర్మం పాటించకపోతే పువ్వాడను సస్పెండ్ చేస్తాం: నారాయణ సంచలన వ్యాఖ్యలు

ఖమ్మం: కాంగ్రెస్–సీపీఐ పొత్తు ధర్మం ప్రకారం ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుకు తమ పార్టీ నేతలు మద్దతుగా ఉండాలనీ..మద్దతుగా ఉండనీనేతలను పార్టీ నుంచి సస్పెండ్‌చేస్తామని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా జనరల్ బాడీ మీటింగ్‌లో పువ్వాడ నాగేశ్వరరావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ... “పువ్వాడ నాగేశ్వరరావు అయినా పొత్తు ధర్మం పాటించకపోతే సస్పెండ్‌చేస్తాం”అని నారాయణ తేల్చిచెప్పారు. నారాయణ వ్యాఖ్యలతో సీపీఐలో తీవ్ర చర్చ జరుగుతోంది. అయితే ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థిగా పువ్వాడ నాగేశ్వరరావు తనయుడు మంత్రి అజయ్‌కుమార్ బరిలో ఉండడంతో ఈ వ్యాఖ్యలు చేసినట్లు చర్చించుకుంటున్నారు.

## కారులో మంటలు...
# దగ్ధమైన నోట్ల కట్టలు



వరంగల్: ఎన్నికల వేళ వరంగల్ జిల్లాలో అక్రమంగా ఓ కారులో తరలిస్తున్న నగదు అగ్నికి ఆహుతైంది. పోలీసుల నిఘా నుంచి తప్పించుకునేందుకు గుర్తు తెలియని వ్యక్తులు కారు బానెట్‌లో నోట్ల కట్టలు పెట్టుకుని శుక్రవారం వరంగల్ నుంచి వర్ధన్నపేట వైపు బయల్దేరారు. బొల్లికుంట క్రాస్‌రోడ్ వద్దకు రాగానే కారులో మంటలు చెలరేగాయి. ఇంజిన్ నుంచి దట్టమైన పొగలు రావడంతో డ్రైవర్ కారును నిలిపివేసే పరారయ్యాడు. ఓ వ్యక్తి మరో కారులో వచ్చి కాలిపోతున్న నోట్ల కట్టలను సంచిలో వేసుకుని పరారయ్యాడు. ఇదంతా సినీఫక్కీలో క్షణాల్లో జరిగిపోయింది. ఈ డబ్బు రూ.80లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనాస్థలిలో ఉన్న కొన్ని నోట్లను పోలీసుల స్వాధీనం చేసుకున్నారు. పాక్షికంగా దగ్ధమైన కారును మామునూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఘటనా స్థలిని వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ పరిశీలించారు. కారు, అందులోని నగదు ఎవరిదనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## భారాస పదేళ్ల పాలనలో
# ఎవరికీ మేలు జరగలేదు

హుస్నాబాద్: భారాస పాలనలో ప్రజలెవరూ సంతోషంగా లేరని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రేయాంక గాంధీ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రాజెక్టులను కేసీఆర్ పూర్తిచేశారా? అని ప్రశ్నించారు. హుస్నాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారసభలో ప్రియాంక గాంధీ మాట్లాడారు. కేసీఆర్ దత్తత తీసుకున్న ముల్కనూరులో అభివృద్ధి జరిగిందా? అని ప్రశ్నించారు. ఇవాళ నిరుద్యోగంలో తెలంగాణ నంబర్ 1గా ఉందని ఎద్దేవాచేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా యువత భవిష్యత్ ఆగమైందన్నారు.రాష్ట్రంలో మహిళలకు రక్షణలేకుండా పోయిందన్నారు. యువత కష్టపడి పరీక్షలు రాస్తే... పేపర్లు లీక్ చేసి వారి భవిష్యత్‌తో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారాస పదేళ్లపాలనలో ఎవరికీ మేలు జరగలేదని ప్రియాంక ఆరోపించారు. “మీకు అన్యాయం జరిగినప్పుడు మీ ఎమ్మెల్యే గొంతెత్తి మాట్లాడారా? మీ సమస్యలపై నోరువిప్పని ప్రజాప్రతినిధి మీకు అవసరమా ఒకసారి ఆలోచించండి.ఇక్కడ భారాస ప్రభుత్వం...కేంద్రంలో భాజపాసర్కార్ సంపన్నులకే లబ్ధి చేకూర్చేలా వ్యవహరిస్తున్నాయి”అని ప్రియాంకగాంధీ ఆరోపించారు.

## కాంగ్రెస్ కార్యకర్తలను మోసం చేసిన వారికి
# తగిన బుద్ధి చెప్పండి: రేవంత్‌రెడ్డి



నకిరేకల్: ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడకుండా నల్గొండ జిల్లాలో కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని కాపాడుకున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అభినందించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా నకిరేకల్‌లో నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. “సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన గడ్డ నల్గొండ. రజాకార్ల నుంచి ప్రజలకు విముక్తి కల్పించింది నల్గొండ వీరులు. తెలంగాణ కోసం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రి పదవి వదులుకున్నారు. కొందరు కాంగ్రెస్ నుంచి గెలిచి దొరల గడీల వద్ద కాపలా కాస్తున్నారు. పార్టీ ఫిరాయించిన 12 మందిని మళ్లీ అసెంబ్లీ గేటు కూడా తాకనీయొద్దు. కాంగ్రెస్ కార్యకర్తలను మోసం చేసిన వారికి తగిన బుద్ధి చెప్పాలి. ఇసుక మీద ఎవరైనా పిల్లర్లు, ప్రాజెక్టులు నిర్మిస్తారా? రూ.లక్షన్నర కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లకే కుంగుతుందా? నల్గొండకు నీరు ఇచ్చే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టను ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. నల్గొండకు నీరు ఇచ్చే 10 కిలోమీటర్ల టన్నెల్ పదేళ్లుగా ఎందుకు పూర్తి కాలేదు? తన ఫామ్‌హౌస్ చుట్టూ రిజర్వాయర్లు కట్టుకున్న కేసీఆర్ నల్గొండకు నీరు ఎందుకు ఇవ్వలేదు” అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశంను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# బర్రెలక్కకు బెదిరింపులు.. భద్రత కల్పించాలని టీహైకోర్టు ఆదేశం

కొల్లాపూర్: తెలుగు రాష్ట్రాల్లో సెన్సేషన్ సృష్టిస్తున్న కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క అలియాస్ శరీష సంచలన వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మీడియాతో మాట్లాడారు. తనను విత్‌డ్రా చేసుకోవాలంటూ పెద్ద పార్టీల వాళ్లు బెదిరిస్తున్నారని ఆరోపించారు. పోటీ నుంచి తప్పుకుంటే ఇంటి స్థలం.. ఇల్లు కట్టిస్తామంటూ ఆఫర్లు ఇస్తున్నారంటూ చెప్పుకొచ్చారు. ఇలా చాలా మంది తనపై ఒత్తిడి తెస్తున్నారని వాపోయింది. నామినేషన్ వేసేదాకా తనను ఎవరు పట్టించుకోలేదని.. ఇప్పుడు మాత్రం తనకు వస్తున్న ఆదరణను చూసి ప్రలోభాలకు గురిచేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేసింది. అన్యాయంగా మా భూమిని కొందరు ఆక్రమించుకున్నారని.. ఎన్నికలయ్యాక వారి పేర్లు బయటపెడతానని హెచ్చరించారు. ఎమ్మెల్యే దగ్గర ఉండేవాళ్లకే దళిత బంధు ఇస్తున్నారని ఆరోపించారు. ఒకవేళ తాను ఓడిపోయాక దళిత బంధు ఇస్తారేమో చూడాలన్నారు. “నాకు ఇంత



మద్దతు వస్తుందని పెద్ద పార్టీలు ఊహించలేదు. మా తమ్ముడిపై దాడి చేసింది అధికార పార్టీ వాళ్లే. ఇంత జరిగినా పోలీసులు మాత్రం మాకు ఎలాంటి భద్రత కల్పించట్లేదు. పెద్ద కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశాం. అయినా భద్రత కల్పించట్లేదు. సోషల్ మీడియాలో చిన్న వీడియో పెట్టినందుకే నాపై కేసు పెట్టారు. కొల్లాపూర్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. నిరుద్యోగులకు అన్యాయం జరిగింది. మొదటి నుంచి తనది ప్రశ్నించే గొంతుక. అందుకే కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాను. తెలంగాణే కాకుండా అన్ని రాష్ట్రాల నుంచి మద్దతు ఇస్తున్నారు. స్వచ్ఛందంగా వచ్చి నా కోసం ప్రచారం చేస్తున్నారు. ఇంత సపోర్టు దొరకడం చాలా సంతోషంగా ఉంది.” అని బర్రెలక్క ఆనందం వ్యక్తం చేసింది. ఇదిలా ఉంటే తనకు 2o2 భద్రత కల్పించాలంటూ బర్రెలక్క హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కాగా ఆమెకు భద్రత కల్పించాలని తెలంగాణా హైకోర్టు ఎన్నికల కమీషన్‌ను, పోలీస్ శాఖను ఆదేశించింది. ఆమెకు గన్‌మెన్‌లను ఇవ్వాలని, ఆమె ప్రచారానికి, బహిరంగ సభకు భద్రత కల్పించాలిని ఆదేశించింది.

# బిజెపి అధికారంలోకి వస్తే అవినీతిపరులు జైలుకు పంపిస్తాం:
## కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

కీసర: తెలంగాణలో భాజపా అప్రభుత్వం అధికారంలోకి రాగానే అవినీతికి పాల్పడిన వారిని జైలుకు పంపిస్తామని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మేడ్చల్ జిల్లా కీసర మండలం రాంపల్లిలో భాజపా నిర్వహించిన విజయ సంకల్ప సభకు రాజ్‌నాథ్‌సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...” ఈసారి తెలంగాణలో భాజపా ప్రభుత్వాన్ని నెలకొల్పుతాం. పదేళ్లలో సీఎం కేసీఆర్ ప్రజలకు అనేక హామీలిచ్చి... ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. గుజరాత్‌ను దేశంలోనే ఒక మోడల్‌గా అభివృద్ధి చేశాం. తెలంగాణలో ఎందుకు అభివృద్ధి చేయలేదని కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్నా? భారాస ప్రభుత్వం, కేసీఆర్ కుటుంబం అవినీతిలో కూరుకుపోయింది. భాజపా అధికారంలోకి రాగానే కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పనిచేస్తుంది. వాజ్‌పేయీ నుంచి మోదీ వరకు భాజపా ప్రభుత్వాలు, నాయకులపై ఒక్క అవినీతి మచ్చ లేదు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన భారాస ప్రభుత్వం... మోసం చేసి పేపర్ లీకేజీలు చేసింది. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని ఏ ఒక్క దళితుడికి ఇవ్వలేదు” అని రాజ్‌నాథ్‌సింగ్ విమర్శించారు. మేడ్చల్ భాజపా అభ్యర్థి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జిల్లా నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు సభకు హాజరయ్యారు.



బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్‌లో మైలురాయి..

# అహ్మదాబాద్-ముంబయి బుల్లెట్ ట్రైన్..

## - కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్

ఢిల్లీ: అహ్మదాబాద్–ముంబయి కీలక ప్రక్రియ పూర్తైందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. "బుల్లెట్ ట్రైన్ ప్రాజలో పురోగతి... 251.40 కి.మీ మేర పిల్లర్లు, 108.24 కి.మీ మేర ఎలివేటెడ్ సూపర్ ట్రక్చర్ నిర్మాణం" అని వీడియోను ట్వీట్ చేశారు. ఇందులో బాక్స్ గిర్డర్లు, సెగ్మెంటల్ గిర్డర్లు నిర్మాణం పూర్తైంది.

ఈ ప్రాజెక్టును జాతీయ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ పర్యవేక్షిస్తుంది. "గుజరాత్‌లో వల్సద్, నవ్‌సారి జిల్లాల్లోని ఆరు నదులపై వంతెనల నిర్మాణం పూర్తి అయింది. ఈ ప్రజకు సంబంధించి తొలి గిర్డర్ నిర్మాణం 2021 నవంబరు 5న ప్రారంభమైంది. దీన్ని ఆరు నెలల్లో పూర్తి చేశాం. ఫుల్ స్పాన్ లాంచింగ్ విధానంతో 100 కి.మీ వయాడక్ట్ నిర్మాణాన్ని ఏడాది కాలంలో పూర్తి చేశాం. ఇది మెట్రో ప్రాజెక్ట్ నిర్మాణంలో ఉపయోగించే స్పాన్–బై–స్పాన్ పద్ధతి కంటే పది రెట్లు వేగంగా జరుగుతుంది. మరోవైపు సూరత్‌లో ట్రాక్ బెడ్ నిర్మాణం ప్రారంభమైంది. ఇందుకోసం జపనీస్ షింకన్‌సేన్ ట్రాక్ నిర్మాణంలో ఉపయోగించిన విధానాన్నే అనుసరిస్తున్నాం. భారత్‌లో ఈ విధానం ఉపయోగించడం ఇదే తొలిసారి. ఈ ప్రాజెక్ట్‌లో మొత్తం 28 స్టీలు వంతెనలు రానున్నాయి. ఇందులో మొదటి వంతెన నిర్మాణం గుజరాత్‌లోని వల్సద్ జిల్లాలో ప్రారంభమైంది" అని ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీఎల్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ రైలు కారిడార్ పొడవు 508.17 కిలోమీటర్లు. ఒకసారి ఈ రైలు సేవలు అందుబాటులోకి వచ్చాక అహ్మదాబాద్ నుంచి ముంబయి కేవలం 2.58 గంటల్లో చేరుకోవచ్చు. గుజరాత్‌లో మొత్తం 8 స్టేషన్లు ఉండగా.. మహారాష్ట్రలో నాలుగు స్టేషన్లు ఉన్నాయి. బుల్లెట్ ట్రైన్ తొలి ట్రయల్స్‌ను 2026లో చేపట్టనున్నట్లు



అధికారులు తెలిపారు. ట్రయల్ రన్‌లో భాగంగా గంటకు 850 కి.మీ. వేగంతో బుల్లెట్ ట్రైన్ పరుగులు పెడుతుందని, ఇది విమానం టేకాఫ్ అయ్యే వేగంతో సమానమని తెలిపారు. అయితే, ప్రజలకు అందుబాటులోకి వచ్చాక గరిష్టంగా 820 కి.మీ. వేగంతో నడపనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ విలువ రూ.1.08 లక్షల కోట్లు. దీన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్మిస్తున్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం తన వాటా కింద రూ.10 వేల కోట్లు, గుజరాత్, ముంబయి రాష్ట్ర ప్రభుత్వాలు చెరో రూ.5 వేల కోట్లు ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీఎల్‌కు కేటాయించనున్నాయి. మిగిలిన మొత్తాన్ని జపాన్ ప్రభుత్వం రుణ రూపంలో అందివ్వనుంది.

# మళ్లీ దేశ రాజధానిలో ప్రమాదకరస్థాయికి వాయు కాలుష్యం

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీని వాయుకాలుష్యం పట్టి పీడిస్తోంది. ఇవాళ వాయు నాణ్యత మళ్లీ ప్రమాదకర స్థాయికి పడిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. దగ్గు, జలుబు, శ్వాస సంబంధిత వ్యాధులతో చాలా మంది ఆసుపత్రుల బాట పడుతున్నారు. గత ఆదివారం వరకు వాయు నాణ్యత మెరుగుపడినా ఇవాళ అకస్మాత్తుగా తగ్గిపోయింది. ఉష్ణోగ్రతల్లో తగ్గుదల, రాత్రి వేళలో గాలి వేగం తగ్గడం గాలి నాణ్యత పడిపోవడానికి కారణమని అధికారులు చెబుతున్నారు. ఇవాళ ఉదయం 8 గంటలకు నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 401 పాయింట్లుగా నమోదై ప్రమాదకర స్థాయికి చేరుకుంది. గురువారం 390, బుధవారం 394, మంగళవారం 365, సోమవారం 348, ఆదివారం 301 పాయింట్లుగా ఏక్యూఐ నమోదైంది.

గత ఆదివారం కాలుష్య తీవ్రత తగ్గడంతో రాజధాని పరిధిలో పలు నిర్మాణ ప్రాజెక్టుల పనులపై నిషేధాన్ని ప్రభుత్వం ఎత్తేసింది. కాలుష్యకారక ట్రక్కుల ప్రవేశంపై ఆంక్షలను తొలగించడంతో పొల్యూషన్ మళ్లీ పెరిగింది. దీనికి తోడు సరిహద్దు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలు దహనం చేయడం పరిస్థితిని మరింతగా దిగజార్చింది. పొరుగున ఉన్న ఘజియాబాద్ (386), గురుగ్రామ్ (321), గ్రేటర్ నోయిడా (345), నోయిడా (344), ఫరీదాబాద్ (410)లలో కూడా వాయు నాణ్యత చాలా పేలవ స్థితి నుంచి తీవ్ర స్థాయికి చేరుకుంది. పుణేకు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ హెచ్చరిక ప్రకారం, కాలుష్య స్థాయిలు రానున్న వారం



రోజుల్లో తీవ్ర స్థాయికి చేరుకుంటాయి. ఐఐటీ కాన్పూర్ నివేదిక ప్రకారం.. గురువారం ఏర్పడిన కాలుష్యంలో వాహనాల ఉద్గారాల వాటా 38 శాతంగా ఉంది.

ఢిల్లీలోని దుర్వాసన పొల్యూషన్ కి రెండో కారణం. పొరుగు రాష్ట్రాలలో పంటకోత తర్వాత వరి గడ్డిని కాల్చడం సహా బయోమాస్ దహనం వాయు కాలుష్యం పెరగడానికి 21 శాతం కారణమైంది.

# ఢిల్లీ సీఎస్ నియామకంపై 'సుప్రీం' వ్యాఖ్యలు..!



ఢిల్లీ : ఢిల్లీలో కొత్త ప్రధాన కార్యదర్శి నియామకంపై ఢిల్లీ ప్రభుత్వం, కేంద్రం మధ్య పంచాయితీ నడుస్తున్నది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలవగా.. విచారణ జరుపుతున్నది. అయితే, చీఫ్ సెక్రెటరీ నియామకానికి పేర్లపై చర్చించేందుకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్, ముఖ్యమంత్రి ఎందుకు కలవలేకపోయారని సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడుతూ లెఫ్టినెంట్ గవర్నర్, ఢిల్లీ ముఖ్యమంత్రి ఒకరినొకరు ఎందుకు కలవరని ప్రశ్నించారు. కేంద్రం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ ఎప్పుడూ ప్రధాన కార్యదర్శిని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నియమిస్తుందని తెలిపారు. సీజేఐ కల్పించుకుంటూ ప్రభుత్వం పనిచేసే పద్ధతిని కలిగి కలిగి ఉండాలని.. మీరిద్దరు మాకు మార్గాన్ని అందించగలరని అనుకుంటున్నానన్నారు.

లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయం తరఫున సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే వాదనలు వినిపించారు. ప్రధాన కార్యదర్శి నియామకం విషయంలో కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని, ఇది బాధాకరమన్నారు.

పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 28న మరోసారి విచారించనున్నది. ఎలాంటి సంప్రదింపులు లేకుండా కొత్త సీఎస్‌ను నియమించడం, పదవీకాలాన్ని కేంద్రం పొడగించడాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం విచారణ జరుపుతున్నది. ప్రస్తుత ఢిల్లీ సీఎస్ నరేశ్ కుమార్ ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో ఎలాంటి సంప్రదింపులు లేకుండా సీఎస్ నియామకంపై కేంద్రం ఎలా ముందుకెళుతుందని ఢిల్లీ ప్రభుత్వం ప్రశ్నించింది. కేంద్రం నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ (సవరణ)చట్టాన్ని ఆగస్టులో నోటిఫై చేసిన విషయం తెలిసిందే.

# నేడే రాజస్థాన్ లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్



**రాజస్థాన్ :** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సిద్ధమైంది. సుమారు నెలన్నర రోజుల నుంచి జరుగుతున్న ఎన్నికల ప్రచారానికి ముగింపు పడింది.

**199 నియోజకవర్గ స్థానాలకు రేపే పోలింగ్ :** రాజస్థాన్‌లో మొత్తం 200 నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ సారి 199 నియోజకవర్గ స్థానాలకు గాను ఒకేరోజు పోలింగ్ జరగనుంది. అయితే, రాజస్థాన్ రాష్ట్రంలో మొత్తం ఈసారి 5.25 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నాను. ఈ 5.25 కోట్ల మంది ఓటర్లకు 51 వేల 756 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల కమిషన్ అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 3 తేదీన ఎన్నికల కమీషన్ విడుదల చేస్తోంది. అయితే, రాజస్థాన్ లో ఎన్నికల కోడ్ అమలైనప్పటి నుంచి, నిన్నటివరకు మొత్తం 682 కోట్ల రూపాయలను అధికారులు సీజ్ చేయడం జరిగింది.

ఈ రాష్ట్రంలో మొత్తం 1875 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు ఈ సారి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచారు. ఇందులో183 మంది స్త్రీ అభ్యర్థులు నిలువవగా, 1692 మంది పురుష అభ్యర్థులు ఈ ఎన్నికల బరిలో పోటీచేయనున్నారు. జోత్వారా అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎక్కువగా 18 మంది అభ్యర్థులు, లాల్సోట్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అత్యంత తక్కువగా ముగ్గురు అభ్యర్థులు ఎన్నికల పోటీలో నిలిచారు. రాజస్థాన్ రాష్ట్రంలో 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 99 అసెంబ్లీ సీట్లను, బీజేపీ 73 అసెంబ్లీ సీట్లను గెల్చుకోవడం జరిగింది.

**తొలిసారిగా తమ ఓటు వేయబోతున్న గ్రామస్థులు :** అయితే ఈ ప్రాంతంలోని ఓ నియోజకవర్గంలోని ఓటర్లు మాత్రం స్వాత్రంత్యం వచ్చిన తర్వాత తొలిసారిగా వారు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఆ నియోజకవర్గం పేరు అబు పింద్వారా అసెంబ్లీ.. ఈ ప్రాంతం నాలుగువేల 921 అడుగుల ఎత్తులో ఉంది. ఇక్కడ నివసించే షేర్‌గావ్ ప్రజలు మొట్టమొదటిసారిగా తమ పోలింగ్ బూత్‌లో రేపు తమ ఓటు హక్కను వినియోగించుకోనున్నారు. 35 మంది ఓటర్లున్న బార్మర్ కా పార్, 49 మంది ఓటర్లు ఉన్న మంఝోలి, 50 మంది ఓటర్లున్న కంటల్ కా పార్ గ్రామాల్లోనూ ఈసారి పోలింగ్ కేంద్రాలను ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగేందుకు ఆస్కారం లేకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# డీప్‌ఫేక్ అంశంపై ఆఫీసర్‌ను నియమిస్తున్నాం : కేంద్ర మంత్రి




**న్యూఢిల్లీ:** సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న డీప్‌ఫేక్ వీడియోలపై కేంద్రం సీరియస్‌గా ఉంది. అయితే ఆ అంశాన్ని పరిశీలించేందుకు ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు. డీప్‌ఫేక్ కాంటెంట్ విషయంలో చర్యలు తీసుకునేందుకు ఆ ఆఫీసర్‌ను నియమించనున్నట్లు ఆయన చెప్పారు. సోషల్ మీడియా కంపెనీలతో జరిగిన సమావేశం తర్వాత ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. డీప్‌ఫేక్ వీడియోలు సృష్టిస్తున్న వారిపై జరిమానాలు విధిస్తామని, న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంంత్రి అశ్వినీ వైష్ణవ్ కూడా వెల్లడించిన విషయం తెలిసిందే. తప్పుడు సమాచార వ్యాప్తిని నియంత్రించడం కంపెనీల బాధ్యతే అని, అలాంటి కాంటెంట్ ఉంటే వాటిని 36 గంటల్లోనే తొలగించాలని, ఐటీ రూల్స్ 2021 ప్రకారం చర్యలు ఉంటాయని మంత్రి చంద్రశేఖర్ తెలిపారు. డీప్‌ఫేక్‌లను క్రియేట్ చేసి, సర్క్యులేట్ చేసేవారికి లక్ష జరిమానాతో పాటు మూడేళ్ల జైలుశిక్ష విధించనున్నట్లు కేంద్రం పేర్కొంది.

# హమాస్ చెర నుంచి 25 మంది బందీల విడుదల



ఇజ్రాయెల్-హమాస్ మధ్య తాత్కాలిక కాల్పులు విరమణ ప్రారంభమైంది. గడిచిన నెలన్నరగా ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న భీకర యుద్ధంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. తాత్కాలిక కాల్పుల విరమణకు కుదిరిన సంధిలో భాగంగా తమ చెరలో ఉన్న 240 మంది బందీల్లో 25 మందిని విడుదల చేసినట్లు సమాచారం. ఇందులో 13 మంది ఇజ్రాయెల్ కు చెందిన వారు కాగా, మరో 12 మంది థాయ్‌లాండ్ పౌరులు ఉన్నట్లు తెలుస్తోంది. 13 మంది ఇజ్రాయెల్ జాతీయులను హమాస్ విడుదల చేసి, వారిని రెడ్ క్రాస్కు అప్పగించినట్లు సమాచారం అందిందని ఇజ్రాయెల్ అధికారులు వెల్లడించారు.

మరోవైపు.. తమ దేశానికి చెందిన 12 మంది బందీలను హమాస్ విడుదల చేసిందని థాయ్‌లాండ్ ప్రకటించింది. థాయ్ ప్రధాని స్రేతా థావిసిన్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. తమ విదేశాంగశాఖ, జాతీయ భద్రతా విభాగం నుంచి ఈ మేరకు సమాచారం అందినట్లు పేర్కొన్నారు. వారిని తీసుకొచ్చేందుకు రాయబార బృందాలు బయల్దేరినట్లు ట్విటర్ వేదికగా వెల్లడించారు. బందీలను వారి కుటుంబాలకు అప్పగించే ముందు వారికి వైద్య చికిత్స అందించబడుతుందని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్(IDF) తెలిపింది.

శుక్రవారం ఉదయం నుంచి రెండు వర్గాల మధ్య కుదిరిన సంధి అమల్లోకి వచ్చింది. శుక్రవారం సాయంత్రానికి బందీల మార్పిడి మొదలైందని ఖతార్ ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. బందీల విడుదల. కాల్పుల విరమణ కోసం కొంతకాలంగా అంతర్జాతీయ సమాజం చేస్తున్న ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించడంతో నాలుగురోజుల కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించింది. ఆ ఒప్పందం శుక్రవారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చింది. ఇందుకు ప్రతిగా తన చెరలో ఉన్న 240 మంది బందీల్లో 50 మందిని హమాస్ విడిచిపెట్టనుంది. అటు ఇజ్రాయెల్ కూడా తమ వద్ద జైళ్లలో ఉన్న పాలస్తీనా మహిళలు, చిన్నారులను విడుదల చేస్తుందని గతంలో ఖతార్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంతో గాజాకు మరింత మానవతా సాయం అందించేందుకు వీలు లభించనుంది.



## గాజాలో యుద్ధం మరో రెండు నెలలు కొనసాగుతుంది: ఇజ్రాయెల్

బుల్లెట్లు, బాంబులతో ఇజ్రాయెల్ ఎడారిగా మారిన గాజాలో నాలుగు రోజుల కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గాలంట్ మాట్లాడుతూ, ఈ రోజుల్లో దాడి తీవ్రత తగ్గినప్పటికీ, యుద్ధం కనీసం మరో రెండు నెలల పాటు కొనసాగుతుందని అన్నారు. హమాస్‌తో స్వల్పకాలిక కాల్పుల విరమణ ముగియడంతో గాజాపై దాడులు మరింత తీవ్రతతో కొనసాగుతాయని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ప్రకటించారు. అంటే బందీలను విడుదల చేసిన తర్వాత దాడి తీవ్రతరం అవుతుందన్నమాట. దాడిని తీవ్రతరం చేసేందుకు అవకాశంగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని మార్చుకోవాలని ఇజ్రాయెల్ బలగాలకు కూడా ఆదేశాలు అందాయి. మరిన్ని ఆయుధాలను నిల్వ చేసుకోవడం, బలాన్ని పెంచుకోవడం, మరింత శక్తితో యుద్ధాన్ని కొనసాగించడం ఇజ్రాయెల్ విధానం. పాలస్తీనియన్లపై పూర్తి విజయమే లక్ష్యం అని కూడా గాలంట్ సూచించాడు.

## ఐర్లాండ్‌లో అల్లరి మూకల విధ్వంసం..

ఐర్లాండ్ రాజధాని డబ్లిన్‌లో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఓ దుండగుడు కత్తితో దాడి చేసిన ఘటనలో ముగ్గురు చిన్నారులు సహా ఐదుగురు గాయపడటంతో వందలాది మంది ఆందోళన చేపట్టారు. అడ్డుకున్న పోలీసులతో ఘర్షణకు దిగారు. పలు వాహనాలకు నిప్పు పెట్టారు. డబ్లిన్‌లోని సిటీ సెంటర్ ప్రాథమిక పాఠశాల వద్ద గురువారం మధ్యాహ్నం ఓ దుండగుడు ఐదుగురిపై కత్తితో దాడి చేశాడు. గాయపడ్డవారిని పోలీసులు ఆస్పత్రికి తరలించారు. వారిలో ఐదేళ్ల చిన్నారి, ఓ మహిళ పరిస్థితి విషమంగా ఉంది. అయితే, దుండగుడు విదేశీయుడంటూ సోషల్‌మీడియాలో పలువురు పెట్టిన పోస్టులు వైరలయ్యాయి. దీంతో దాడిని ఖండిస్తూ భారీ సంఖ్యలో ప్రజలు ఘటనాస్థలికి చేరుకొని ఆందోళనకు దిగారు. ప్రజలు తప్పుడు సమాచారాన్ని నమ్మి ఆందోళనకు దిగారని పోలీసులు తెలిపారు. ఇలాంటి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే కఠిన శిక్షణలుంటాయని హెచ్చరించారు. దుండగుడి కోసం నగరమంతా గాలిస్తున్నామని వెల్లడించారు. ఘటనపై ఐర్లాండ్ ప్రధాన మంత్రి లియో వరాడ్కర్ స్పందించారు. దాడి వార్త విని దిగ్భ్రాంతికి గురైనట్లు పేర్కొన్నారు.

## బంగ్లాదేశ్‌లో 2 కిలోల హీరోయిన్‌తో డ్రగ్స్ పెడ్లర్ అరెస్టు



బంగ్లాదేశ్‌లో, ర్యాపిడ్ యాక్షన్ బెటాలియన్ (RAB) గురువారం రాత్రి రాజ్‌షాహి జిల్లాలో భారత సరిహద్దుకు సమీపంలో రెండు కిలోల హెరాయిన్‌తో అగ్రశ్రేణి డ్రగ్ పెడ్లర్‌ను అరెస్టు చేసింది. అరెస్టయిన అబ్దుల్ హలీమ్ అలియాస్ దలీమ్ (25), జిల్లాలోని గోదాగరి ఉపజిల్లా పరిధిలోని దియార్ మానిక్‌చక్ గ్రామానికి చెందిన సూరత్ అలీ కుమారుడు, RAB వర్గాలు ఈ మధ్యాహ్నం తెలిపాయి. సమాచారం అందుకున్న ఎలైట్ ఫోర్స్ బృందం సాయంత్రం 4:30 గంటలకు దలీమ్ ఇంటిపై దాడి చేసి అతన్ని పట్టుకుంది. ఈ బృందం ఇంట్లో నుంచి హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది. ఈ మేరకు గోదాగరి మోడల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి, పట్టుబడిన వ్యక్తితో పాటు పట్టుబడిన నిషిద్ధ వస్తువులను పోలీసులకు అప్పగించారు.

## అఫ్గాన్ ఎంబసీ భారత్‌లో శాశ్వతంగా మూసివేత

అఫ్గానిస్థాన్ ఎంబసీని భారత్‌లో శాశ్వతంగా మూసివేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో 2023 నవంబర్ 23 నుంచి దేశంలో తమ దౌత్య కార్యకలాపాలు నిలిచిపోనున్నట్లు స్పష్టం చేసింది. అయితే సెప్టెంబర్ 30 నుంచే అఫ్గాన్ ఎంబసీ కార్యకలాపాలు ఇండియాలో నిలిచిపోయాయి. భారత ప్రభుత్వం తమకు ఆశించిన మేర సహకారం అందకపోవడంతో శాశ్వత మూసివేతకు నిర్ణయం తీసుకున్నట్లు ఎంబసీ తెలిపింది. ఎంబసీలో పలువురు అధికారులు తాలిబన్ ప్రభుత్వానికి సానుకూలంగా ఉండటంతో వివాదాలు తలెత్తే అవకాశాలు ఉన్నట్లు ఎంబసీ పేర్కొంది. ఇదే ఢిల్లీలో రాయబార కార్యాలయానికి కారణమనే వార్తలూ రావొచ్చని తెలిపింది.

అఫ్గాన్‌కు చెందిన అధికారులంతా దీంతో భారతదేశాన్ని విడిచివెళ్లారు. ఇక, 22 ఏళ్లుగా కొనసాగుతున్న రాయబార కార్యాలయం మూసివేసిన ట్లయింది. భారత్లో ఉంటున్న అఫ్గాన్ పౌరులు సహకారానికి కృతజ్ఞతలు తెలిపింది. కాబూల్‌లో చట్టబద్ధమైన ప్రభుత్వం లేకపోయినా అఫ్గాన్ పౌరుల సంక్షేమానికి తమ వంతుగా కృషి చేశామని తెలిపింది. అఫ్గాన్‌లోని తాలిబన్ల ప్రభుత్వాన్ని భారత్ ఇంకా గుర్తించలేదని.. ఈ క్రమంలోనే ఆ దేశ రాయబార కార్యాలయానికి సంబంధించి భారత్ ఎలాంటి నిర్ణయాలు తీసుకోవడం లేదని అధికారులు పేర్కొన్నారు. అలాగే 2021 ఆగస్టు తర్వాత చాలా పరిమిత సంఖ్యలో కొత్త వీసాలను జారీ చేసినట్లు తెలిపింది.

భారత్‌లో గత అఫ్గాన్ రిపబ్లిక్‌కు సంబంధించిన దౌత్య అధికారులు ప్రస్తుతం ఎవరూలేరని ప్రకటనలో ఎంబసీ పేర్కొంది. వారంతా ఇతర దేశాలకు సురక్షితంగా చేరారని తెలిపింది. ప్రస్తుతం భారత్‌లో ఉన్న వ్యక్తులు తాలిబన్ ప్రభుత్వానికి అనుబంధంగా పనిచేస్తున్నవారని పేర్కొంది. తమ కార్యకలాపాలను పూర్తిగా భారత ప్రభుత్వానికి అప్పగించామని తెలిపింది. తాలిబన్ దౌత్య అధికారులకు అనుమతి ఇవ్వడమా లేక ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడమా అనే అంశాన్ని ప్రభుత్వ నిర్ణయానికే వదిలేస్తున్నామని పేర్కొంది.



అఫ్గానిస్థాన్లోని తాలిబన్ల ప్రభుత్వాన్ని భారత్ ఇంకా గుర్తించలేదు. ఈ క్రమంలోనే ఆ దేశ రాయబార కార్యాలయానికి సంబంధించి భారత్ నిర్ణయాలు తీసుకోవట్లేదు. దీంతో తమ పట్ల భారత్ నిర్లక్ష్యం వహిస్తోందంటూ ఎంబసీ తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. 2021 ఆగస్టులో అఫ్గానిస్థాన్లో తాలిబన్లు అధికారం చేజిక్కించుకున్నారు.


### నౌకాదళ మాజీ సిబ్బందికి మరణశిక్షపై

## భారత్ అప్పీల్‌ను అమోదించిన ఖతార్ కోర్టు

గూఢచర్యం ఆరోపణలతో ఎనిమిది మంది మాజీ భారత నావికాదళ సిబ్బందికి మరణశిక్ష విధించడాన్ని వ్యతిరేకిస్తూ భారతదేశం చేసిన అప్పీల్‌ను ఖతార్ కోర్టు అంగీకరించింది. ఈ పిటిషన్‌ను పరిశీలించిన తర్వాత విచారణ తేదీని నిర్ణయిస్తామని అధికారులు తెలిపారు.

కమాండర్ పూర్ణేందు తివారీ, కమాండర్ సుగుణాకర్ పాకాల, కమాండర్ అమిత్ నాగ్‌పాల్, కమాండర్ సంజీవ్ గుప్తా, కెప్టెన్ నవతేజ్ సింగ్ గిల్, కెప్టెన్ బీరేంద్ర కుమార్ వర్మ, కెప్టెన్ సౌరభ్ వశిష్ట్, నావికుడు రాగేశ్ గోపకుమార్ రాగేష్ వీరంతా ఆగస్టు 20లో అరెస్టయిన మాజీ నేవీ అధికారులు. 20 సంవత్సరాలకు పైగా భారత నావికాదళం, దళంలో బోధకులతో సహా ముఖ్యమైన పదవులను నిర్వహించారు.

ఇజ్రాయెల్‌కు గూఢచర్యం చేస్తున్నారంటూ వారిపై అభియోగాలు మోపినట్లు అక్కడి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే అల్-జజీరా పత్రిక వెల్లడించింది. ఈ క్రమంలోనే ఎనిమిది మంది భారతీయులకు అక్కడి న్యాయస్థానం అక్టోబర్ 26న మరణశిక్ష విధించింది. దీనిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన భారత ప్రభుత్వం.. అత్యంత ప్రాముఖ్యత గల ఈ కేసుపై న్యాయపోరాటం చేస్తామని ప్రకటించింది. దానిలో భాగంగానే కొద్దిరోజుల క్రితం ఖతార్‌లో అప్పీల్ దాఖలు చేసింది. వారి విడుదలకు అవసరమైన చట్టపరమైన మార్గాలపై మన విదేశాంగశాఖ దృష్టి సారించినట్లు చెప్పింది.



వాస్తవానికి మన నౌకాదళ మాజీ అధికారులను రక్షించుకోవడానికి పరిమిత మార్గాలున్నాయి. ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ చేసుకోవడం వీటిల్లో ఒకటి. ప్రస్తుతం విదేశాంగ శాఖ, న్యాయనిపుణులు దీనిపైనే పనిచేస్తున్నారు. ఇక అంతర్జాతీయ న్యాయస్థానంలో పోరాటం చేసే అవకాశాలూ ఉన్నాయి. అయితే.. ఇది చివరి మార్గంగా ఎంచుకోవచ్చనే వాదనలున్నాయి. పాక్ లో చిక్కుకుపోయిన కులభూషణ్ జాదవ్ కేసులో భారత్ ఈ మార్గంలోనే పోరాడింది. ఇక దౌత్యమార్గం అన్నిటికంటే ఉత్తమమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మన దేశ ఉన్నత నాయకత్వం ఖతార్ పాలకుడి వద్ద ఈ కేసును ప్రస్తావించి క్షమాభిక్ష ఇప్పించడం ప్రధానమైంది. రంజాన్, ఖతార్ నేషనల్ డే (డిసెంబర్ 18) వంటి ప్రత్యేకమైన రోజుల్లో ఆ దేశ పాలకుడు వివిధ కేసుల్లో నిందితులకు శిక్ష తగ్గింపు, క్షమాభిక్ష వంటివి చేస్తుంటారు.


జగన్ రెడ్డి అరాచకానికి
రోజులు చెల్లాయి
ఇన్నాళ్లూ అధికారం ఉపయోగించి
వ్యవస్థలను మేనేజ్ చేసాడు
కానీ ఇకపై తప్పించుకోలేడు
జగన్ బెయిల్ పై సుప్రీం కోర్టు నోటీసులు
ఇవ్వడం మార్పుకు నాంది
దోచుకున్న 3 లక్ష కోట్లు ప్రజలకు పంచే
మంచి రోజులు రాబోతున్నాయి
#CourtSlamsCorruptJagan
NOTICE
NOTICE
ABN
BREAKING NEWS
బెయిల్ రద్దుపై నోటీసులు
జారీచేసిన సుప్రీంకోర్టు